ఆంధ్రసాహిత్య
పరిషత్పత్రిక.

సంపుటము ౧౬. { ప్రభవనామసంవత్సరము ఆశ్వయుజకార్తికమాసములు. } సంచిక ౪.

ఆంధ్రసాహిత్యపరిషత్తు - పదాఱవవార్షికసభ.

బళ్లారి.

ది 22 అక్టోబరు 1927 సంవత్సరము శనివారముమధ్యాహ్నము బళ్లారి పురమందిరమునఁ బరిషద్వార్షికసభ ప్రారంభమై 24 తేదీ సోమవారముసాయంకాలమువఱకు జరిగినది

— సభ్యులు —

శ్రీమన్మహామండలేశ్వర మాళవరాజు రామరాజుగారు, సింగినిగుండు జాగిరుదారుగారు, ఆనెగొంది.

శ్రీరాజా దాట్ల వేంకటసింహాద్రి జగపతిరాజు బహదరుగారు, ఆనెగొంది

మ.రా.రా. శ్రీ పి. శివరావుగారు, యం. యల్. సి.

,, రావుబహదరు సి. హెచ్. హనుమంతగౌడుగారు.

,, యస్. నారాయణరావుగారు, బి.ఏ.బి ఎల్., మ్యునిసిపల్ చైర్మన్

,, వావిళ్ళ వేంకటేశ్వరశాస్త్రిగారు, చెన్నపురము.

,, రామమూర్త్యాచార్యులుగారు, పండితులు.

,, విద్వాన్ యం. నారాయణశాస్త్రిగారు.

,, టి. శంకరలింగం పిళ్ళెగారు, బి. ఏ. బి. ఎల్.

,, జి. వేదగిరిశ్రేష్ఠిగారు.

,, విద్వాన్, కట్టి సాంబమూర్తిశాస్త్రిగారు, నర్సన్నపేట, గంజాము.

" కిళాంబి రాఘవాచార్యులుగారు, ఎం. ఏ. బి. ఎల్., కాకినాడ.
" డాక్టరు. డి. శేషాచార్యులుగారు.
" కే. గుండాచార్యులుగారు, వకీలు.
" కాసుల రంగప్పగారు, బి. ఏ., ప్లీడరు.
" వనం శంకరశర్మగారు, ప్రత్తికొండ.
" కే. భీమసేనరావుగారు, బి. ఏ. బి. ఎల్.
" కే. గురురాజారావుగారు, బి. ఏ. బి. ఎల్.
" రావుసాహెబు జొన్నగట్ల పాపయ్యగారు.
" సిండిగి సిద్దప్పగారు.
" వి. కృష్ణమ్మసెట్టిగారు, బి. ఏ. బి. ఎల్.
" కే. టి. శ్రీనివాసాచార్యులుగారు, బి. ఏ.
" చింతలపల్లి నరసింహశాస్త్రిగారు.
" పి. శ్రీనివాసరావుగారు.
" టి. రాఘవాచార్యులుగారు, బి. ఏ. బి. ఎల్.
" సి. యస్. శ్రీనివాసాచార్యులుగారు, ఎం. ఏ., చెన్నపురము.
" యం. మృత్యుంజయశాస్త్రిగారు, బి. ఏ. బి. ఎల్.
" డి. గోపాలాచార్యులుగారు, బి. ఏ. బి. ఎల్.
" టి. సుబ్రహ్మణ్యముగారు.
" ఉద్దగిరి వెంకన్నభట్‌గారు, ప్రత్తికొండ.
" యం. దేవేంద్రనాయఁడుగారు, బి. ఏ. బి. ఎల్.
" సవితాల సుబ్రహ్మణ్యముగారు, ఎం. ఏ. బి. ఎల్., కాకినాడ.
" భక్తవత్సలం నాయఁడుగారు, డిస్ట్రిక్టు మున్సబ్.
" విట్టా శేషప్పశ్రేష్ఠిగారు.

మఱియు ననేకులు న్యాయవాదులు, నధికారులు, నుద్యోగులు, సంపన్నులు, నుపాధ్యాయులును విచ్చేసిరి.

రామలింగయ్యగారు దైవప్రార్థనము గావించినపిదప కే. సంజీవమూర్తి రావుగారు, శతావధాని దోమా వేంకటస్వామిగుప్తగారును స్వాగతపద్యములు చదివి పరిషత్ప్రశంసను గావించిన పిమ్మట, మ॥ శ్రీ టి. శంకరలింగము య్యగారు (పరిషదాహ్వాన సంఘాధ్యక్షులు) స్వాగతోపన్యాసముం గావించిరి.

సభాధ్యక్షులు శ్రీ త్రిపురాన వేంకటసూర్యప్రసాదరావుదొరగారిని గూర్చి జయంతి రామయ్యపంతులుగారు, ప్రశంసించిన పిమ్మట, రావుబహద్దరు సి. హెచ్. హనుమంతరావుగారును వారి సామర్థ్యమును గొనియాడిరి. పిద వ సభ్యులు వారిసహాజమధురధోరణిని మహోపన్యాసముం గావించిరి. తదనంతరము కావ్యతీర్థ జనమంచి శేషాద్రిశర్మగారు (కడప) సూక్ష్మతను విద్యావిలాసము, బళ్లారి కృష్ణప్పగారు (ఆలూరు) భాషాభిమానము, బులుసు విశ్వనాథశాస్త్రిగారు (హోసపేట) హిందూదేశమం దాంధ్రభాషాప్రాచుర్యము, విద్వాన్ కరి బసవశాస్త్రిగారు (ఆలూరు) కవి—కవిసమయములు నను వ్యాసములం జదివిరి.

ది 23 తేది ఆదివారము, ఉదయము 8 గంటలకు మరల సభ ప్రారంభమైనది. కాశీభట్ట కృష్ణరాయశాస్త్రిగారు (చంద్రగిరి) ఆంధ్రులు-వ్యాకరణము, కేతవరపు వేంకటశాస్త్రిగారు (విశాఖపట్టనము) శబ్దశక్తివివరణము ననువ్యాసములం జదివిరి. కావ్యవిశారద అనుముల వేంకటశేషయ్యశాస్త్రిగారు (నంద్యాల) భావకవిత్వముంగూర్చి యుపన్యసించిరి.

మధ్యాహ్నము కీ. శే. శ్రీశ్రీశ్రీ బొబ్బిలి మహారాజావారింగూర్చి జయంతి రామయ్యపంతులుగారు కొంత ప్రశంస యొనర్చి వారిమరణమున నాంధ్రలోకమునకుఁ గలిగినకొఱంతను దెలిపి "ఆంధ్రసాహిత్యపరిషదుద్ధారకులును ఆంధ్రవిశ్వకళాపరిషత్తునకు మొదటి "ప్రోచాన్సలరు"ను విద్యాపోషకులును జి. సి. ఐ. ఇ; సి. బి. ఇ. బిరుదాంకితులును నగు శ్రీశ్రీశ్రీ మహారాజా సర్ శ్వేతాచలపతి వేంకటరంగారావు బహద్దరువారు కాలధర్మము నొందినందుకు, ఈసభవారు మిక్కిలి విచారించుచున్నారు" అను తీర్మానము నుపపాదించిన యనంతరము సభ్యులెల్లరు విచారసూచకముగ నిలువంబడి యేకగ్రీవముగఁ దీర్మానము నామోదించిరి.

2. తరువాత "ఆంధ్రసాహిత్యపరిషత్ప్రతిష్ఠాపకులును విద్యాపోషకులును, మహాదాతలును, సి. బి. ఇ. బిరుదాంకితులును, పీఠికాపురాధీశ్వరులు నగు శ్రీశ్రీశ్రీ మహారాజా రావు వేంకటకుమారమహీపతి సూర్యారావు బహద్దరువారు, ఆంధ్రవిశ్వకళాపరిషత్తునకు "ప్రోఛాన్సలరు" గా నియమింపఁబడినందున నీసభవారు మిక్కిలి యానందించుచున్నారు" అను తీర్మానమును,

3. విద్యాధికులును, చిరకాల ముపాధ్యాయత్వము వహించి పలువురకు విద్యాదానము చేసినవారును నగు దివాన్‌బహద్దరు శ్రీమాన్ కిడాంబి రామానుజాచార్యులు, ఎం. ఏ. బి. ఎల్. గారికిని, దివాన్‌బహద్దరు సర్ రఘుపతి వేంకటరత్నమునాయఁడు ఎం. ఏ. గారికిని సాహిత్యభట్టాచార్య (Doctor of Literature) బిరుదమును, ఉభయభాషాప్రవీణులును, సుప్రసిద్ధ విద్వాంసులు నగు బ్రహ్మశ్రీ వేదము వేంకటరాయశాస్త్రులుగారికి "కళాప్రపూర్ణ" బిరుదమును నిచ్చుటకు, ఆంధ్రవిశ్వకళాపరిషత్తువారు నిశ్చయించినందున కీసభవారు కళాపరిషత్తువారిని సంతోషపూర్వకముగా నభినందించుచున్నారు." అనుతీర్మానమును రామయ్యపంతులుగా రుపపాదించిన సభ్యులామోదించిన పిమ్మట —

సుప్రసిద్ధాంధ్రగ్రంథప్రకాశకు లగు వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండుసన్సువారిమీఁద, వారు ప్రచురించిన పూర్వకవికృతగ్రంథములలో నసభ్యవర్ణనము లున్నవని యధికారులు తీసికొనుచున్న చర్యలనుగూర్చి పూర్వకవికృతగ్రంథములజోలికిఁ బోయిన భాషకు నష్టము కలుగు నను మొదలైన విషయములతో గవర్నరుగారికి మహజరు పంపుటకై తగిన యేర్పాటులు చేయవలయు ననియుఁ గొందఱు గవర్నరుగారిని దర్శించి సందర్భములను మనవి చేయవలయు ననియుఁ జెప్పిరి.

అటుపిమ్మట శతావధాని దోమా వేంకటస్వామిగుప్తగారు (చెన్నపురి) ఆంధ్రసింహావలోకనమును గూర్చి చదివిరి. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు "ఆంధ్రభాషావతారము" అనువ్యాసమును బంపిరి. దానిని క్రొత్తపల్లి సూర్యరావుగారిచేఁ జదివించిరి. మల్లాది విశ్వనాథశర్మగారు (విజయనగరము) నాటకకళోపాసనము, అనునుపన్యాసమును సభారంజకముగ నుపన్యసించిరి.

ది 24 తేది, ఉదయమున మ్యునిసిపల్ హైస్కూలులో, పరిషత్కార్యనిర్వాహకసభ జరిగినది.

ఆనాఁడు మధ్యాహ్నము ప్రయాగ వేంకటరామశాస్త్రిగారు (అనంతపురము) "మహాభారతరచనావిశేషములు" అను వ్యాసమును కావ్యతీర్థ రావాడ వేంకటరామశాస్త్రిగారు (బల్లారి) ఆంధ్రసారస్వతము, గ్రామ్యభాష, యెంకిపాటలు, వీనిగుఱించిన వ్యాసమును జదివిరి. కావ్యతీర్థ మద్దులపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు (నంద్యాల) శబ్దరత్నాకరమునుగూర్చి యుపన్యసించిరి.

జి. వేదగిరిశ్రేష్ఠిగారు (బల్లారి) పోతనామాత్యుని భాగవతముంగూర్చియు విద్వాన్ తాగర్చేటి భాస్కరశాస్త్రిగారు (ఆదోని) భీష్మోపాఖ్యానమును గూర్చియు గార్లదిన్నె సుబ్బరావుగారు (ఆదోని) అక్బరురాజ్యము గూర్చియు పెండ్యాల వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రిగారు (పిఠాపురము) విస్మృతగత్తమండలకవులం గూర్చియు వ్యాసములం జదివిరి. కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు (కాకినాడ) ఆసభ్య మన నెట్టిది యను విషయమునుగూర్చి సభ్యులకు హృదయంగమముగ ముచ్చటించిరి.

అధ్యక్షు లుపసంహారవాక్యములు నుడివిన పిమ్మట నన్యోన్యాభినందనములతో సభ ముగిసినది.

స్వాగతోపన్యాసము.

[బలారిపురమున జరగిన పదాఱవ వార్షికసభాహ్వానసంఘాధ్యక్షులగు తిరుచ నాపల్లి శంకరలింగము పిళ్ళె బి. ఏ., బి. యల్., గారు చదివినది.]

ఆర్యులార! విద్వద్బృంద శిఖామణులార! సుహృదులార!

మాబలారిపురవాసులపక్షమున మీకు స్వాగతము. నా పూర్వజన్మపుణ్యాపరిపాకవశంబుననో నామిత్రులకు నాయందుఁ గలయనురాగాతిశయంబుననో, అఱవలకు నాంధ్రులకును గలపరస్పరసంబంధబాంధవ్యములనో, అఱవలలో నఱవయగు నాకుఁ గించిన్మాత్ర మాంధ్రభాషయందుఁ గలయభిరుచివశంబుననో యీసదస్యుల సన్నిధానంబున నిలిచి స్వాగతం బొసంగు సౌభాగ్యముం గంటిని. దూరమనక వ్యయమనక, ఆయాసప్రయాసల కోర్చి యిడ్లు వాకిండ్లను విడిచి యింతదూరము వచ్చి సభయందు నిండియుండుట మీయాంధ్రభారతియందలి యభిమానంబును జాటించుచున్న దని చెప్పనవసరములేదు. ఇట్లు దేశారాధన తత్పరులై యాంధ్రభాషాసేవకు నడుముగట్టినవారైన తమబోట్లకు మాసేయుసపర్యలత్యల్పం బయ్యును భక్తిపురస్సరంబుగ నొనర్పఁబడినవి గాన సదయహృదయులరై మాసత్కారంబుల దోషంబు నరకు గొనక యంగీకరింతురని ప్రార్థన. ఈపరిషత్సభ మామూలుమేరకు గ్రీష్మర్తుసమయంబున మార్తాండమండలము తనచండప్రచండకిరణములతో వేఁడివెలుంగులు వెదచల్లు సమయంబునఁ బంచాగ్నిమధ్యంబునఁ దపం బొనర్చు సంయమీంద్రులవృత్తి నవలంబించి వర్తించుట కొంకింత భీతిలి గగనమణికిరణముల నిగనిగలకోర్వఁజాలక శరదాగమారంభ విలసత్తర తారకల్తారకరాజ చంద్రికల్సంతసం బొదవింప మందమందమారుతంబులు చల్లనిగాడ్పుల వింజామరలు వీవ నల్లన నేతెంచు వారిధరంబులు విరులవాన గురియింప నుల్లంబు పల్లవింపఁజేయు నీశుభసమయంబున నీసభ సమావేశంబగునట్లు చేసిన సాహిత్యపరిషత్సభ్యులకు మావందనములు. ఇక్కాలపు శీతవాతావరణంబులు మాదేశమునం దక్క మఱియెక్కడఁ గానరావనుట యతిశయోక్తిగానేరదు. ఈసుదినమునఁ గూడిన యీసభకు సర్వమంగళములు సమకూర్చి జయప్రదంబుగ ముగియునట్లు సర్వేశ్వరుండు ప్రసాదించుఁగాక.

ఆర్యులార! మనము వాడుభాషకు, ఆంధ్రభాషయనియుఁ, దెలుఁగు భాషయనియు నామములుగలవు. ఆంధ్రభాషయనఁగా నాంధ్రజాతి జనసముదాయముచే వాడఁబడున దనియు, తెలుఁగుభాషయనఁగ త్రిలింగమధ్య దేశమునం దుపయోగింపఁబడు భాషయనియు, నఱవమున, తెరుక్కు, తెఱ, వీనికి వికృతి తెలుఁగు, తెనుఁగు అను దేశములయందు (అనఁగ దక్షిణదేశములయందు) వాడఁబడు భాషయనియుఁ జెప్పుదురు. ఈయాంధ్రులు ప్రథమమున, మధ్యఆసియాఖండమునుండి వెలువడి వింధ్యప్రాంతంబుల నాక్రమించిరనియుఁ దదనంతరము వింధ్యకు దక్షిణమున దక్షిణాపథమని పేర్కొనఁబడు ప్రదేశముల మార్గముగ, బొంబాయి, నాసిక్, మహారాష్ట్రము మొదలగు పశ్చిమ హిందూదేశమున నాంధ్రరాజ్యమును స్థాపించి పాలించుచుండిరనియును, వారిలో శాతవాహనవంశపురాజులు బల్లారిమండలమే యాదిమనివాసస్థానముగఁ గల్పించుకొని రాజ్యమేలుచుండి రనియు శాసనముల మూలమున నాణెములమూలమున మనకుఁ దెలియవచ్చుచున్నది. బల్లారిమండలములోని హిరేహడగలియందు దొరకిన శివస్కంధవర్మయొక్క తామ్రశాసనమున నీ ప్రదేశము సాతవాహనరాష్ట్రమని పేర్కొనఁబడి యున్నది. అదోనితాలూకా మ్యాకదోనిగ్రామములో నొకపురాతనశాసనము కనఁబడినది. అది శాతవాహనవంశపురాజగు పులుమావియొక్క శాసనమని చెప్పుచున్నారు. అదోనితాలూకాలోని సాతనూరుగ్రామము, ఆంధ్రహాళుగ్రామము, ఆంధ్రశాతవాహనుల సంబంధమును సూచించుచున్నది. ఈరాజులు పశ్చిమసముద్రతీరమున నుండు బొంబాయిరాజధాని నంతయుఁ బాలించుచుండిరి. ఈదేశమున నుత్తరమహారాష్ట్రభాగము కొంకణమనియు దక్షిణమహారాష్ట్రభాగము కుంతలమనియు వాడఁబడుచుండెను. ఆంధ్రులు పశ్చిమమునుండి తూర్పుదిశకుఁ బోయి యిప్పటియాంధ్రదేశ మనఁబడు కృష్ణా గోదావరీమధ్యప్రదేశమునఁ గట్టకడపట నివసించియుండిరి. ఈయాంధ్రదేశమే యాంధ్రుల కడపటినివాసస్థానము. ఈరాజులనామములు శ్రీశాతకర్ణి, మృగేంద్రస్వాతికర్ణి, కుంతలశాతకర్ణి, సుందరశాతకర్ణి, చకోరశాతకర్ణి, యజ్ఞశ్రీశాతకర్ణి, గౌతమీపుత్రశాతకర్ణి వాసిష్ఠీపుత్రపులుమావి యని పురాణముల మూలమునఁ దెలియవచ్చుచున్నది. ఈయాంధ్రులు క్రీ. పూ. 200 వత్సరమునుండి 300 వత్సరముదాఁక నాంధ్రదేశమును బాలించిరనియు, వీరికిఁ గృష్ణానదీముఖద్వారమునసుండు

శ్రీకాకుళమును, బెజవాడకు సమీపముననుండు ధాన్యకటకమును ముఖ్యపట్టణములై యుండెననియు వీరు సుమారు 460 వత్సరములు చతురంగబలసమేతముగ నేకచ్ఛత్రముగఁ రాజ్యము పరిపాలించుచు, శక, యవన, పల్లవుల రణరంగమున నోడించి యాంధ్రవిజయధ్వజమను పతాకమును నాకసంబునఁ బ్రకాశింపఁజేసిరని తెలియవచ్చుచున్నది. వీరు మౌర్యవంశరాజుల కాలమున సామంతరాజులై యుండి యశోకుని మరణానంతరమున, కొద్దికాలముననే దక్షిణాపథమునంతయు నాక్రమించుకొని పాలించుచుండిరి. అక్కాలంబున బౌద్ధమతము ప్రబలవ్యాప్తిగలదై యుండుటచే నాంధ్రరాజులు బౌద్ధభిక్షువులకు మఠములను, విహారములను, స్తూపములను గట్టించుచుండిరి. అమరావతి, కార్లె, ఘంటసాల, జగ్గయ్యపేట, భట్టిప్రోలు, గుడివాడ మొదలగు ప్రదేశములయందలి కట్టడములు ఆంధ్రసామ్రాజ్యలక్ష్మి సాక్షాత్కరించిన విధంబును నేటికిని జాటుచున్నవి. బౌద్ధకాలమునఁ బ్రాకృతమే ముఖ్యభాషగ వాడఁబడుటచే బౌద్ధయుగప్రాంత్యంబున నేలిన యాంధ్రరాజులును దమశాసనములయందును నాణెములయందును ప్రాకృతభాషనే యుపయోగించుచుండిరి. ఇట్టిశాసనములు పశ్చిమమహారాష్ట్రదేశమున గౌతమీపుత్రశాతకర్ణి మొదలగు ప్రథమాంధ్రవంశపు రాజులశాసనములును వాసిష్ఠీపుత్రపులుమావి మొదలగు కడపటియాంధ్రవంశపు రాజులశాసనము లాంధ్రదేశమునందును గొన్ని దొరకియున్నవి. వీరు విదేశీయులతో వ్యాపారసంఘముల నేర్పఱిచి వ్యాపారముచేసినట్లును సముద్రయానమునఁ గడిదేఱినవారై సమరసన్నాహంబున యుద్ధనావ లుపయోగించినట్లును, సంగ్రామముఖంబున ధైర్యస్థైర్య శౌర్యాతిశయంబుల వెలయింపఁజేసి "కాకతీయుల కదనపాండితి" యనునది లోకోక్తిగఁ బరిణమించునట్లు చేసి శిల్పములందు నితరములైన చేతిపనులయందు నసమాన సామర్థ్యముగలవారై యుండినట్లును దెలియవచ్చుచున్నది. శాతవాహనులను నాంధ్రరాజులు సుమారు 500 వత్సరములు రాజ్యమేలుచుండిరి. వీరికిఁ బిదప క్రీ. శ. తరువాత 3 వ శతాబ్దమునుండి యాంధ్రదేశము పల్లవుల పాలయ్యెను. పల్లవరాజులలోఁ బ్రసిద్ధిగాంచిన మహేంద్రవర్మ నరసింహవర్మ కాలమునఁ గాంచీపురము ప్రసిద్ధపుణ్యక్షేత్రమయ్యెను. వీరవర్మకాలముననో యాతనికుమారుఁడు స్కంధవర్మకాలములోనో, పల్లవరాజ్యము చోళులవశముకాఁగాఁ బల్లవులు కొంతకాలము నెల్లూరు, అనంతరము, గుంటూరు జిల్లా

లయందును రాజ్యము చేయుచుండిరి. వీరినే యాంధ్రపల్లవులని చెప్పుదురు. వీరు మఱియును గాంచీపురమును స్వాధీనపఱుచుకొని యాంధ్రమండలమును దొండమండలమును బాలించుచుండిరి. మహేంద్రవర్మ పల్లవరాజులలో ముఖ్యమైనవాఁడని చెప్పితినిగదా, ఆమహేంద్రవర్మకుఁ బూర్వము ఆదేశమున శిలామయములగు దేవాలయములు గట్టునాచారము లేదు. కొండగుహాలయం దాలయములను జెక్కించుట యీతని కాలమునందే ప్రారంభమయ్యెను. ఈ యాచారమాంధ్రదేశము నందంతయు వ్యాపించెననుటకు సందేహము లేదు. అమరావతిస్తూపము మొదలగు కట్టడములు ద్రవిడుల ప్రోత్సాహముల చేతఁ గలిగినవైనను, వాంధ్రుల నాగరకతా విజృంభణమును వెల్లడి చేయుచున్నవి. కాంచీపురమును బల్లవులు పాలించునపుడు చాళుక్యులు దక్షిణాపథమునకు రాజులై పాలించుచుండిరి. వీరిలో నుత్తమశూరుఁడగు పులకేశి చక్రవర్తి హర్షవర్ధనుని జయించి మహేంద్రవర్మ పల్లవరాజు నోడించి నెల్లూరికుత్తరమున నుండిన వేఁగిరాష్ట్రమును వశపఱుచుకొని తనతమ్ముఁడగు విష్ణువర్ధనుని యువరాజుగ నియమించెను. ఇదియే తూర్పుచాళుక్యవంశమునకుఁ బ్రారంభము. ఈవంశమునఁ బుట్టినవాఁడే రాజరాజనరేంద్రుఁడు. ఇతఁడు పాలించినదే రాజమహేంద్రవరము. ఈతనికుమారుఁడే రాజరాజ కులోత్తుంగచోళుఁడు. వీరికాలముననే చాళుక్యులకును జోళులకును బరస్పరవైవాహిక సంబంధబాంధవ్యముల వలన సమ్మేళనము గలిగెను.

7 వ శతాబ్దమునుండి 10 వ శతాబ్దమువఱకుఁ బశ్చిమచాళుక్యులకును, పల్లవులకును, రాష్ట్రకూటులకును దక్షిణాపథము సంగ్రామసదనంబై విజయలక్ష్మి పలుమాఱు పలువిధంబులఁ జలనమొందుచుండెను. తుదకు 10 వ శతాబ్దమున తైలరాజను చాళుక్యవంశపురాజు రాష్ట్రకూటుల నోడించి పశ్చిమచాళుక్యరాజ్యమును గల్యాణపురమునందు స్థాపించెను. 10 వ శతాబ్దమునుండి 12 వ శతాబ్దమువఱకు, పశ్చిమచాళుక్యరాజ్యము తలయెత్తుచుండఁగా దేవగిరియందు యాదవులును ద్వారసముద్రమున హొయిసలాలును వారంగల్లున కాకతీయులును బ్రబలులై పాలించుచుండిరి. తురుష్కులు హిందూదేశముమీఁదికిఁ దండయాత్రల జేయఁ బ్రారంభించిరి. వీరియాత్రలకు వెనుదీసినవారై హరిహరబుక్కరాయాదులు విద్యారణ్యులవారి వరప్రసాదంబున విజయనగరరాజ్యమును స్థాపించిరి. ఈవిద్యానగరసంస్థానము 1300 సంవత్సరములనుండి

తాళికోటయుద్ధకాలమువఱకు అనఁగ 1565 సం॥ వఱకు నతివైభవముననుండెను. పిమ్మట 1639 సంవత్సరమువఱకుఁ జిన్నచిన్నరాజులు బైలుదేఱి విజయనగరము విడిచి పెనుగొండయు, నచటనుండి చంద్రగిరియుఁ, జేరి కాల మొక్కరీతిఁ గడపుచుండిరి. వీరిలోఁ జంద్రగిరి రంగరాయలవారు చెన్నపట్టణమును కంపెనీవారి కిచ్చి యాంగ్లప్రభుత్వము నంకురింపఁజేసెను. ఈరాజవంశమున గతించినవారుపోఁగ మిగిలినశేషమే ఆనెగుందివంశస్థులు.

పల్లవరాజులు కాంచీపురము నేలుసమయమునఁ జోళవంశపురాజులు తిరుచినాపల్లి, తంజావూరు, ముఖ్యపట్టణములుగఁ జేసికొని రాజ్య మేలుచుండిరి. ఈచోళరాజవంశకర్తయే కరికాళచోళుఁడు. ఈతఁడే పల్లవరాజైన ముక్కంటిపల్లవుని జయించినవాఁడు. మహేంద్రవర్మకుఁ, ద్రిలోచనపల్లవుఁ డనుబిరుదనామములు గలవు. ఈకరికాలచోళుఁడే కావేరీతటములను గట్టినవాఁడు. ఇతనికుమారుఁడగు రెండవ కరికాలునివంశమున తెలుఁగు బిజ్జన చోడబిజ్జన యని పిలువఁబడు బిజ్జన పుట్టెను. ఈబిజ్జనసంతతివారే యాంధ్రచోళులని పిలువఁబడుచున్నారు. ఈయాంధ్రచోళులనుండియే కమ్మనాయకులును, రెడ్డిరాజులును, వెలమమహీపతులును బయలుదేఱి గోదావరీదక్షిణప్రాంత్యములఁ దమప్రభుత్వముఁ జలుపుచుండిరి. రాజమహేంద్రవరము వేఁగినాఁ డనియు గుంటూరుజిల్లా కొణిదెన మొదలు కొండవీడు అద్దంకి కమ్మనాఁ డనియు నెల్లూరు పాకనాఁ డనియు వ్యవహరింపఁబడుచుండెను. కడప పొత్తపినాఁ డనియుఁ గర్నూలుజిల్లా రేనాఁ డనియు బళ్లారి కుంతలనాఁ డనియుఁ బిలువఁబడుచుండెను.

10 వ శతాబ్దమునుండి 15 వ శతాబ్దమువఱకుఁ గల యుత్తమకవీశ్వరులు గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, వారంగల్లు మొదలగు నాంధ్రదేశములయం దుండినట్లు తెలియవచ్చుచున్నది. ఆంధ్రకవితాపితామహుండగు వాగనుశాసనుం డనుబిరుదము వహించిన నన్నయభట్టారకుండును, కవిబ్రహ్మ యగు తిక్కనయు, ప్రబంధపరమేశ్వరుం డనంబరఁగు శంభుదాసుండును, పోతనశ్రీనాథులు నీయాంధ్రప్రపంచమును వన్నెకు వాసికిఁ దెచ్చినవారు. ఇక్కాలంబున దత్తమండలము దండకారణ్యభూభాగమై యుండి తదనంతరము 14 వ శతాబ్దము మొదలు 16 వ శతాబ్దమువఱకు విజయనగరసామ్రాజ్యమునకాకరమై సుకవిజన మనోరంజనమై ప్రకాశించె. ఇక్కాలంబుననే యాంధ్ర

వాణి నవయౌవనసుకుమారకోమలగాత్రియై సర్వాలంకారసంశోభితయై సర్వాంగసౌష్ఠవంబున నేత్రపర్వంబై ముద్దులుగుల్కు మొగంబును ఖండశర్కరతోఁ గలహించుచిలుకపలుకులును గలిగి యనర్గళ కవిత్వసుధాధారాపరంపరలచే నాంధ్రులమనంబుల నాకర్షించుచుండెను. 1350 వ సంవత్సరప్రాంతమున సకలభాషాభూషణ సాహిత్యరసపోషణ సంవిధానచక్రవర్తి సంపూర్ణకీర్తి కవీనగుణ సనాథ నాచన సోమనాథ నామధేయుండు బుక్కరాయల యాదరంబునఁ బ్రసిద్ధిగాంచెను. విద్యారణ్యస్వాములవారు వారికిమంత్రియు సుప్రసిద్ధుఁడగు భాష్యకర్తయు నైయుండెను. సాయనాచార్యులు వేదభాష్యమును బుక్కరాయల కంకితముచేసెను. అయ్యలరాజు రామభద్రుఁడు 16 వ శతాబ్దమునఁ బొత్తపినాఁటిలో నొంటిమిట్టయం దుండువాఁడు. కకుత్స్థవిజయమును రచించిన అనంతభూపాలుఁడు, రామరాజభూషణుఁడు, భట్టుమూర్తి, అల్లసానిపెద్దన, వేమన, కవిచౌడప్ప, జగన్నాథ మల్లినాథ కవీశ్వరులు మాదత్తమండలమునఁ బ్రసిద్ధిగాంచినవారు. కవిధూర్జటి కృష్ణరాయల యాస్థానమునం దుండెను. కాలహస్తిమాహాత్మ్యమును రచించిన కవి. కందుకూరి రుద్రకవి విశ్వకులబ్రాహ్మణుఁడు; నిరంకుశోపాఖ్యానమును రచించిన కవి. తిరువేంగళనాథుఁ డను కవి అష్టమహిషీకళ్యాణమును రచించెను. నంది మల్లయ్య, మలయమారుతకవి యను బిరుదాంకితమును వహించిన ఘంట సింగయ్య కృష్ణదేవరాయలతండ్రియైన నరసింహదేవరాయల యాస్థానకవీశ్వరులు. వరాహపురాణ మనుకావ్యమును నరసింహదేవరాయల కంకితము చేసిరి. ఈతని కుమారుఁడే యాంధ్రభోజుఁ డనిప్రసిద్ధిగాంచి కర్ణాటకరాజ్యసార్వభౌమమకుటాగ్రేసరచూడామణియై రణరంగంబునఁ బ్రళయకాలానిలసన్నిభుం డై కసిమసంగి మృత్యుకరణి సంవర్తసమయసమవర్తియుంబోలె శత్రుసైన్యంబుల నుక్కడంచి మహారాజాధిరాజ రాజపరమేశ్వర మూరురాయరగండ ఆదిరాయ విజయభాషాగీతప్రవర రాయరగండ యవనరాజ్యసంస్థాపనాచార్య శ్రీవీరప్రతాపకృష్ణదేవమహారాయ లను నభిధానము వహించి యష్టదిగ్గజంబు లనుపేరు వహించిన కవివరేణ్యులచే నలంకరింపఁబడిన సంస్థానంబున విజయలక్ష్మి తాండవమాడ దేవేంద్రవైభవంబున రాజ్యము నేలుచుండె.

ఇతనికవులలో, అల్లసాని పెద్దన్న బళ్లారిప్రాంతమువాఁడు. ఆస్థానకవీశ్వరులలో ముఖ్యుఁడు. కవిగండపెండేరమును రాయలవారు తానే యతనిపాద

మునఁ దొడఁగ, నాంధ్రకవితాపితామహ యల్లసాని పెద్దనకవీంద్ర యనిపిలువఁ బ్రఖ్యాతినొందినవాఁడు. స్వకపోలకల్పితం బగు ప్రబంధమును రచించుటకు మార్గదర్శి యైనవాఁడు.

(2) ముద్దుపలుకులకొప్పు పారిజాతాపహరణంబును రచించిన ముక్కు తిమ్మనయు

(3) అనర్గళసుధారసధారలం జిల్కుచు తులితమాధురీమహిమనొప్పు కాళహస్తీశ్వర శతకము రచించిన కవి ధూర్జటియు ముఖ్యులు.

(4) ఆర్వీటి బుక్కరాయసంతతివారైన కృష్ణదేవరాయలకుఁ గళాపూర్ణోదయము నంకితము గావించిన కవి పింగళి సూరన, ప్రభావతీప్రద్యుమ్నము రాఘవపాండవీయము నను గ్రంథముల రచించెను. తెనుఁగున రాఘవపాండవీయమునకు మించిన శ్లేషకావ్యము లేదు. తెలుఁగు ప్రబంధకవిత్వమున నితని మించినవారు లేరు. ఈతని కవితాచాతుర్యమును బొగడుట సహజసౌందర్యకాంతిచే వెలుఁగు పదియాఱువన్నెల బంగరువునకు మెఱుఁగుఁబెట్టఁ బ్రయత్నించిన చంద మగును.

(5) ఎలకూచి బాలసరస్వతి, నన్నయభట్టు వ్రాసిన యాంధ్రశబ్దచింతామణికి వ్యాఖ్యానము వ్రాసినవాఁడు. చంద్రాంగదచరిత్రము భర్తృహరిశతకములు, తెలుఁగు పరివర్తనము చేసినవాఁడు. రాఘవయాదవపాండవీయమను త్ర్యర్థికావ్యమును రచించినవాఁడు. ఇతని పేరు వేంకటరాయకవి, బాలసరస్వతియే మూర్తిభవించిన విధమున నుభయభాషా కౌశలంబున నద్వితీయపాండిత్యము గలవాఁడై యుండెను.

(6-7) శబ్దశ్లేషవాగాడంబరముఁ బెట్టి వసుచరిత్రముఁ వ్రాసినకవి రామరాజభూషణుఁడు. ఈ కావ్యముతోఁ దులఁదూఁగు శ్లేషకావ్యము మఱియొండు గానరాదు. ఇతనినే నరసభూపాలీయ మను కావ్యాలంకారసంగ్రహమును రచించిన భట్టుమూర్తి యందురు. మఱికొందఱు వీ రిరువురు నన్నదమ్ము లని చెప్పుదురు. రామరాజభూషణుఁడు భట్టురాజకులమునఁ బుట్టినను గవిపుంగవులకు మేలుబంతియై యప్రతిమప్రభాభాసమానుఁడై గానశాస్త్రమునం దత్యంత పాండిత్యము గలవాఁడై యుండెను.

(8) పాండురంగమాహాత్మ్యమును రచించిన తెనాలి రామకృష్ణకవి కృష్ణదేవరాయల యష్టదిగ్గజములలో నొక్కఁడని చెప్పు ప్రతీతిగలదు. ఈతని

కవిత్వము కల్పనా చమత్కృతితో నిండినదై స్వభావసిద్ధంబులగు ప్రాపంచిక ప్రకృతిస్వరూపమును వర్ణించుటయందు నద్వితీయంబై నిరర్థక పదప్రయోగంబులు లేక గాంభీర్యపదగుంభనలచే నలరారుచు నలంతియలంతి తునియలుగ నుండు శుద్ధాంధ్రపదములచే నతిసరళపదవిరళార్థంబు గలదై స్వభావోక్త్యలంకారవర్ణనమునకుం బుట్టినిల్లై కేవలభక్తిజ్ఞానవైరాగ్య నైతికధర్మంబుల నుద్బోధించుచు నిహపరార్థప్రాప్తిమూలంబై ప్రౌఢకావ్యంబులలో నగ్రగణ్యంబై యొప్పినది యీతని పాండురంగమాహాత్మ్యము. ఈకావ్యము కఠినదీర్ఘపదసమాసభూయిష్ఠంబై లోకోక్తులచే నిండినదై సంస్కృతపదబాహుళ్యము గలదై యుండును.

(౯) కులాలవంశసంభూత యగు నాంధ్రవిదుషీమణి మొల్లయను శ్రీరామాయణంబు రచించి తనయశశ్చంద్రికల దశదిశల వెలయింపంజేసి యాంధ్రవాగ్వధూటికి నెచ్చెలియై చెలువొందె.

మాధవాచార్యులు బుక్కభూపాలుని కులగురువులు. ఆదిశంకరుల యపరావతారం బని ప్రసిద్ధిగాంచిన మహనీయులు. వీరు విద్యారణ్య మను వేదభాష్యమును, ఉపనిషద్వ్యాఖ్యానమును, పరాశరమాధవీయమునుమఱియు ననేక వైదికగ్రంథములు రచించినవారు. ఈయన సోదరుండు సాయనాచార్యులు వేదములకు భాష్యములు వ్రాసి ప్రపంచమునకు మహోపకార మొనర్చినవారు.

కవిత్వపటుత్వమునను పదగుంభనమునను పాండురంగమాహాత్మ్యమును బోలిన రామాభ్యుదయ మను కావ్యమును అయ్యలరాజు రామభద్రుండు రచించెను.

ఈ యా కవియని ప్రస్తుతింప నేల, మధ్యయుగంబున వెలసినకవిపుంగవు లందఱును విజయనగరసంస్థానమునకుం జేరినవారే.

i. కృష్ణరాయలకాలమునందు దత్తమండలములును, ఉత్తరసర్కారులును, మైసూరు, దక్షిణభారతవర్షము చుట్టుముట్టు దేశమంతయు రాయలవారి యాధిపత్యము క్రిందికి వచ్చినది. కృష్ణదేవరాయలయొద్దం బెక్కం డాంధ్రవీర సేనాపతు లుండిరి. తాళికోట యుద్ధానంతరమే సేనాను లందఱు జిన్నచిన్న సంస్థానాధీశ్వరులై పలువురు కవిశ్రేష్ఠుల కాదరణ యొసంగిరి. ఇక్కాలంబున నాంధ్రకర్ణాటక సంస్కృతగ్రంథములు వందలకొలంది వెల్లడియయ్యెను. కృష్ణ

దేవరాయలు సర్వమతసహనబుద్ధి గలవాఁడై యుండియును ముఖ్యముగ వైష్ణవమతోద్ధారకుఁడై యుండుటంబట్టి వీరికాలమున వైష్ణవమతమే యెక్కుడు ప్రచారమునకు వచ్చెను. ఈతనికాలమునఁ బ్రజలు రామరాజ్యమునందువలె సుఖమున జీవించుచుండిరి. వీరికాలమునకు, ప్రబంధయుగ మని చెప్పవచ్చును. కన్నడకవులందఱు నింతకుముందే ప్రబంధరచనయం దగ్రస్థానమును వహించి యుండిరి. కృష్ణదేవరాయలు సంస్కృతాంధ్రకావ్యములు పెక్కు రచించినట్లు చెప్పెదురు. జాంబవతీకళ్యాణమను సంస్కృతనాటకముమాత్రము మనకలవడుచున్నది. అముక్తమాల్యదయను నాంధ్రగ్రంథము రాయలవారికవితాచమత్కారమును సూచించుచున్నది. ఇది కేవలము వైష్ణవగ్రంథము. విష్ణుచిత్తీయమనునామమునఁ బ్రసిద్ధిగాంచినది. కావ్యము కడుఁ గాఠిన్యముగలదై చదువరులకుఁ గష్టముగనుండును. ఆముక్తమాల్యదను రచించినవాఁడు కృష్ణదేవరాయలా యనువాదమున కాధారములు కొన్ని కనుపించుచున్నవి గాని జనశ్రుతిచే రాయలవారే యీకావ్యమును రచించినట్లామోదింపఁబడుచున్నది.

ii. కొందఱు పండితులు స్వభాషాభిమానమునఁ గర్ణాటకవాఙ్మయమునఁ బ్రసిద్ధిగాంచిన పూజ్యపాదదండి, నాగార్జున, అదిపంప, పొన్న, నాగవర్మ, పండితారాధ్య, దండనాథ, భీమకవియనువారు ఆంధ్రులేయనియుఁ గన్నడదేశమునకు వెళ్ళి యుద్గ్రంథముల వ్రాసి యాంధ్రనాగరకతను గర్ణాటదేశమున వ్యాపింపఁజేసిరని చెప్పుచున్నారు. ఈవాదము చరిత్రాంశములకును సత్యమునకును దూరమైయుండునేమో యనుసంశయము వొడముచున్నది.

అఱవము, తెనుఁగు, కన్నడము, మళయాళము, తుళు అనునీభాషలు పంచద్రావిడభాషలని వాడుక. అఱవము కేవలము ప్రాచీనమైనదై గ్రంథబాహుళ్యమున నితరభాషలకన్న భిన్నమై యుండుటచే శబ్దసాదృశ్యకారణంబునను సామాన్యవ్యాకరణసూత్రప్రయోగంబునను, నది యితరభాషలకు మాతృకమై యుండవచ్చు నని కొంద ఱభిప్రాయపడుచున్నారు. మఱికొందఱు ద్రావిడభాషలకన్నింటికి సామాన్యమగు మాతృభాష మఱియొక్కటి యుండవలె ననియు నాభాషామూలముననె ద్రావిడభాషలు జన్మించె ననియు, భాషాభిజ్ఞులు, చెప్పుచున్నారు. గీర్వాణభాషయం దుండి యనేకశబ్ద వ్యాకరణచ్ఛందో లక్షణములు ద్రవిడభాషలందుఁ జేర్పఁబడియుండినను ద్రావిడభాషలకు సంస్కృతము మాతృభాష కానేరదని నాయభిప్రాయము. సంస్కృతభాషావాసనలేని యఱ

వపండితులు మహామహోపాధ్యాయుల కెనయగువార నేకులు గలరు. ఈవిషయము పరిషత్తువారు పరిశీలించి వ్రాయఁదగిన యంశము.

భాషాలిపి:—ఐరోపాఖండమందునను, చీనా, యీజిప్టు దేశములయందును, క్రీస్తుశకమున కనేకశతసంవత్సరములకు మునుపే స్థిరమగు గ్రాంథికలిపి యేర్పడెనని లిపిశాస్త్రజ్ఞులు, చరిత్రకారులు చెప్పుచున్నారు. అఱవమునందు క్రీస్తుశకపూర్వము రెండువందలవత్సరములకంటె ముందునుండి గ్రంథములుండినట్లును తొలికావ్య మను వ్యాకరణగ్రంథమువలనఁ దెలియవచ్చుచున్నది. కన్నడభాషయందు సయితము క్రీస్తుశకారంభమునుండియో యంతకుముందునుండియో గ్రంథములు వ్రాయఁబడియుండినట్లు చరిత్రకారులు వ్రాయుచున్నారు. ఆంధ్రచక్రవర్తులగు శాతవాహనవంశపురాజుల కాలములో, బౌద్ధులును జైనులును బ్రబలులైయుండుటచేఁ బ్రాకృతభాషయే ప్రాచుర్యములో నుండినట్లు తెలియవచ్చుచున్నది. తదనంతరము బౌద్ధజైనుల మతము క్షీణించి శంకరాచార్యుల వేదమతము ప్రాముఖ్యమునకు రాఁగా సంస్కృతభాషయే వాడుకయందుండినట్లును దెలియవచ్చుచున్నది. ఆంధ్రచాళుక్యుల కాలముననే యాంధ్రలిపిస్వరూపము ప్రచారమునకు వచ్చినట్లు మన మూహింపవలసి యున్నది. పదియవశతాబ్దమున నన్నయభట్టు వ్రాసినభారతమే తెలుఁగుభాషయందుఁ బ్రథమగ్రంథ మని తేలుచున్నది. ఈగ్రంథముయొక్క లిపిస్వరూప మేలాటిదో నన్నయభట్టువ్రాసిన గ్రంథ మెందుఁ లీనమైయున్నదో తెలియఁదగిన విషయము. ఈగ్రంథము దొరికిన దానిప్రతిబింబగ్రంథ మొకటి యేర్పఱిచి వెల్లడిచేసిన సాహిత్యపరిషత్తువా రాంధ్రమండలమునకుఁ జిరస్మరణీయులై యుందురు. తెలుఁగుభాషాప్రయోగములుగల కొన్నిపురాతనశాసనము లిటీవలఁ దొరకుచున్నవి కాని వానికాలనిర్ణయము చేయుటకుఁ దగిన యాధారములు గానరావు. నన్నయకాలముకంటెఁ బూర్వపుగ్రంథములు లేకుండుటవలన దీని సూచనలు సయిత మితరభాషలయందుఁ గనఁబడకుండుటవలన వీరికిఁ బూర్వము గ్రంథములు గాని కావ్యములు గాని లేవనుట సాహసము కాదు. ఈవిషయమును నిర్ధరించుటకుఁ దగిన యాధారము లుండినఁ బరిషత్తువారు ప్రకటించుట ముఖ్యకర్తవ్యము.

ఆంధ్రవ్యాకరణము:—సంస్కృతభాషాపరిజ్ఞానమే యాంధ్రభాషాపాండిత్యమున కస్తిభారమను నభిప్రాయముండినందున నాంధ్రవ్యాకరణములు సం

సంస్కృతమునందే వ్రాయఁబడుచుండెను. పన్నయ వ్రాసిన యాంధ్రశబ్దచింతామణిని విద్యానగరమునకుం జేరిన మతంగపర్వతమున నుండిన శివయోగి బాలసరస్వతి కిచ్చి యీయపూర్వగ్రంథమునకుఁ టీక వ్రాయు మని చెప్పెనఁట. ఆంధ్రకౌముది, అహోబలపండితీయము మున్నగునవి సంస్కృతభాషామయములైయున్నవి. ఆంధ్రభాషతో వ్రాయఁబడిన ప్రాచీనాంధ్రభాషావ్యాకరణములలో, కేతనార్యుని యాంధ్రభాషాభూషణమే మొదటిది. అప్పకవీయము, కావ్యాలంకారచూడామణి యను గ్రంథములు కావ్యలక్షణములు ఛందోనియమములు, కొన్ని వ్యాకరణవిషయములను మాత్రము తెలుపును. చిన్నయ్యసూరిగారి బాలవ్యాకరణము వావిలికొలను సుబ్బారావుగారి గ్రంథము నిపుడు వెలువడియున్నవి. ఈగ్రంథములున్నవిగాని కేవలము లాక్షణికగ్రంథములుగ నుపయోగింపఁబడుటలేదు. కాన పరిషత్పండితు లాంధ్రమున నొక ప్రామాణ్యగ్రంథరాజమును వ్రాయుట యుచితము.

వ్యావహారికభాషావాదము :— వ్యావహారిక గ్రామ్యభాషావాదులు తమ ప్రజ్ఞావిశేషమునంతయు ధారవోసి యాంధ్రభాషకు మాఱువేషము వేయఁ దలఁచుచున్నారు. పిపీలికాది బ్రహ్మపర్యంతమును గల జంతుజాలమును, అణుప్రమాణము మొదలాకసము పర్యంతము వ్యాప్తినొందిన యచేతనపదార్థమును మానుషావలోకనంబున వ్యక్తంబులగు సకలపదార్థములును గాలచక్రపరిభ్రమణంబునఁ గాలకాలమునకు రూపములు మాఱి తుదకుఁ గాలగతిఁ బొందుట ప్రాపంచిక నైజధర్మమై యున్నది. ఆవిధముననే మానుషలోకంబు వాడుభాషయును మార్పుఁజెందును. ప్రథమయుగంబున వాడఁబడిన భాష మధ్యమయుగంబు భాషకంటె భిన్నమై యుండును. మధ్యయుగభాషకంటెను నాధునికయుగమునందలి భాష భిన్నంబై యుండు. అయిన నీమార్పులు మానుషసంకల్పంబునకు మానుషేచ్ఛాప్రయత్నంబులకును బాహ్యమై పరివర్తించుచుఁ గ్రమక్రమమున నాత్మశక్తిచే వ్యక్తిం గాంచుచుండును. బహుజనసంసేవ్యంబై రాజ్యాంగభాషయై సూర్యరశ్మి స్పృశించు నఖండదిఙ్మండలమున నాబాలగోపాలంబుగ వాడంబడు నాంగ్లభాష సకలశాస్త్రార్థసుబోధంబును వేదవేదాంతసారమును సుగమంబుగ వివరించు సౌకర్యంబున నలరారుచున్నది. కాని యాభాషాకోవిదులు మనవారివలె మార్పుచేయ సాహసించువారు కారు. సామాన్యజనోపయోగమున వెలయు పదములందెన్నెన్నియో నిరర్థకపదము

లున్నను శబ్దశాస్త్రరీత్యా అనుచితంబులైయున్నను అట్టిపదంబుల నావర్ణముల తోనే వ్రాయుచున్నారు. ఈభాషాసాంప్రదాయ మితరభాషలయందును వర్తించునట్లు మనకుం దెలియవచ్చుచున్నది. ఇట్టుండ మాభాషకుమాత్రమే ప్రయత్నపూర్వకములగు మార్పులెందుకు కావలయును? మృదుమధుర పదలాలిత్యంబు గలదియై వ్యాకరణచ్ఛందోబద్ధనియమములకు లోనై శిష్టాచార సాంప్రదాయ సంయుక్తంబై మందారమకరంద బిందుసందోహనిష్యందధారా పరంపరలచే సరసులహృదయం బానందకందళితం బగువిధంబు నొనర్చు పలుకువెలందిని తాత్కాలికమాలికాభూషణముల నలంకరించి సంస్కారనియమ లక్షణములకు వెలియై విచ్చలవిడి విహరించు భాషామతల్లిఁగ మార్పులఁజేయ నెంచుట సంస్కారశోభిత యై సర్వగుణగరిష్ఠ యై నిరర్ఘాలంకారయై వెలుంగుగృహిణి నసంబద్ధప్రలాపంబుల నాత్మగౌరవం బొకించుకయును బరిగణింపక కపటనాటకభూషావిశేషంబులచే నలరారువారవనితయుంబలె నొనర్ప నుద్యమించిన విధంబు ననుకరించు నని నాయభిప్రాయము. వ్యవహారములయం దుపయోగింపఁబడునది వ్యావహారికభాషయై యుండిన నుండవచ్చును గాని గ్రంథస్థమగు భాష గ్రాంథికభాషయై పరిణమింపవలయును. గ్రామ్యభాషయను సంకరభాషాప్రయోగము నెప్పటికిని వర్జనీయములే. కాన సాహిత్యపరిషత్తు వారుశబ్దసాధుత్వమును నిర్ణయించుప్రామాణ్యగ్రంథమునువ్రాయవలయును.

ఆంధ్రభాషాపోషణ:— ఆంధ్రకళాశాలయం దాంధ్రభాషయే ప్రథమ భాషగను ఆంధ్రమునందే సకలశాస్త్రరహస్యముల నుద్బోధించు గ్రంథముల వ్రాయవలయు ననియు నాంగ్లభాషను ద్వితీయభాషగ నుపయోగింపవలయు ననియుఁ గొన్ని ప్రయత్నములు చేయునట్లు గనఁబడుచున్నది. ఈసాహస మెంతవఱకు సఫలంబు గాఁగలదో తెలియకున్నది. దేశచరిత్రము కవిత్వతత్త్వ విమర్శనగ్రంథములును, భౌతికశాస్త్రములు, శిల్ప, వైద్య, గణితశాస్త్రములు మొదలగు సర్వకళాశాలాపఠనీయగ్రంథములును, సారస్వతసర్వస్వములును, శబ్దార్థనిఘంటువులును వెలువడిననేకాని యాంధ్రసారస్వతమునకుఁ బ్రాముఖ్యత గలుగనేరదు.

క్షేత్రప్రాశస్త్యము:— దత్తమండలము దండకారణ్యభూభాగమై యనాగరకస్థితియందు బహుదినము లుండె నని యిదివఱకే చెప్పియుంటిని. అయిన నినకులాంబుధిసోముఁడును, సకలసద్గుణరత్నసంతానమునకు విశ్రాంతిధాముం

కుడు, దీనజనమందారుండును, భక్తజనపోషణదీక్షాదక్షుండును, బితృవాక్యపరిపాలనాధురంధరుండును సత్యమూర్తియు నగు శ్రీరామచక్రవర్తి మంజుమంజుళ పదయుగళ కంజకింజల్క ప్రభాపుంజరంజితంబై యుగయుగంబునకుఁ బరమపావనంబై పరఁగు పంపాక్షేత్రము మాపుణ్యభూమియని చెప్పఁగలము. వాలిసుగ్రీవాంజనేయ జాంబవదాదులగు మహనీయులు శ్రీరామభూపాలుని కైంకర్యమున జన్మసాఫల్యమునొందిన పుణ్యపురుషులు వాసముచేసిన కిష్కింధ పంపాక్షేత్రమున కనతిదూరముననే యున్నది.

ఆధునికకవులు:—ఆధునికయుగంబునఁ గవులు నవలలు నాటకములు వ్రాయ మొదలుపెట్టిరి. వీరిలోఁ గొందఱు ప్రస్తుతదేశకాలపాత్ర పరిస్థితుల కనుగుణముగ విదేశభాషయందు రచింపంబడిన నాటకములు కల్పనాచమత్కృతుల నిమిడ్చియు, సంఘసంస్కరణ విషయములఁ బొందుపఱిచియు, నూతనఫక్కిని నాటకములు వ్రాయుచున్నారు. వీరిలో నగ్రగణ్యుఁడు మాబలారినగరమునకుఁ జేరినకృష్ణమాచార్యులేయని చెప్పఁగలము. మఱియు విషాదనాటకములను మొట్టమొదటఁ దెనుఁగుభాషయందుఁ బ్రవేశపఱిచి ప్రచురించిన కవిపుంగవుఁ డీఘనుఁడే. అందువలననే వీరి కాంధ్రనాటకకవితాపితామహుండనుబిరుదనామం బన్వర్థంబై విరాజిల్లె. ఇతనికవిత్వమున మధుమధురమునకంటె మధురతగలిగి తేనియలు సోనలై కురియుచుండును. ఇతనిరచనాచమత్కృతియుఁ, బదసౌష్ఠవంబును హావభావవిలాసవిభ్రమంబులును, శృంగారాది రసపోషణయు సమయోచితవర్ణనకౌశలంబును సరళపదలాలిత్యంబును వినువారివీనులకు విందొనర్చుచుండును. మఱియు, కోలాచల మల్లినాథవంశాన్వయవతంసుఁడును సరసగాంభీర్యౌదార్యగుణంబుల వెలసిన శ్రీనివాసకవివరేణ్యుండు మాపురనివాసియే. ఇతనికవిత్వము క్లిష్టతరపదభూయిష్ఠమై దీర్ఘసమాససంయుక్తమై పామరజనసామాన్యమున కలవడనిదియై పండితజనసాహసప్రయత్నంబులకు సహవాసంబుగలదియై నారికేళపాకంబున రచింపఁబడి యుండును. మఱియొకతఱి నాంధ్రభాషాయోషిద్రత్నమున కెన్ని తెఱంగుల మెఱుంగులు గలిగి యుండునో యన్నిరంగుల నొప్పారుచు గానవిశారదుని హస్తమున సప్తతంత్రీ నిస్వనంబున వెలువడు రాగమాలికలంబలె శ్రవణానంద మగుచు సంపూర్ణపూర్ణిమనాఁటి పండువెన్నెల సందర్శనంబున నుప్పొంగు మహోదధి యుత్తుంగతరంగములవలె నుప్పొంగుచు సరసులహృదయమును జూఱగొనుచు మైమఱ

చి పరవశులగువిధంబునఁ జేయుచుండును. వీరే చారిత్రికనాటకములను మొదటఁ దెనుఁగునఁ బ్రవేశపెట్టినవారని నమ్ముచున్నాను. మాదౌర్భాగ్యవశమున నీయిరువురు కవులును గీర్తికాయులై యంతరించినందున మాప్రొద్దంత కొంత పడమర దిరిగెనని శంకాకలితచిత్తులై యుండు సమయమున మేఘచ్ఛన్నంబగు నంబరంబు చెంగటి వెలుఁగు మెఱుఁగుదీఁగయుఁ బోలెఁ గవితాంకురములు గనుపట్టుటచేఁ గొంతసంతసము నొందుచున్నారము. ఆంధ్రకాదంబరియను కావ్యమును వేంకటగిరిరాజుల కంకితంబుఁ జేసి కృతార్థతఁ గన్న నరసింహశాస్త్రియును బాలకవి సంజీవమూర్తియును గాకినాడయందుఁ గాలము గడపుచున్న పండితసుబ్రహ్మణ్యశాస్త్రియుఁ గృష్ణమాచార్యుల సోదరుండగు గోపాలాచార్యవర్యుండును మఱికొందఱు మాదేశమునకుఁ జేరినవారై కబ్బంబుల నబ్బురంబుగఁ జేయుచున్నారు. ఆంధ్రనాటకకళావిశారదుండని సర్కారుజిల్లాలయందు నయితము పారితోషికంబుగఁ బతకంబులఁ గొని ప్రఖ్యాతిగాంచిన న్యాయవాదశిఖామణి యగు రాఘవాచార్యులు మావారే యని వేఱుగఁ జెప్పనేల.

ఉపసంహారము:—ఉత్తరజిల్లాలవా రాంధ్రవాగ్వాణి తమయింటిసొమ్మని యూహింతురు కాఁబోలు. అట్టియభిప్రాయము భాషాప్రాచుర్యమునకు శ్రేయోదాయకం బనుట నిర్వివాదాంశము. అయిన నాంధ్రభాషాభిమానంబునను మాతృభాషాసేవనంబునను మే మితరులకు వెనుదీయువారము కామని చెప్ప సాహసించుచున్నాను. ఇప్పటికి సుమారు 12 వత్సరములకు మున్ను చతుర్థవర్షప్రాయమునఁ దసఁబసి నడనుడుగులు గలిగి యవ్యక్తమధురసంభాషణంబుల మాపురవాసులకు సంతసంబొదవించి దినదినప్రవర్థమానంబున షోడశకళాసంపూర్ణమై పునర్దర్శనం బిచ్చి యానందింపఁ జేసినందులకు సాహిత్యపరిషత్తునకభివాదనపురస్సరంబులగు వందనంబు లాచరించుచుఁ గార్యక్రమం బుపక్రమింప వేఁడుకొనుచున్నాఁడ. మఱియొకమాఱు మాపురవాసుల పక్షంబున నేనొసంగు స్వాగతంబు నంగీకరించి జయప్రదంబుగ. జరుగునట్లు చేయుదు రని ప్రార్థించుచున్నాను.

గ్రంథవిమర్శనపద్ధతి.

— కేతవరపు వేంకటశాస్త్రిగారు —

ఇదివఱకే మనయాలంకారికులు కావ్యములందు గుణదోషములను జర్చించి వివరించియున్నారు. వాని ననుసరించి యీవ్యాసమును రచించితిని. ఇందలి దోషములను బరిహరించి గుణమున్నచోఁ బరిగ్రహింపఁ బ్రార్థితులు.

విమర్శకుఁ డొకకావ్యమందలి గుణదోషములను నిర్ణయించునపుడు తగినంత కారణకలాపమును జూపవలయును. ఒకవేళ గుణపరిశీలనము పట్టున నట్లువర్తించినను దోషనిరూపణము చేయునప్పుడు మాత్రము తగినకారణములను జూపకతీఱదు. ఒకస్వతంత్రగ్రంథమును వ్రాయుట సులభము కాని యొకరిగ్రంథమునందలి గుణదోషములను నిరూపించుట సామాన్యము కాదు. విమర్శకుఁడు నిష్పక్షపాతబుద్ధితో నిరూపించిన గుణదోషపరిశీలనము మాత్రమే విమర్శన మనిపించుకొనును. లేనిచో నది యాశబ్దమునకుఁ దగదు. న్యాయసభయందు న్యాయాధికారివలె వాఙ్మయమునందు విమర్శకుఁడు నిష్పక్షపాతముగా వర్తింపనిచోఁ బెక్కనర్థములు పుట్టక మానవు. కావున నిష్పక్షపాతత్వమే విమర్శకునికిఁ బ్రధానలక్షణ మని యెంచవలయును.

మనము వెనుకటిశతాబ్దములందలి కవులకావ్యములను విమర్శించునప్పుడాకాలమునఁ గవులరుచు లెట్లుండెనో ప్రజలయాదర మెట్లుండెనో, ప్రభువుల యాశయము లెట్లుండెనో, కృతిపతియభిప్రాయము లెట్లుండెనో మొదలగు నంశములను గూడ మనమునం దుంచుకొనియె కావ్యవిమర్శమునకుఁ బ్రయత్నించుట యుక్తము కాని యీయిరువదవశతాబ్దపువారి యభిరుచులనుబట్టి విమర్శింపరా దని నాయభిప్రాయము. ఏమన, ఆకాలము వేఱు. ఇప్పటికాలము వేఱు. వారియూహలు, కల్పనలు, రీతులు, రుచులు, వేఱు. ఇప్పటివారివి వేఱు. కావున నప్పటికవులకావ్యము లందలి వర్ణనలు, రీతులు, మొదలగునవి యిప్పటివారిహృదయములకు వెగటనిపించినచో నది పూర్వకవుల లోపముగా నెన్నరాదు. ముందుముం దిట్టిప్రజలు పుట్టుదు రని యాకవులకుఁ దెలియదు గదా?

ముందుగాఁ దాను విమర్శింపఁదలఁచిన గ్రంథము ననేకపర్యాయములు విమర్శనదృష్టితోఁ జదువవలెను. చక్కఁగా నర్థముచేసికొనవలెను. మొదట నాకావ్యము స్వతంత్రగ్రంథమా? పరివర్తితమా? పరివర్తితమైనచో దానికిమూలగ్రంథ మేది? మూలమున కిది సరియైన పరివర్తనమా? లేక కథాంశము మాత్రము చేకొని తనబుద్ధికిఁ దోఁచినమాదిరిని కవి రచించెనా? ఆకథాంశమునైనను నున్న దున్నట్లుగానే వర్ణించెనా? లేక యేమైనను మార్పుల నొనరించెనా? ఒనరించిన మార్పులు మూలకథకుఁ బోషకములుగా నున్నవా? లేక భంజకములుగా నున్నవా?" యను నంశములు ముందు చర్చింపవలయును. పిమ్మటఁ గావ్యమునందలి పాత్రములను విమర్శింపవలెను. తరువాత శృంగారాదిరసములను బరిశీలింపవలెను. రసపోషకములు గుణములును, రసభంజకములు దోషములును గాన యవి కావ్యమునం దెచ్చటెచ్చట నున్నవో పరిశీలింపవలెను. పిదపఁ గవితాపాకము, శైలి, వర్ణనములు, మొదలగు నంశములు గమనింపవలయును. ఈవిధముగా నొకకావ్యమునందలి గుణదోషములను బాగుగాఁ జర్చించి గుణదోషతారతమ్యమును బట్టియే కావ్య ముత్తమమో, మధ్యమమో, యధమమో నిర్ణయింపవలయును. ఈవిధముగా నొకకావ్యమును విమర్శింప యత్నించెదను.

ఆంధ్రభాషలో సుప్రసిద్ధమగు మనుచరిత్రమును బెక్కురు పండితులు విమర్శించిరి. కొందఱు దానికి నున్నతస్థానము నిచ్చిరి. కొందఱు దాని కధమస్థానము నొసంగిరి. నేను నామనుచరిత్రమునే నాబుద్ధికొలఁది విమర్శించి పైని జెప్పిన లక్షణములను నవకాశ మున్నంతవఱకు సమన్వయించెదను. ఈసందర్భమున నిదివఱకు మనుచరిత్రమును విమర్శించిన విమర్శకుల నామములను వారియభిప్రాయములను జేర్కొనవలసి యుండును. అట్లయినఁ గాని యెవరియభిప్రాయము లెట్టివో చదువరులకు స్పష్టముగాఁ దెలియవు. కావునఁ దమనామములను జేర్కొన్నంతమాత్రమున నది తమకుఁ దిరస్కారముగా భావింపవల దని విమర్శకులను బ్రార్థించెదను.

మనుచరిత్ర:—ఇది పెద్దనకవి విరచితము. ఇందలి కథాంశము మార్కండేయపురాణాంతర్గతము. అయినను నిది కేవలము మూలమునకుఁ బరివర్తనము కాదు. కథాంశమునందుఁ గాకున్నను, వర్ణనాదులం దిది స్వతంత్రగ్రంథ మననొప్పును. కథాంశమునందుఁ గూడఁ బెద్దన కొన్ని చిన్నమార్పులు

గావించెను. అవి మూలమునకుఁ బోషకములుగా నున్నవో భంజకములుగా నున్నవో పరిశీలింతము. అవి యేవనఁగా, 1. సిద్ధుఁడు కుతపకాలమున వచ్చె నని కాలనిరూపణము చేయుట. 2. వేఁట. 3. మనోరమవివాహము కొండ దండను గాక యిందీవరాక్షుని పురమున నొనర్చుట. 4. మనోరమ తనసఖుల దురవస్థ మాన్పుమని వివాహమునకు ముందుగానే స్వరోచిని గోరినట్లు మూలమున నుండఁగా నది వివాహానంతరమునఁ బతితోఁ గలియుసందర్భమునఁ జెప్పుట. ఇంకను జిన్నమార్పు లేవేని యుండవచ్చును. ఇట్టిమార్పులు కథను బోషించుటకే గ్రంథకర్త కావించియుండును. ఆయంశము ముందు చర్చింతము. ఇందు రామాయణాదికావ్యములందువలె వస్తువున నేకత్వము లేదు. అందుచే నాయికానాయకులు వీరే యని నిర్ణయింప వీలులేదు. అంత మాత్రమునఁ గథ రసహీనమైన దని చెప్పలేము. రఘువంశాదికావ్యములందు వస్తువున నేకత్వము లేనంతమాత్రమున నవి రసహీనము లయినవా? మఱియుఁ బెద్దన వేఱువేఱుగా నున్నకథాంశముల నొక్కగ్రంథముగఁ గూర్చి తనకవితాచాతుర్యమహిమచే నెడనెడను రస ముప్పతిలునట్లు వర్ణించి పండితతల్లజుల యుల్లములకు వచ్చునట్లు చేసినాఁ డని నాయభిప్రాయము.

మనుచరిత్రమందలి కథాంశములను జర్చించుచు "పెద్దన కుతపకాలానంతరమున మధ్యాహ్నమును వర్ణించి మూలకథకు సందర్భవిరహితమునుగాఁ జెప్పి పాడుచేసె నని కొందఱు వ్రాసిరి. అట్లు చేయలే" దని కొందఱు వ్రాసిరి. ఇటుఁ బండితులకు భిన్నాభిప్రాయములు కల్గినవి. వారు వారు తమ తమ యభిప్రాయములకుఁ గారణములను జూపిరి. అవి చదువరులకు విదితములయి యుండనోపును. ఈవిషయమున నాయభిప్రాయ మిది:—

"అతిథిసత్కారార్హ మగుకాలవిశేషమును దెల్పుటకై పెద్దనకవి మూలములో లేనికుతపకాలమును వర్ణించినాఁడు. కుతపకాలానంతరమున మధ్యాహ్నమును వర్ణించుట విరుద్ధముకాదా" యని యడుగవచ్చును. ఆమధ్యాహ్నవర్ణన మానాఁటిదే యైనచో విరుద్ధము కావచ్చును. కాని పెద్దనకవి యట్లు వక్కాణింపలేదు. అతఁడు, ప్రవరుఁడు హిమాలయమున దిరుగుట సిద్ధుఁడు వచ్చిననాఁడే యని కాని మఱునాఁడని కాని కంఠోక్తిగాఁ జెప్పలేదు. అయిన నాయంశము పూర్వాపరవర్ణనములవలన ద్యోతితము కాకపోలేదు. పెద్దన కుతపకాల మని వర్ణించుటచే నాఁటికి మధ్యాహ్న మతిక్రమించియే యుండె

ను. నాఁటికి మధ్యాహ్నము మరల రానేరదు కదా? కాన హిమాలయమునఁ బ్రవరుఁ డొనర్చిన మధ్యాహ్నవర్ణనము మఱునాఁటిదే కాని తొలినాఁటిది కాదు. అట్లయినఁ బెద్దనకవి మూలమునందువలె సిద్ధుఁడు మందిచ్చి వెళ్లెనని చెప్పక యతనిపాదములకుఁ బూసి వెళ్ళెనని చెప్పెను గదా! అదెం దెప్పుడుపూసెను? సిద్ధుఁడు వచ్చిననాఁడే యందుమా నైష్ఠికుఁడగుప్రవరుఁడు పాదప్రక్షాళనాదిక మొనర్పకుండ నెట్లుండఁగలఁడు? అట్లొనర్చిన పాదలేపము కరఁగి పోవునుగదా? కాన మఱునాఁడని చెప్పవలెను. మఱునాఁడయిన నెప్పుడు పూసియుండు ననియందు లేదు విను. సిద్ధుఁడు నైష్ఠికుఁడు కాన కుతపకాలమున వచ్చెను పిమ్మట మఱికొంచెము కాలము స్నానాదులవిషయమై పట్టును. తరువాత మఱికొంతసేపు భోజనమునకుఁ బట్టును. పిమ్మట వారు కూర్చుండి ప్రసంగమునకుఁ దొడఁగొనిరి. మొదట వారు పరస్పరోత్కర్షముల నుతించుకొనిరి. పిమ్మటఁ బ్రవరుఁడు దేశగిరితీర్థద్వీపపుణ్యాశ్రమసముద్రాదులను గుఱించి యడిగెను. వానిని సిద్ధుఁడు తనవాక్చాతుర్యముచే వర్ణించి చెప్పెను. మనుచరిత్రమందలి యచ్చటిఘట్టము చదివినచో వారు దీర్ఘప్రసంగము సలిపినట్లు తోఁచును గాని కొన్నిమాటలాడి విరమించినట్లు తోఁపదు. కావున వారది ప్రసంగించుచుండఁగనే సాయంకాలము కావచ్చును. నైష్ఠికు లగువారిరువురును గాలకృత్యములను దీర్చుకొని మరలఁ బ్రసంగింప మొదలిడవచ్చును. పరస్పరయోగ్యతలం దధికాదరమును గలసిద్ధుఁడును బ్రవరుఁడును తీర్థాదిమహిమలను జెప్పుటకును, వినుటకును, నత్యుత్సుకులై యుందురనుటకు సందియ ముండదు గదా? కావున వారలీప్రసంగముతో రాత్రి గూడఁ గొంతవఱకుఁ గడపియుండవచ్చును. ఈదీర్ఘప్రసంగములవలన మిక్కిలి పరిచితుఁడగు సిద్ధునిఁ బ్రవరుఁడు పాదలేప మడిగియుండును. మఱునాఁడు సిద్ధుఁడు వెడలునప్పుడు ప్రవరునిపాదములకు లేపమును బూసి వెడలవచ్చును. ఇట్లూహించుట కవకాశ మున్నదికదా? కవి ప్రవరునిఁ బరమనైష్ఠికునిగా వర్ణించెను. సిద్ధుఁడు కుతపకాలమున వచ్చినట్లు వర్ణించెను. హిమాలయమున ప్రవరునిచే మధ్యాహ్నవర్ణనము జేయించెను. ఈయంశము లాలోచింపఁగా సిద్ధుఁడు వచ్చిననాఁడు మరల మధ్యాహ్న మగుట యసంభవ మగుటచేతను, ప్రవరుఁడు కర్మవిముఖుఁ డగుట యసంభవ మగుటచేతను, సిద్ధుఁడు వచ్చిన మఱునాఁడే ప్రవరుఁడు కాల్యకృత్యములఁ దీర్చుకొని ముందును దనపాదములకుఁ

బూయించుకొని హిమాలయమున కరిఁగె నని చెప్పవచ్చును గదా? గ్రంథమునఁ జదువరు లూహించుకొనఁదగిన యంశములు పెక్కు లుండును గదా. మఱియు నుత్తరకథాసందర్భమును బరిశీలించినను బ్రవరుఁడు సిద్ధుఁడు వచ్చిన నాఁడే హిమాలయమున కరిఁగె నని చెప్ప వీలులేదు. ఏమనఁగాఁ గుతపకాలమున వచ్చిన సిద్ధున కతిథిసత్కారము సల్పి ప్రసంగించి పాదలేపమును బూయించుకొని ప్రవరుఁ డానాఁడే హిమాలయమునకు వెళ్లె నని యందుమేని యప్పటికే చాలకాల మతిక్రమించి యుండుటచే మిగిలిన స్వల్పకాలములోఁ బ్రవరుఁడు హిమాలయమందలి వింతలను జూచుటయును వరూథినిని జూచుటయును నామెతోఁ బ్రసంగించుటయును బ్రవరుఁ డామెను ధిక్కరించుటయును తరువాత నగ్నిప్రభావంబున నతఁ డిలు చేరుటయును బిమ్మట వరూథిని యతనిగుఱించి వనమంతయు వెదకి వేసారి తనగృహము చేరుటయుఁ, బ్రవరుని గుఱించి విలపించుటయు, నిన్నికృత్యములు జరుగ నవకాశములేదు. పెద్దనకవి యీకథాంశము లన్నియు ముగిసిన పిమ్మట సూర్యాస్తమయమును వర్ణించెను. ఈసూర్యాస్తమయవర్ణనము మఱునాఁటి దని చెప్పినప్పుడే యిన్నికథాంశములు జరుగుట కవకాశముండును గాని సిద్ధుఁడు వచ్చిననాఁటిదే యనిన నందుల కవకాశ మెక్కడ? ఈకారణములచేఁ గథయందుఁ బూర్వాపరవిరోధము లేదని నాయభిప్రాయము. కావున నతిథిసత్కారాహ్నసమయనిరూపణమునకై పెద్దనమూలములో లేని కుతపకాలమును వర్ణించి కథ కుత్కర్షమును గల్పించె నని నాకుఁ దోఁచుచున్నది.

రెండవమార్పు వేఁట:—మూలములో స్వరోచి మందరాద్రితటమున విహరించుచున్నసమయమున నార్తురా లగుమనోరమ వచ్చి వేఁడుటయును స్వరోచి రాక్షసునిఁ జంపి యామెను గాపాడినట్లును గలదు. ఆభాగమునఁ బెద్దనకవి మందరాద్రితటమున నున్నస్వరోచిని సమీపించి యాటవికులు మృగములబాధ విన్నవించి యతని కాఖేటోత్సాహము గల్గించినట్లును స్వరోచి దుష్టమృగసంహారము చేసి వేఁట ముగించుసమయమున నార్తురా లగుమనోరమ శరణుసొచ్చి నట్లును మార్చెను. పెద్దనకాలమునందు రాజులును సేనానులును దక్కఁగలవారును యుద్ధాదులం దాఱితేఱినవీరులు. వారికి వేఁటయం దధికాదరము గల్గుట సహజము. కృతిపతి యగుకృష్ణరాయఁడు వీరాధివీరుఁడు. ఇట్టివారల ప్రోత్సాహముచేఁ గథయందు వేఁటవృత్తాంతమును బెద్దన కల్పిం

చియుందురు. పురాణాంతర్గత మగుకథను తనకాలపువా రగువీరుల కుత్సాహజనకముగా మార్చి వ్రాయుట యెంతయును సమంజసము కదా? ఈమార్పువలనఁ గథానాయకుఁ డగుస్వరోచి బాహువీర్యము, ధైర్యము, ధనుర్విద్యాచాతుర్యము మొదలగు వీరగుణములు వెల్లడియగుచున్నవి. కాన నిది స్వరోచిపాత్రను బోషించుటయే కాక కథాంశమునకుఁ గూడఁ బోషక మై మనోహరమై యున్నది.

మూఁడవమార్పు:—విభావసీకళావతుల శాపవిముక్తికి సంబంధించినది. ఈయంశము మూలములో శాపవిముక్తుఁ డయిన యిందీవరాక్షుఁడు తన కూఁతు రగుమనోరమను స్వరోచి కీయఁ దలంచి యుండఁగా నప్పుడు మనోరమ తనచెలియలకు శాపవిముక్తి యైనఁ గాని తా నతనిని బెండ్లియాడి సౌఖ్యము లెట్లనుభవింతు నని పల్కెను. అది విని స్వరోచి యిందీవరాక్షుఁడు తన కిచ్చిన యాయుర్వేదబలంబున నామెచెలుల దుర్దశ తొలఁగింతు ననియె. మనోరమ స్వరోచిని బెండ్లాడ నిష్టపడెను. ఇందీవరాక్షుఁడు స్వరోచికి మనోరమ నిచ్చి వివాహము గావించి వెడలెను. అనంతరము మనోరమతో స్వరోచి వనమున కేఁగి విభావసీకళావతులకు శాపవిముక్తి గల్గించి వారినిఁగూడఁ బెండ్లియాడెను. ఇట్లున్నకథను పెద్దనకవి మనోరమ దనసఖీశాపవృత్తాంతమును వివాహమునకుఁ బూర్వమునఁ జెప్పక వివాహానంతరమున శయనాగారమునం దున్నపతిసన్నిధికిఁ దన్నుఁ బంపినప్పుడు చెప్పెను. మఱియు నిందీవరాక్షుఁడు తనకూఁతున కాకొండదండనే వివాహముచేసి తనపురికి వెడలినట్లు మూలములో నుండఁగా నీమనుచరిత్రమునందు శాపవిముక్తుఁ డగునిందీవరాక్షుఁడు తన వృత్తాంతము విని తన్ను మన్నింపవచ్చిన ప్రజలతోను స్వరోచితోను దననగరమున కరిగి తనకూఁతున కక్కడనే పెండ్లి చేసినట్లు మార్చెను. ఈమార్పులు రెండును మూలకథ కంటెఁ బ్రబంధకథ కెన్నోమడుంగుల యుత్కర్షమును గల్గించె నని నాయభిప్రాయము. అందు గంధర్వరాజయిన యిందీవరాక్షుఁడు నిరుపేదవలె నడవిలోఁ దనకూఁతునకు వివాహముచేసె ననుటకంటెఁ దననగరంబున మహావైభవముతో వివాహ మొనర్చె ననుట యెంతయు సమంజసమని సులభగ్రాహ్యంబు. ఇఁక రెండవయంశ మాలోచింతము.

ఇందీవరాక్షుఁడు తన కుపకారియగు స్వరోచి కాయుర్వేదవిద్య నొసంగి తనకూఁతు రగుమనోరమను బెండ్లియాడు మనెను. అప్పుడు మనోరమ

తండ్రితోఁ గాఁబోవుభర్త చెంత నుండఁగనే "నామన మ్మపకారి యగు నితని యం దనురక్త మైనను నాచెలులను శాపవిముక్తి యగునంతవఱకు నితనితో మనసిజసౌఖ్యములఁ బొందఁజాల" నని చెప్పినట్లు మార్కండేయమున నున్నది. కాని యిది యంతసరసముగా నున్నట్లు తోఁపదు. కాఁబోవుభర్త చెంత నుండఁగాఁ దనతండ్రితో నీరీతిగాఁ బల్కుటచే మనోరమ యాఁగతనము వెల్లడి యగుచున్నది. మఱియు నిది కేవలము కన్యాజనస్వభావమునకు విరుద్ధము. పతిచెంతఁ బెండ్లికూఁతు రంతప్రౌఢత్వము చూపెననుట యౌచిత్యమునకుఁ గూడ భంగము కల్గకమానదు. తండ్రితో మాటాడ నేమి యనఁ బతి చెంత నున్నపుడు కన్యక లందులకును మొనయలేరు. కన్యక సౌఖ్యము లనుభవింప లేనని తండ్రితోఁ జెప్పుట మఱియు నీచముగాఁ గానవచ్చుచున్నది. పెద్దన యీవిషయ మాలోచించియే మూలకథను మార్చి యేకాంతమున నున్నపుడు మనోరమచే భర్తకుఁ జెప్పించెను. నవోఢ యగుమనోరమ కప్పుడు మఱింత సిగ్గుగా నుండునేమో యని యందురేని యది సత్యము కావచ్చును. కనుకనే భర్త తన్నుఁ గౌఁగిలించుకొని బుజ్జగించి తరిచి తరిచి యడిగినను మాఱాడ నేరక స్త్రీస్వభావంబునఁ గన్నీరు విడుచుచుఁ బతిచే మఱిమఱి యడిగించుకొని తన కోర్కె చెప్పెను. ఎట్టినవోఢ యైనను నేకాంతమునఁ బతి తన్నంతగా వేడుకతో నడుగుచున్నపుడు తనకోర్కె చెప్పకపోదు. మఱియుఁ దనకోర్కె చెప్పకొన సమయమున కెదురుచూచు మనోరమ యప్పుడు సంకోచించునా? కావున నీమార్పు మిక్కిలి యుచితముగా నున్నట్లు నాకుఁ బొడకట్టుచున్నది.

బ్రహ్మశ్రీ కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రిగారు దుర్మతిసంవత్స రాంధ్రపరిషత్పత్రికలో దశమసంపుటమున నీవిషయమును విమర్శించుచు "వివాహమహోత్సవములందుఁ గులుకుచుండినప్పుడు మనోరమకుఁ జెలులు జ్ఞప్తికి రాక గర్భాధానపుగదిలో భర్తసన్నిధియం దున్నపుడా చెలులు జ్ఞప్తికివచ్చుట! కేళీభవనములోఁ గోర్కు లుప్పొంగులూరఁ దనపతి తన్నుఁ గౌఁగిలింప గమకించునప్పుడా చెలులదుఃఖములు స్మృతిపథమునకు వచ్చుట! సురతక్రీడకు మగవాఁడు వచ్చినపుడు దాని నదనుగాఁ జేసికొని తమయభీష్టములు దీర్పించుకొనఁ బ్రయత్నించువారు వెలయాండ్రు కాని పతివ్రతలు కారు, కావునఁ బెద్దన చేసినయీ మార్పు మిక్కిలి యనుచితముగా నున్న"దని యాక్షేపించినారు. కాని యీ యాక్షేపము సరిగా దని నాతలంపు. సమయము కనిపెట్టి పనులు నెఱవేర్పిం

చుకొనుట వెలయాండ్రకే కాక సర్వస్త్రీలకుఁ గూడ నైజమే. స్వరోచి ప్రభు
వు. అతఁ డాయుర్వేదమును బడసినవాఁడు, కాన తనచెలుల రోగములను బాప
సమర్థుఁ డని మనోరమ యెఱుఁగును. అట్టివాఁడు సంతుష్టచిత్తుఁడై యున్నస
మయ మెఱింగి తనకోర్కెను దెల్పి నెఱవేర్పించుకొనుట సమంజసముకదా?
సామాన్యముగా యౌవనవంతుఁ డగుపురుషునికి యువతీప్రథమసంగమము కం
టె నధికసంతోషసమయ ముండదుగదా? తాదృశసంతోషావస్థయం దున్న
పు డెట్టివాఁడును బ్రియురాలికోర్కెఁ దీర్పక మానఁగలఁడా? కార్యార్థులు
అట్టిసమయమునకు వేచియుండుట సహజముకదా? సంభోగావస్థకంటెఁ బురు
షునికి మఱిసంతోషావస్థలు లేవా యనియందు రేని యుండవచ్చును. ఏమైనను
నదిసంతోషావస్థ కా దనలేము కదా! తనతండ్రిశాపవిమోచన మైనపిమ్మట
స్వరోచితో సంభాషించుటకు మనోరమకప్పుడే సమయము లభించినది. ఏమన
గాఁ బతిసన్నిధిని దండ్రితో మాటాడ సిగ్గుపడియుండు నని యిదివఱకే చెప్పి
తిని. పిమ్మట నిందీవరాక్షుఁడు తనకూఁతుతోను స్వరోచితోను దననగరమున
కేగి వేఱొకసౌధంబున స్వరోచిని విడియించెను. అప్పుడు తనకోర్కెని స్వరో
చికిఁ దెలుపనవకాశము లేదుగదా? పిమ్మట వివాహ మారంభ మైనది. మంగ
ళస్నానము లప్పుడు గాని పెండ్లిపీఁటపైఁ గూర్చున్నప్పుడు గాని తలఁబ్రాలు
పోయుసమయమునఁ గాని హోమాదు లొనర్చునప్పుడు కాని మనోరమ కవ
కాశ మేది? మఱియెప్పుడు తనయభిమతమును బతికి విన్నవించుట! శయనా
గారమందు మాత్రమే యట్టిసమయము లభించినది. అప్పుడును సిగ్గువడియుఁ
గ్రమముగా స్వరోచి చేయునుపలాలనములవలన దిటవుదెచ్చుకొని పతికిఁ దన
యిష్టము నెఱింగించినది. ఇది యెంతయుఁ గన్యాస్వభావమున కనుకూలము
గా నున్నది. మారన సంస్కృతమున నున్నదున్నట్టుగా వర్ణించి మనోరమను
ఆఁగనుజేసెను. పిమ్మట రెండుశతాబ్దములతరువాతివాఁ డగుపెద్దన యుచితతం
మాలోచించి కథను మార్చి మనోరమను ద్రపాపతి యగుకన్యకనుగా వర్ణిం
చి యున్నాఁడు. వివాహభోగము లనుభవించినప్పుడు మనోరమకుఁ జెలుల
దుఃఖములు జ్ఞప్తికి రాలే దే మని శ్రీ బ్రహ్మయ్యశాస్త్రిగా రాక్షేపించినారు.
కాని యప్పుడు మాత్రము మనోరమకు మనోదుఃఖము లే దని యెట్లు చెప్పఁగ
లరు? మజ్జనములు మంచిగంధపుఁబూఁతలు తూర్యనాదములు వివాహవిధుల
గు తలఁబ్రాలు మొదలగునవియుఁ జేయుచున్నంతమాత్రమున నామెకు మన

మందు దుఃఖము లేదనఁగలమా ? దుఃఖము మనోగతము. ఇవి బాహ్యములు. బాహ్యవ్యాపారములనుబట్టి మనోవృత్తిని నిర్ణయింపలేము. ఆయుర్వేద మెఱింగిన స్వరోచిచేఁ దనయభిమతమును దీర్చుకొన నెంచియే మనోరమ వివాహమున కంగీకరించినది. వైవాహికవిధు లన్నియుఁ బతితో నెఱవేర్చినది. పతి తన్ను సమీపించినప్పుడు తనమనోదుఃఖ మెఱింగించినది. స్వరోచి యుత్తమనాయకుఁడును ధీరోదాత్తుఁడును గాన తనమనంబునఁ బొంగి పొరలు ననురాగంబు నరికట్టి తనవలె నత్యంతసంతుష్టురాలు కానియువతితోఁ గలియుట యనుచిత మని భావించి స్వరోచి యామెచెలియల రోగములు వాపి పిమ్మట సంతుష్ట యగుమనోరమతో సుఖించె. ఇట్లు చెప్పుటవలన మనోరమ స్వరోచులపాత్రముల కెంతయో యుత్కర్షము గల్గుచుండ శ్రీ బ్రహ్మయ్యశాస్త్రిగారు పైవిధమున నెట్లు వ్రాసిరో తెలియకున్నది. మఱియు శ్రీ శాస్త్రిగా రెంతయు బాగుగా నున్నదని పొగడిన మారనగ్రంథమందుఁగూడ మనోరమ వివాహము సఖీశాపవిముక్తికిఁ బూర్వమందే యయ్యెను. పెద్దనవలె వైవాహికవిధులను మారన వర్ణింపకపోయినను వివాహము వర్ణించెను గాన తద్విధులును వర్ణింపఁబడినట్లె యగునుగదా ? మూలగ్రంథమందలి మనోరమ సఖులకు శాపవిముక్తి కాకుండ నెట్లు వివాహభోగము లనుభవింపఁగల్గెను ? కావున మనుచరిత్రయందు శాస్త్రిగారు చూపినదోషము మూలగ్రంథమునఁ గూడ లేకపోలేదు. అందువలన నెట్లాలోచించినను పెద్దన చేసిన మార్పు సముచితమని తేలుచున్నది.

శ్రీ శాస్త్రిగారు మనుచరిత్రకథకుఁ గలి యనుగంధర్వునికథ సరిగా నతుకలే దనిరి. మూలములో గంధర్వునిపేరు చెప్పఁగా నిందాతనిపే రేల చెప్పలేదని వారి యాక్షేపణము. కాని యిందువలన గంధర్వకథ యతుకకపోవునా ? చదువరులు సులభముగాఁ గథను దెలిసికొనుటకుఁ గదా గ్రంథములందు నామవ్యవహారము. మఱియు నేకజాతివారు పెక్కు రున్నప్పుడు నామములవలన నెవ్వ రేది చేసినదియుఁ దెలిసికొన వీలగును. పెద్దనార్యుఁడు "ఏగంధర్వుఁ" డను పద్యముచేఁ బూర్వ మేగంధర్వుఁడు వరూథినిని మోహించి యామెచేఁ దిరస్కృతుఁ డయ్యెనో యాగంధర్వకుమారుఁ డని యెత్తికొనుటచే గంధర్వుని వృత్తాంత మంతయు ద్యోతిత మగుచునే యుండెను. మూలగ్రంథములో "చేడియ విరహాతుర యై తిరుగుచుండఁ దొల్లి యక్కామినిం

గామించి దానిచే నిరాకృతుం డైనవాఁడు కలి యనునొక్కగంధర్వుం డ"ని చెప్పఁబడియె. అవృత్తము "ఏగంధర్వుఁ" డను పద్యమందలి యచ్ఛబ్దశబ్ద ములచే స్పష్ట మగుచునే యుండెను. ఆగంధర్వునిపేరు మాత్రము చెప్పలేదు. అంతమాత్రమున గంధర్వుని కథ మూలకథ కతుకకపోవుట యెట్లు? ఆగంధ ర్వుని చరిత్ర మైనను దృతీయాశ్వాసములోఁ గడపటిభాగమునఁ గొన్నిపద్య ములందు మాత్రమే కలదు. అందు గంధర్వుఁడు, వియచ్చరుఁడు, ఖేచరుఁడు, మొదలగు పదములను వాడి పెద్దన కలిపేరు చెప్పుట మానివైచెను. అది యంత ప్రధానాంశము కాదని మానివేయవచ్చును. అంతమాత్రమునఁ గథ కొకలోపము కల్గునా?

మనుచరిత్రకథ నీతిదాయకమా! లేక దుర్నీతిదాయకమా! ఈవిష యమున విమర్శకుల యభిప్రాయములను దెలిపి పిమ్మట నాయభిప్రాయమును దెలిపెదను. విమర్శకాగ్రగణ్యు లగు శ్రీబ్రహ్మయశాస్త్రిగారీవిషయము నెత్తి కొని యిట్లు వ్రాసిరి. వారివిమర్శనమందలి సారాంశము.

"పెద్దన జారత్వము సర్వవిధముల నుచితమే యని సాధింపఁ బ్రయ త్నించినాఁడు. ఇది పెద్దన పెద్దతప్పు. "వెలిపెట్టిరే బాడబు" లనుపద్యమునఁ దనయాశయములను వెల్లడించెను. అంకుతనమును సాధించుటకై పురాణము లనుండి యుదాహరణములను దండోపతండములుగాఁ దీసికొని వచ్చినవారికిఁ బెద్దన మార్గదర్శి. దుర్నీతివిషయమున నీగ్రంథము తారాశశాంకవిజయము కంటెను నీచగ్రంథము. నీతివిషయమునఁ బెద్దనకంటె వేంకటపతియే మేలు. అతండు తారను "ఒంటిగవచ్చెఁ జంద్రుఁ" డను పద్యమున "తుంటరిగుబ్బలాఁ డి" యనియు, "విగలోరువివేకపాకమై" యనియు నిందించినాఁడు. పెద్దన యామాత్రపు నీతులనైనను దెల్పలేదు. కావున మనుచరిత్రకథ సర్వవిధముల దుర్నీతి దాయకము".

పైవిధమున శ్రీబ్రహ్మయశాస్త్రిగారు గాక సామాన్యులు వ్రాసిన నా కంతవిచారము లేకపోవును. కాని సంస్కృతాంధ్రములఁ బ్రామాణికు లగు శ్రీశాస్త్రిగా రిట్లువ్రాయుట మిగుల విచారహేతు వయ్యెను. మిడిమిడిజ్ఞాన ము గల నవనాగరకుల యుపదేశములు విని ప్రభుత్వమువారు విదేశీయుల బాధలవలన నశింపఁగా మిగిలిన యాంధ్రసారస్వతమునకుఁ బ్రధానము లగు ప్రబంధములు శృంగారరసభూయిష్ఠము లని కొన్నింటిని నశింపఁజేయ నుద్య

మించు నిక్కాలమున వారిట్లు వ్రాయుట మిక్కిలి ప్రమాదకర మని నాతలంపు. అది యట్లుండనిండు. మనుచరిత్రకథ తారాశశాంకకథవంటి దెన్నఁటికిని గానేరదు. మఱియు మనుచరిత్రకథయం దెచ్చటను ఆంకులతనము లేదనియే నాయభిప్రాయము. ఆంకులతనము, జారత్వము, మొదలగు శబ్దములను, దనభర్తను విడిచి వేఱొకపురుషునితో నొకస్త్రీ సంగమించినపుడును, లేక తనభార్యను విడిచి పురుషుఁడు వేఱొకనిభార్యతోఁ గూడినపుడును, మాత్రమే వాడుచున్నాము. అంతియే కాని యొకవేశ్య యొకపురుషునితోఁ గూడిన ఆకనిపించుకొనునా? తారాశశాంకవిజయమున నిట్లు కాదే? అక్కడఁ దార చంద్రునియందు మోహము గల్గి భర్త దూరదేశగతుఁ డగుటకు సంతసించి తప్పి చరించినది. అది వాస్తవముగాఁ ఆంకగుడు. దుర్నీతి కావచ్చును. కాని మనుచరిత్రమునం దట్టిదేది? తారతో వరూథిని బోల్తమా? తార మగవాలు. వరూథిని యట్టిదికాదు. తక్కిన మనోరమాదులకును దారకును బోలికయే లేదు. మఱియె ట్లీకథ దుర్నీతిదాయక మయ్యెను? వరూథిని ప్రవరుని మోహించి మోహింపఁజేయుట దుర్నీతిదాయకము కాదా యందురేని కాదు. వరూథిని యచ్చర. దానికిఁ బరమసుందరుఁ డగు ప్రవరునియందు వలపుగల్గినది. ఏకపత్నీవ్రతస్థుఁడును నైష్ఠికుఁడును నగు ప్రవరునికి వలపు జనింపలేదు. తనయందు వలపుజనింపలే దని తెలిసికొని వరూథిని యతనిమనము త్రిప్పుటకై పురాణగాథల నుదాహరించినది; యెన్నియో యుక్తులు చెప్పినది; తనమాటల చమత్కారము చూపినది. ప్రవరుఁ డామెకుఁ దగినసమాధానము లిచ్చియున్నాఁడు. ఇఁకఁ దనసరసాలాపములు పనికిరా వని బలిమిని గౌఁగిలించి వానిని మోహింపఁజేయఁజూచినది. కాని మహాధీరుఁ డగు ప్రవరుఁడు కొంచెమేనియుఁ జలింపక పైఁబడినయువతిని ద్రోసివైచి తననిర్మలప్రవర్తనమును గాపాడికొనియె. వరూథినీప్రవరులకు జరిగినచర్య యిదియే. ఇందు నీతిబాహ్యమైనదేది? ఇందు ఆంకులతన మేమున్నది? వేశ్యయగువరూథిని యొకపురుషు నభిలషించుట తప్పగునా? పురుషాభిలాషము గలవేశ్యచే నట్టిమాటలనే పల్కింపవలయును గాని పరమపతివ్రత పల్కఁదగిన మాటలను బల్కించుట యర్హ మగునా? ఒకవేళఁ బెద్దన ప్రవరుఁడు వరూథినిమాయలోఁ బడినట్లు వర్ణించి యతనిసత్ప్రవర్తనమునకుఁ గళంకమును గల్పించినచో నది తప్పయినఁ గావచ్చును. అప్పు డొకవేళ దుర్నీతియైనఁ గావచ్చును. కాని మనుచరిత్రకథ

యట్లు ప్రవర్తిల్ల లేదే? తారాశశాంకకథవలె నిది మ ఱెట్లు దుర్నీతిదాయక మయ్యెను? లేక వరూథినీమాయాప్రవరులచరిత్రమువలన నట్టిదుర్నీతి వెలువడుచున్న దందురా? అదియు ను సరి కాదు. వరూథినీమాయాప్రవరులకును దారాశశాంకులకును బోలికయే లేదు. తార మగనాలగుటచే నామె చంద్రునిఁ గవగూడుట అఁ కనిపించుకొనును. ఇట వరూథిని వేశ్య. కాముకి, కలి యొకకాముకుఁడు. ఎట్లయిన నేమి? వారికి సంగమము గల్గినది. వారలు కేవలము దృఢానురాగము గలదంపతులవలెనే ప్రవర్తించిరి. కాని యిచ్చకేనియు విపరీతవర్తనలు కాలేదు. ఇటఁ గలి చేసినపని మంచిదా? చెడ్డదా? యనునంశము వేఱొకచో విమర్శించెదను. ఆలోచింప వీరల చరిత్రమువలన లోకమునకు దుర్నీతి పొడమలే దని స్పష్టముగాఁ జెప్పఁగలము. దుర్నీతిదాయకములగుపురాణగాథలను బెద్దన యుదాహరించె నన్నయపవాద మతనిపై మోపిరి. ఆలోచింప నాపురాణగాథలలో మాత్రము దుర్నీతి యెచ్చట నున్నది? సత్యవతీపరాశరులకును, మేనకావిశ్వామిత్రులకును, అప్సరోహూండకర్ణులకును గలసంబంధము తారాశశాంకుల సంబంధమువలె నీతిబాహ్యము కాదు. అట్లయిన స్త్రీపురుషసంబంధమే నీతిబాహ్యమనవలసియుండును. ఇఁక నహల్యాసంక్రందనులవర్తనము నీతిబాహ్యము కావచ్చును. కాని యది గూడఁ దారాశశాంకులచరిత్రమువంటిది కాలేదు. దుర్నీతినాచరించినందుల కహల్యాసంక్రందనులు శాపహతులై దుష్ఫల మనుభవించిరి. కావున నది దుర్నీతిపరులు దుష్ఫల మనుభవింతురు, కాన యట్లు చరింపఁగూడ దని లోకమునకు నీతినే బోధించుచున్నది. తారాశశాంకులచరిత్ర మట్లు కాలేదు. అందుచే నది దుర్నీతిదాయకమే?

ఇట్లుండ నింకఁ బెద్దన్నగారిపెద్దతప్పేమో తెలియకున్నది.

త్రిలింగరంగము.

—♦ కాశీభట్ట కృష్ణరాయశాస్త్రిగారు. ♦—

నేను నాస్వగ్రామ మగుసాలూరికిఁ బోయి యటనుండి రెండుమైళ్ళదూ
రమునఁ గల కొట్టక్కి యనుగ్రామమునకుఁ బ్రయాణము సేసినతఱి మార్గమధ్య
స్థనదివలన నడ్డంకిగలిగి నాపెట్టె యానీటఁ బడినది. దానిచే నందలికొన్ని కా
తములు తడిసి యేతద్విషయ (త్రిలింగరంగ) సంగృహీతప్రమాణములు నశిం
చినవి. అయినను క్లుప్తముగ వ్రాయుదును.

ఆంధ్ర భాష— ఐతరేయమున నాంధ్రశబ్దమున్నది. నీచజాతిసాహచర్య
మున నున్నదగుట నీచులే యనికొంద ఱాంధ్రుల నిర్వచించిరి. దానికిఁ దగిన
ప్రత్యుత్తర మాంధ్రపురాణకర్త లిచ్చియుండిరి. భాషావిషయ మిటఁ బ్రస్తకవ
గుట నదియు యవలంబింతును. ఆంధ్రము త్రిలింగపర్యాయమా? అగుచో
బూర్వమునుండియుఁ ద్రిలింగము ప్రయోగింపఁబడుచుండెనా ? అని సంశయి
తుము. 'త్రిలింగము' మధ్యకాలమునఁ బ్రయుక్త మయ్యెను. ఆంధ్రము పూ
ర్వమునుండియు నున్నది. ఈరెండుపదములును సంస్కృతపదములే. కావున
సంశయము. 'త్రిలింగ' పదము 'తెలుఁగు' పదమునకు సంస్కృతము. ఇట్ల
న్నింటిని సంస్కృతీకరింప నిజము నీట మునుంగును. 'ఆంధ్రము' సంస్కృత
దము. కావున సంస్కృతవాఙ్మయమున 'తెలుఁగు' పదమును వెదుకఁజనదు
అయినను వేదస్థ మగు నాంధ్రపదమును దదర్థమును విమర్శింతము. ఆంధ్రులు
ఱు, తెలుఁగువారు వేఱు, కాలక్రమమునఁ గలిసిపోయిరి. ఆంధ్రము తెలుఁగు
నకుఁ బర్యాయము పూర్వమునుండియుఁ గాదనియు వాదము గలదు. సంఘ
చరిత్ర విషయ మిం దప్రకృతమగుట విరమింతును. కాని ఆంధ్ర—త్రిలింగము
యన్యోన్యబాంధవ్యము శాబ్దముగ నైన విచారింపవలయును. ఆంధ్రశబ్దము
సోత్పత్తికముగ విచారింతమన్నఁ జెల్లదు. 'అంధ్, ధాతువు' రక్ ధాతువున
గలియ నాంధ్రమయ్యె నని యిట్టిసందర్భమున నుపయోగింపరాదు. ధాతువా
ద మీపదమునకే కాదు సర్వపదములకు నెట్లో పట్టును. మఱియు వైదిక ప్ర
యోగముల సాంప్రదాయముల ననుసరించి యర్థము చేసికొనఁదగును. కావు
నాంధ్రశబ్దము వేదసంప్రదాయానుసారముగ నర్థము చేయవలయును. అందు
బ్రాహ్మణమునఁ గలవానికిఁ గొంచెము ప్రామాణ్యము తగ్గును. మంత్ర బ్రాహ్మ

ములు వేదనామమున నున్నను జారిత్రకులకుఁ దగినంతబలము బ్రాహ్మణమున
లేదు. అయినను ద్యాజ్యముగాదు.

వేదము—ఆంధ్రము—"తస్యహ విశ్వామిత్రస్యైకశతం పుత్రా ఆసుః,
పంచాశత్ ఏవ జ్యాయాంసో మధుచ్ఛందసః, పంచాశత్ కనీయాంసః, తద్
యే జ్యాయాంసో న తే కుశలం మేనిరే. తాననువ్యాజహారాన్ తాన్ వః ప్ర
జాభక్షీష్టేతి తఏతేంధ్రాః పుండ్రాః శబరాః, పుళిందా, మూతిబాః ఇత్యుదం
త్యా బహవో భవంతి వైశ్వామిత్రా దస్యూనాం భూయిష్ఠాః" అనియున్నది. ఇది
చాలఁ బ్రాచీనమయిన గ్రంథ మనుటకు సంశయములేదు. ప్రాచీనగ్రంథ మగు
దీనియందును నాంధ్రప్రశంస యితిహాసరూపమున నుంట నంతకుఁ బ్రాచీనులని
యే చెప్పవచ్చును. ఈబ్రాహ్మణమునఁ గల "ఆంధ్ర" పదమునకుఁ బ్రాచీనతయే
ప్రధానము గాని యన్యముగాదు. ఆంధ్రులు ప్రాచీను లని సిద్ధమగును. పిమ్మట
దస్యుత్వ మాలోచింతము. ఈయితిహాస మే సందర్భములోనిది? వరుణప్రీతికై
నరబలినీయ శునశ్శేఫునిఁ దెచ్చుట మొదలుగాఁ గలకథలోనిది. విశ్వామిత్రుని
పెద్దకొడుకులు 'దేవరాతు'నిఁ దమసోదరునిగ సమ్మతింపమిఁ బిత్రభిశప్తు లయి
యాంధ్రు లయి రని యున్నది. ఇంతమాత్రమున నాంధ్రు లనార్యు లనుట పొసఁ
గదు. యజ్ఞకర్మ కనర్హు లయినవా రని యన్న నందురుగాక. దస్యులలోఁ జేరిపో
యి రనియందు రేని సమ్మతింతుము గాక! కాని యాంధ్రులు దస్యు లనుట తప్పు.
దీనివిషయము 'భారతి' లోఁ బ్రకటిత మగుచున్నది. నా కది యప్రకృతము.
ఆంధ్ర శబ్దమున కున్నంతప్రాచీనత 'త్రిలింగ'శబ్దమునకుఁ గానరామి నాంధ్రత్రిలిం
గములఁ జర్చింపవలసివచ్చెను. ఈచర్చకుఁ బూర్వము నాయభిప్రాయమును సూ
చింతును. అనాసు లగుదస్యులలో నాంధ్రులను జేర్చిన నంతలాభ మేమి? దస్యులు
నార్యులు నొక్కజాతివారే, యుత్తరధ్రువప్రదేశమున నుండినవారే. తరువాత భి
న్నాభిప్రాయులైరి. 'అనాసు, లనఁ జప్పిడిముక్కువా' రనియర్థముచేయుటలోఁ బ్ర
మాణము ప్రత్యక్షము. కావున జాతిపరముగ నర్థముచేసిరి. కాని సాయనాచా
ర్యులవారియర్థము సమ్మతమా? అనాసులనఁగా నోరులేనివా రఁట. మాటలాడ
నేరనివా రఁట. ఈయర్థమున కాధార మేమి? ఆసమున నాసన మనియు ననాసు
లన ననాసనులనియు నేనర్థముసేయుదును. నాయర్థమున కాధార మేమి? కర్మ
నుండి (యజ్ఞాదులనుండి) తొలఁగింపఁబడి యుంట యజ్ఞసమయమున నాసీను
లగుటకు వీరికిఁ దావులేదు. నిష్కాసితులును శప్తులు నైరి. అనగ్నులు ననింద్రు

లు నైరి. అట్లగుటచేః బుద్ధిలేనివా రనువర్థము వచ్చునట్లు 'అనాసు' లని వర్ణింపఁబడిరి. కాని నోరులేనివారు ముక్కులేనివారు కారు. మొదట నాంధ్రులను వర్ణించుటలోను గొంతయాధిక్యత గలదు. అది యట్లుండనిండు. యజ్ఞాములఁ దిరస్కరించి ప్రత్యేకముగ నాంధ్రులు దేవవాఙ్మయమును సృజించిరి. అవియే యుపనిషత్తులు. ఉపనిషన్మతమంతయు నాంధ్రులదియే బ్రాహ్మణములను ఖండించుటకు నుపనిషత్తులు పుట్టినవి. కావుననే నైతరేయబ్రాహ్మణమునకైతరేయోపనిషత్తును కౌషీతకిబ్రాహ్మణమునకు కౌషీతక్యుపనిషత్తును తైత్తిరీయబ్రాహ్మణమునకు తైత్తిరీయోపనిషత్తును వ్రాసిరి. మఱియు నివి యన్నియు నారణ్యకములలోనివి గూడ నగును. యతికిఁ బ్రతి యనునట్లు వేదములకు బ్రాహ్మణము లుండుట నరసి వేదముల కుపనిషత్తులను సృజించిరి. బ్రాహ్మణములలో ద్రవ్యప్రధానయజ్ఞములు వర్ణితములు కాఁగ నుపనిషత్తులలో భావప్రధానయజ్ఞములు వర్ణితము లయినవి. ఉపనిషత్తులలో సాధారణముగ నగ్నిదేవతాకకర్మముల నాత్మపరముగ నన్వయము చేసి బ్రాహ్మణులు క్షత్రియుల దగ్గఱ జ్ఞానమును సంపాదించినట్లును వర్ణింపఁబడియున్నది. వేయేల ? కర్మాధిపతి యగునింద్రుఁడును జ్ఞానము సంపాదించుటకు వచ్చినట్లున్నది. ఈవాఙ్మయమును బరిశీలింప క్షత్రియప్రాబల్యము స్పష్టమగును దీనివలన నుపనిషన్మతము బ్రాహ్మణప్రతిఘటకమై క్షత్రియసృష్టమై యున్నట్లు తెలియుదుము. ఇఁక నాక్షత్రియులు వైశ్వామిత్రు లని యనుటకు సంశయింప నక్కఱ లేదు. వృత్తిమాత్ర క్షత్రియులై బ్రాహ్మణులునైరి. మనప్రాచీనగ్రంథము లీవిషయమును దృఢముగఁ జెప్పును. "యస్య బ్రహ్మచ క్షత్రంచ ఉభే భవతః ఓదనః" కఠము సెప్పు నెఱుఁగుదుము. బ్రహ్మక్షత్రముల యభిప్రాయభేదము లచిరకాలము నైక్యమై సుఖమే కూర్చినది. ఆయైక్యతయే జాత్యైక్యతయు నగును. కాని వారాంధ్రులే యననేల? అని సంశయింతురేని వేఱొకవ్యాసమునఁ జర్చింపవలసి వచ్చు నని విన్నవింతును. కపాలశాస్త్రము, భాషాశాస్త్రము, సంఘశాస్త్రము మున్నగు శాస్త్రము లాంధ్రార్యైక్యతఁ జాటుచుండుటయే చాలును. చాల దన్న నిది తావుగాదు. జాతివిషయ మెట్లున్నను భాషావిషయ మేమందురు? సంస్కృతము పూర్వభాష యని నాయభిప్రాయము. ఆంధ్రాదిభాషలయొక్క సంస్కారరూపమే సంస్కృతభాష యయ్యెను. సంస్కృతము గ్రాంథికభాష, యాంధ్రము వ్యావహారికభాషగ నుండెను. భాషాశాసకులు సంస్కరించి ప్రయోగించిరి. అట్లు

వాక్రుచ్చిరి. సంస్కృతమునకు భాషానామము లేదు. ఇప్పటికి నుత్తరదేశమున 'భాషాటీక' యని వాడుదురు. భాష యనఁ దమస్వస్థానభాష యని యభిప్రాయము. ఇదంద్రుఁ డింద్రుఁ డయినట్లు వేదమే చెప్పుచుండ సంస్కారవిషయమున సంశయింపనేల ? వేదకాలమునాఁటికే సంస్కారము ప్రారంభమయి క్రమముగ లౌకికమున నశోధికముగ సంస్కృతమయ్యెను. సంస్కృత మందఱిసొమ్ము. కావున గౌరవమునొందు. ఇప్పటికి నాంధ్రులలోఁ బైతృకకర్మముల సందర్భమున నాంధ్రభాష భాషింపరాదనియు నుద్గ్రంథముల నాంధ్రీకరింపరాదనియు ననునాచారము గలదు. ఈయాచారముననే యాంధ్రుల కాంధ్రభాషలో నుద్గ్రంథములు లేకపోవలసి వచ్చెను. శాశ్వతకార్యములను సంస్కృతభాషలోఁ జేసిరి. శాతవాహనాదు లాంధ్రులయ్యు శాసనాదుల సంస్కృతమున రచింపించిరి. అయిన నానాఁటికి సంస్కారాభిలాష హెచ్చియేయున్నది. కావున నాఁటి భాషలోఁ గొంతస్వాతంత్ర్య మున్నది. అట్లగుచో నాంధ్రు లుపనిషత్తులు సంస్కృతమునఁ జెప్పిరా యని ప్రశ్నింప నక్కఱ లేదు. కాని సంస్కృతమునకు నాంధ్రభాషకుఁ గలయన్యోన్యసాజాత్యవిషయమున సంశయింతము.

ఆంధ్రము-సంస్కృతము:—ఆంధ్రమునఁ జాలభాగము సంస్కృతమేయైన నాగీర్వాణభాషతో సంబంధము గల దని నిర్ణయింపఁబడిన యితరభాషలతో దగ్గఱచుట్టఱికము గలదియై యాంధ్రభాష యున్నది. ఈసందర్భమునఁ దత్సమ, తద్భవముల విడిచి కేవల దేశ్యము లగువానిని జర్చింతము. కేవల శబ్దతత్త్వము నాధారముగ మాటలాడిన హాస్యతాపాదక మగు నని యెఱింగియును దుర్బలముగ నర్థవాదభంగి నైన నుచ్చరింపవచ్చు నని యెంచితిని. పాశ్చాత్యదేశభాషావిషయమున నైక్యత నరయుదము. పెక్కుమంది యీవిషయమును నాంధ్రులకుఁ దెలియఁజేసిరి. కావునఁ గొంచెముగ నాంగ్లభాషాపదముల యన్యోన్యమైత్రిఁ బ్రదర్శింతును.

ఆంగ్లము	ఆంధ్రము	విశేషాంశము
One	ఒండు,	ఒకండు
Birth	పుట్టు	పురుడు
Put	పెట్టు	
Dig	త్రవ్వు	దిగు
Die	డయ్యు	

ఆంగ్లము.	ఆంధ్రము.
Drink	త్రాఁగు
Creep	ప్రాఁకు

ఇత్యాదిపదసముదాయము గనఁగొన్నను పాశ్చాత్యసంబంధ మున్నట్లు తేలఁగలదు. మఱియు Bear, బరువు మోయు, గ్రీకులోని 'ఫెరొ, గాథిక్కు లోనిబైర (Baira) సమధ్వనితములుగ నుండుటఁ బాశ్చాత్యభాషాసాజాత్య మున్న దని యేర్పడుచున్నది. దీనిం గూర్చి యనేకు లిప్పటివారు వివరించియున్నారు. ఇఁకఁ బ్రాచ్యభాషాసాజాత్య మరయుదము. ప్రాకృతభాషలలో ఎ, ఒ, లు న్నట్లు తెలుఁగునఁ గూడఁగలవు. ప్రాకృతభాషలలోఁ గొన్నింటికి ద్వివచనములు లేనియట్లు తెలుఁగున లేవు.

మఱియుఁ బదసామ్యమును నరయుదము.

సంస్కృతము	జందు	పాలీ	గాథాది	తెలుఁగు
వృక్షమ్	వరేషమ్			మ్రాఁకు
శ్రేష్ఠిన్		సెట్ఠి		సెట్టి
		కథికా		కిమకు
స్త్రీ			ఇస్త్రీ	ఇంతి
ఉష్ట్రమ్		ఒత్థ		ఒంటె
శాస్త్రమ్		సత్త		చదువు

ఇత్యాదిసామ్య మరయ నాంధ్రసంబంధము తెలియును. పైఁజూపిన పథకములవలనఁ దెలియునది యేమనఁగ నాంధ్రభాష యార్యభాషలలోఁ జేరినది యని తెలియుటయే. ఇఁక నాంధ్రభాషాసాంప్రదాయములు గూడ నార్యభాషలలోఁ గల వనియుఁ దెలియ నాంధ్రభాష యార్యభాషాభాగమునఁ జేరినది యని యనవలయును. గాథామాగధ్యాదులలోఁ గలయట్లు ప్రత్యయలోపము శ, స, వ, మ, ర, లాది విపర్యయమును గలదు. భాషలోను బ్రజలలోను నార్యాచారములు గానరాఁగ నాంధ్ర మార్యము గాదనుట యుచితముగాదు.

అది యట్లుండనిండు, సంఘమునకుఁ బ్రధాన మగునపలుకుల నరయుదము 'అమ్మ' స్వాభావిక పదము తల్లి, పదము, తాయి నుండిరాలేదు. ప్రాకృతభాషలఁ గొన్నింట 'అలంకార' లంకార, పదములఁ బూర్వవర్ణము లోపించినట్టు 'మాతృ' శబ్దము, మాతర, గ మాఆ, మా, పోయి 'తర' కు, గౌరవార్థకముగ "లు" తరలు, తల్లు, స్త్రీత్వమునకై "తల్లి" యని యయ్యెనో కాక

'తొలియాలు' పదమే 'తల్లి' గ మాఱెనో (తొయ్యలి, రూపమును స్త్రీపరమునఁ గన్పట్టుచున్నది.) కాక "ఆంధ్రి, లోని 'ఆం' పోయి "ధ్రి" తిరి, తివి, తలి, తల్లి, గ మాఱెనో కాని తాయిరుండి కాదు. అమ్మ మొదటిది తల్లి తరువాతిది యగుటఁ దల్లి పదమున నిట్టిజాతివాచకమున కన్వయము చేయుటయే బాగు. ఆంధ్రులకు "అమ్మ" వంటిది "తల్లి" కాదు. వెంకమ్మ, చోడమ్మ, గంగమ్మ, పోలమ్మ, ఎల్లమ్మ, యిత్యాదుల 'అమ్మ' యనియేయున్నది. తల్లియనిలేదు. 'తండ్రి' యను పదముగూడ నట్లే 'తనమూంధ్రుఁకు' అనునర్థమున "తంద్ర" యయి మైత్రిని 'తండ్రి' గ మాఱి యుండును. కూడు "క్షుత్" నుండి వచ్చినది. "అహమ్, ఏమ్, ఏన్, న్యాన్, గ మాఱి "నేను, ఏను, రూపము లేర్పడినవి.

ఇట్లే సంస్కృతముతోడి సంబంధము ప్రధానపదములఁ గలదు.

తెలుఁగు	సంస్కృతము	విశేషము
నేను,	అహం	నా, నః,
నీవు	త్వం	,,
వాఁడు	వత్,	మతుబర్థమునను పయుక్త (పుట్టమువాఁడు) మగును.
అది	తద్	అదస్,
ఇది	ఇదమ్,	ఏతద్,
ఏమి	కిమ్,	
లేదు	నాస్తి	

ఇత్యాది పదములఁ జూడ సంబంధము తెలియును. గాథాభాషలో సాధారణముగ "ఉ" చేర్పఁబడియుండును. క్రమువరు, నరవరు, హితకరు, ఇత్యాదిపదములు "ప్రాకృతభాషోత్పత్తి" వ్యాసమునఁ గలవు. అట్టిసాంప్రదాయము వేదమునకుఁ గూడ నటనటఁ గలదు. అట్లే యాంధ్రసాంప్రదాయము నై యున్నది. కావున నాంధ్రభాషతో వైదికభాష సంబంధించి యున్నదియో లేదో విచారించి సిద్ధాంతమునకు వత్తము.

ఆంధ్రము-వేదము:—వేదభాషలో "ళ" కారము గలదు. ఆంధ్రమునఁ గలదు. వేదమున నానునాసిక్యప్రాచుర్యము గలదు. ఆంధ్రమునను గలదు. వేదమున విభక్తిపై విభక్తి వచ్చుట గలదు. ప్రత్యయలోపమును గలదు. ఆంధ్రమునఁ గలదు. మఱికొన్ని సామ్యములునుగలవు. పదసామ్యము సరయుదము.

వైదికము.		తెలుఁగు.	వివరణము.
మోకీ	= రాత్రి	మాఁగు	నలుపెక్కు
బుందః	= బాణము	బంటు, బండ, పూఁచ, పుల్ల	అర్థవిపర్యయమునరావచ్చును
బేకురా	= వాక్కు	వాఁగు, వాగరు	అర్థభేదము
అగ్రుః	= నది	ఏఱు	
ఉపలః	= ఆకాశం	ఉప్పరము	ప్రాచీనభాష
ఇందుః	= యజ్ఞము	విందు	అర్థభేదము
చష్టి	= పశ్యతికర్మా	చూచు	వ్యత్యయము
మహ	= పూజాయాం	మగ	
ఛయః	= ఇల్లు	చదురు	అర్థభేదము
దివి, జివి	= ప్రీణనాయాం	తీపి, చవి	
రణ	= మనోహారే	రాణ	

ఇ ట్లెన్నియో వైదికపదములసాజాత్య మాంధ్రమునఁ గలదు. వేదధాతువులనుండి యెన్నియో పదము లాంధ్రమునకు వచ్చి యున్నవి. జోక్= పోఁగ, సాఁగు, చివుకు, అనుపదములు పుట్టఁగలవు. వృజి వర్జనే, అనుధాతువునుండియే వేయు, వైచు, పదములు పుట్టినవి. హర్య-గతికాంత్యోః, అను దానినుండి "అరుగు, అరుదు, అరిది, పదములు పుట్టినవి. తృహ, హింసాయాం, అనుదానినుండి తెగు, తఱుగు, పుట్టినవి. పెక్కుపదము లీరీతిని బుట్టినవి. దీనిఁబట్టి యాంధ్రము వైదికభాషాసాంప్రదాయము గలది యనవలసి వచ్చును. సముచ్చయము వేదములో ఉ, తెనుఁగులో ఉన్ గలదు. ఘనక్రమములో ఉ, వవర్ణముగ మాఱును. తెనుఁగునను గురువు, తరువు, మొదలగునవి గలవు. ఋగ్వేదమునకుఁ బూర్వమునుండియు నున్నవారే యాంధ్రులు వా రార్యు లగుదురు. మఱియు సూర్యునకు సప్త యనుపేరువచ్చినట్లె వత్సరమునకు "ఏడు" అని పేరిశబ్ద సాజాత్యము నుపయోగింతురు. నెల, మాసమునకుఁ జంద్రునకు నర్థము వేదమునను గూడ నట్లె. ఇట్టిసామ్యములవలన నాంధ్రము వైదికమని సిద్ధాంతితమగును.

దేశ్యపదజాలముగూడ వైదికాంధ్రములోఁ గలియ నాంధ్రత్రిలింగము లొక్కఁడే యగునా యనుసంశయము వొడమును ఋగ్వేదమునను బురాణముల నాంధ్రప్రశంస గలదు. వరాహమిహిరాదులును వాడిరి. కాని త్రిలింగ,

పద మట్లు ప్రయుక్తముగాదు మధ్యకాలమున నీ నామము వచ్చినదేమో. అట్ల నరాదు. త్రిలింగపదము స్వరూపము విచారించినపిమ్మటఁ దదాగమ మూహింతము. అథర్వణవేద మాంధ్రవేద మనునట్లు తెలియుచున్నది. అట్టి వేద కర్తలగువారిచరిత్రము చర్చింపఁ బుణ్యము. తెలుఁగు, పదమునుగూర్చి విచారింపవలయును. త్రికలింగము త్రిలింగ, మయ్యెననుట పొసఁగదు. అట్టిజాడలు మన కగోచరములు. కాని '' తెలుఁగు'' పదములజాడలు గానవచ్చుచున్నవి. సంగ్రహముగ వ్రాయుదును. తలాంగు, తైలాంగు, తిలైనాఁడు మున్నగుపదము లందందుఁ గానవచ్చుటఁ దెలుంగుజాడలు దీయవచ్చును. "తెలు" గుఱించియే విమర్శింపఁ దగునేని యు "గు" బహువచనప్రత్యయ మనియుఁ దెల్పుచున్నారు. "'తెలుఁగు" పదము 'భాష' కును బ్రజకును విశేషణముగ నున్నది. సంస్కృతమనఁగ 'సంస్కృతభాష, యనియు, 'పంజాబీ' పంజాబీభాష యనియు, నిట్టి యుదాహరణములు గలవు.

కాఁబట్టి "తెలుఁగు, అనునది భాషకు విశేషణము. భాష కనఁగా వ్యావహారికమున కని యర్థము. పాణిని యష్టాధ్యాయిలో ''భాషాయాం'' అనియు నేఁడొకకవి "భాషాకవి" యనియుఁ బ్రయోగించినట్లు తెలియ స్థానభాషాయాం, అనియు స్థానభాషాకవి యనియు నెఱుఁగవలయును. 'తెలుఁగు తెనుఁగు, అనిరెండురూపము లుండఁగా నేరూపము చింతింపవలయును? తెనుఁగు కాదు. తెలుఁగు మొదటిరూపము. తెనుఁగు తరువాతిది.

తెలుఁగు:—తెలఁగాణ్యము, తెలగాలు, త్రిలింగము, మున్నగు ప్రయోగములు ప్రాచీనములుగఁ గన్పట్టుటను, తిలాంగ్, పదము మరాటిలో నున్నదగుటను దెలుఁగే ప్రాచీనము. తెలుఁగులోని "గు" ను విడిచి 'తెలు' గుఱించి విచారింతము. ఆంధ్ర లోని 'ధ్ర, ధర, మై 'తర" మై తల, గ మాఱి యుండనోపును. "తలపై 'ఉ' వచ్చి "వు" గ మాఱి 'గు' గనై యున్నదేమొ? పూర్వులచే నాంధ్రనగర మని వర్ణింపఁబడినది తెలంగాణ, యే మై యుండనోపును. తౄ, ప్లవనతారణయోః, అను ధాతువు 'తౄ' ప్లవనతారణ తేజనానాం అని యెఱుంగఁదగును. ఈధాతువునుండి "తల" తలఁచు, తెలఁచు, తెలుపు, తెలివి, తేలు, తోలు, తలిమము, తలఁగు, తలిరు, తలుగు, తాలుచు, తెలియు, మున్నగుపదములు పుట్టినవి. 'భూ, సత్తాయాం, ఉణ్, సత్తాయాఁ, అని తెలుఁగుధాతువు. ఈధాతువునుండియే, 'ఉండు,

అగు, పుట్టు, మొదలగు 'భూ, ధాతుజన్యపదము లన్నియుం బుట్టును. పీమ్, విస్తారే, పేను, పేరు, పైరు, పాము, కప్పము, చిప్ప, పెంచు, పాచి, మొద లగునవి పుట్టును. ఇట్లే యాంధ్రభాషకు ధాతువులు గలవు. కావున "తల, మాటే ' తెలు + ఉ తెలుఁగు గ నయ్యెను. తెలుంగు, పదమునకుఁ బరోక్షప్రియు లు 'ఆన్ధ్రా, అని ప్రయోగించిరి. మఱియుఁ గలపదముల విమర్శింప నదియె తేలును. కలియు, తునియు, చెఱియు, మురియు, ఇత్యాది 'డియు, నియు, రియు, లియు, ప్రభృతివర్ణము లంతమందుఁ గల ధాతువులనుండి (నామతమున నిది ధాతువుగాదు) 'గు, చేర్పఁబడినపదము లున్నవి. అట్లే "తెలియు" పద మునుండి ' తెలుఁగు, వచ్చెను. భాషాపర మగుట నన్యార్థమునఁ బ్రయుక్తము కాలేదు. స్పష్టత ప్రకాశత యని యర్థము. ఆంధ్రకు నట్లే యర్థము. రెండును సమానార్థకములే. త్రిలింగ అనుగీర్వాణరూపము 'కాళహస్తి, ద్రాక్షారామ, శ్రీశైల ముల మధ్యదేశ మనునర్థమునఁ బ్రయోగింపఁబడిన తరువాత 'ఆంధ్ర ము, త్రిలింగము, అని భిన్నదేశములుగ వాడిరి. ఎల్లకాల కట్లు వాడిరి. అనం గరంగ మనుగ్రంథమున 'ఆంధ్రకర్ణాట, మద్ర త్రిలింగ, అని యుపయుక్తమ య్యెను, గాని, యది ప్రామాదికము. కలికాది నన్నయ్య నుండివట్లే ఆంధ్రము తెలుంగునకుఁ బర్యాయ మని తెలియుఁడు. 'ఆంధ్రముఁ దెలుఁగువా రుప యోగించుచువచ్చిరి. ఆంధ్రవారు గలరు. విశాఖపట్టణముజిల్లా సాలూరు దగ్గఱ "ఆంధ్ర దొర, ఆంధ్రకొండలు, ఆంధ్రగ్రామము, గలయట్లు తెలియఁబ డుచున్నది. కళింగమున నట్లే, ఆంధ్రయొక్క వికృతరూపమే 'ఓఢ్రము, ఆం ధ్రోఢ్రముల యత్యంతబాంధవ్యము కొలఁదిదినములలో పైకి రాఁగలదు. తెలుఁగుభాషలోని సమగ్రతఁ దెలుప సంకల్పించియుఁ గాలము సావకాశము గ నుండమి విరమించి నాయాంధ్రవ్యాకరణపారరహస్య మను గ్రంథమునకు విజ్ఞులు తోడ్పడుదు రని విశ్వసించి ప్రార్థించుచున్నాను.

నూపురమహిమ (లేక) కన్నకి చరిత్రము.

—• తి. సు. మురుగేశపిళ్లెగారు •—

(గతసంచిక శేషము)

గోవలుఁడు మధురాపురిలోని చూపట్లంజూచి వెఱగుపడి మరలివచ్చి మధురలోఁ దాఁ జూచిన వెడఁగుఁగలుముల మేలిమినంతయు నొడివి యగ్గించుచుండెను. అప్పుడు పుహార్ పట్టణము దగ్గఱనుండునట్టి 'తలైచ్చెంగాడు' అను కోటికలో నిరవుకొనియుండువాఁడును, గోవలునికిఁ జెలిమికాఁడునైన మాతలుఁడను పుడమివేలు వచ్చుటకేతెంచెను. అతనిం గని గోవలుఁడు మచ్చికతో ముచ్చటింపం జొచ్చెను. వాఁడు 'మీరూరు విడిచి యిక్కరఁకే నిచ్చటికి విచ్చలవిడి విచ్చేసినది మెచ్చుగా' దని ముచ్చిరెను. ఈపలుకుల వినిన గోవలుఁడు మధురకుఁ దా వచ్చినపిదపఁ దాఁ గన్నదొసఁగుఁ గలం గుఱించి యా బాఁపనితోఁ జెప్పి వెచ్చనూర్చెను. పదపడి కౌంతియు బాఁపనుఁడును గోవలునిం జూచి 'మీ రిచ్చట నాలుమగలుగా నిరవారియుండుట మేలు గాఁజాలదు. ఇచ్చోటు నిరాశాపుల కని యేర్పఱుపఁబడినది. ఇఁక మీరు మధురానగరిలోనికిం బోయి కాఁపురించుటయ మంచి దని వక్కాణించిరి.

మాతరియింట గోవలుఁడును గన్నకియు విడియుట:—అప్పుడు మంచి యాలుడి గలమాతరి యనుగొల్లత యొకరిత యట కేతెంచి కౌంతికిం జోహారొనర్చెను. కౌంతి యాగొల్లతనుఁ గన్నకికిం జూపించి 'యీకె మేలి యిాలువుగల గరిత; ఈపెం గాపుగడగా నుండి కాపాడితివేని నీకు నెగ్గలముగ లగ్గులు నిగ్గును. ఈపె నీయెడ నిల్లడగా నుంచెద; నీవీయిల్లాలుం బెనిమిటితోఁ దోడ్కొనిపోయి పదిలముగాఁ బ్రోదిసేయుదువుగాక' యని చెప్పెను. అందుకు నొడఁబడి మాతరి గోవలునిం గన్నకినిం దన యిమ్ముపట్టున ప్రేపల్లెకు వేడ్కమెయిం గొనిచనెను.

అట్లామాలుమగలం దోడ్కొని చని యలప్రేత దనయింటిప్రక్క నుండు నొకక్రొత్తయింటిలో నుండనిచ్చి తనకూఁతురు ఆర్య యనుదానినిం గన్నకికిం దోడుగా నుంచి, తిండికిం గావలసిన వంటసామానుల నవ్వారిగాఁ దెచ్చియిచ్చి కొలుచుచుండెను. సాపాటుసామానులం బుచ్చుకొని కన్నకి సొంపుగా

వండి తనపెనిమిటికి వడ్డించి తనిపించి తానును గుడిచి తృప్తిచెందెను. తిండి తినినపిమ్మట గోవలుండు గన్నకిం జేరి దగ్గఱం గూర్చుండఁబెట్టుకొని 'నావనువు చెలనాఁగ! నీవు కలికి బెడారిలోఁ గాళ్లనొవ్వ నడచివచ్చితివి యెఱింగినచో మనతల్లిదండ్రులు దిక్కుటమక్కుటగొని యెక్కరణిం బొక్కుచుందురో మన యిక్కలో నెంతో మిక్కుటంపుటింపుల నెక్కుచుండిన మన యిక్కరణి నుక్కఱి వెక్కసమైన చిక్కులంబడి యక్కసించుచున్నాము. ఇందులకుం దొలిబాముననెట్టిబెట్టిదంపుఁజెట్టలం దట్టముగా దిట్టతం జేసితిమో! ఏండ్లు ముదిరి ముదుసలులైన నాతలిదండ్రులకు నూడిగము లొనర్చి కొలుచుచుండక వెడఁగనై యిల్వెడలి వెడలి వచ్చితినే! కడలేని యుసుళ్లం బెడఁగారుచుండిన వడఁతియగు నీకు నిట్టి యిడుముల నొడఁగూర్చితినే! నే నిట్టికతంబున నెట్టిబెగడు గొడవలదరి వెడఁగై కడగండ్లం బడి మిడుకఁగలనో! యెఱుఁగను. చుట్టలు మొదలగు వారల నెడఁబాసి, 1 సిబ్బితి 2 వెడఁగు, 3 జడుపు, 4 జలదరింపు లను గరితలకుఁగల నాలుగుగొనములను నీవిప్పుడే దొడ్డతోడుగాఁ గొని నావెంబడివచ్చి నాయొంటరితనముం దొలఁగించితివి. హా! నాయిల్లాలువు మిన్నా! నీకంటె నీలువున మేలిమిఁ జెందిన యాలి యెక్కడ నుడఁజాలదు. వనఁబోఁడీ! నీయందియలలో నొంటి నేఁ గొనిపోయి జట్టి యిచ్చి వచ్చెద. నిన్నొంటరిగా విడిచి వెడలుచున్నా నని జడియకుము' అని యింపు మాటలం దెంపొడ గూర్చి దానియందియలలో నొక్కటిం బుచ్చుకొనెను.

గోవలుండు గన్నకి యందియం గొని మధురలో నమ్మఁబోవుట:—అందియం గైకొన్నగోవలుఁడు గన్నకిని నొంటిగా నుంచి యేగుట కోపక యెడఁద దడదడ మని జడిసెను. వానిమోడలు గడగడ వడఁకుచుం జెమ్మటం జెమ్మగిల్లె

---

1. సిబ్బితి (నాణం)=స్త్రీ తాన్గాములుగాని వివాహాదికములును బంధుజనములను గంటఁబడిన యాప్పుడను అట్టి వికటోక్తుల చెవులం బడినప్పుడును కోపముచేఁ గలిగెడు లజ్జ.

2. వెడఁగు (మడం)= ధర్మశ్రవణ శుశ్రూషాదులయప్పుడు దక్కినసమయములలో నెఱుఁగనేరని యజ్ఞానము.

3. జడుపు (అచ్చం)= సదా సర్వావస్థలయందును స్వామియందు దత్తచిత్తురాలై యుండుటచేత కని యెఱింగిన దుష్టకార్యములనైన వకస్మాత్తుగాఁ గనిన దటస్థించిన సప్పుడు స్త్రీలకుఁ గలుగు భీతి.

4. జలదరింపు (పయిర్పు)= అన్యుల కరస్పర్శముల కోర్వక జలదరించుటచేఁ గలుగు దేహకంపము.

ను. వాఁడడలుకడలిం బడి యుసుకాడెను. కన్నుల నీరుగ్రమ్మి కాలుఁజొచ్చెను. నీకు దొరఁకుట నెఱింగెనేని కన్నకి యోర్వక బడలువడి యడలు నని తలఁచి కన్నీటి న్మరల్చెను. అట్లయ్యుఁ దొంటికఱతల పంటబలిమినిఁ గంటగిల్లక యొంటరిగా విడిచి పేఁగుటకుఁ గొంత తెగువఁగొని యచ్చోటు వదలి కదలెను. కదలునప్పుడు ద్రోవలోఁ గొఱగామివలనులు గొన్ని చూపట్టెను. వాని నతఁడు సీరికిసేయక నడచెను.

వెడ్డరియైన యగసాలె గోవలుని వెడ్డువెట్టుట:—అంగడివీదివెంట గోవలుఁ డేగుచుండుతఱి యగసాలెలు నూర్వురు వెంబడింప నగసాలె పెత్తనకాఁ డొకఁడు దన కెదురుగా నేగుదెంచుటం గనెను. ఆ యగసాలెయున్న మన్నెకానిచే మన్ననలు వడసిన మగఁడుగా నుండవచ్చునని యుజ్జగొని వానిమాటునకు వాటముగా నేగి తనయందియ నతనికిం జూపి మన్నెని దేవేరి దొడుగుకొనుటకుం దగినయీపాదగముం జట్టియిచ్చునట్టి చాలుబడి నీకుఁ గలదా?' యని గోవలుఁ డడిగెను. అగసాలె పెండెరముంజూచి 'ఔను! ఔను!! ఇది రాజు దేవేరిగారికి నురవగు; రాచనగరునకుం జని మన్నెకానిముంగల దీనిం జూపి దీనిపెరిమెం దెలిపించి మరలి వచ్చునందాఁక మీరు మాయింటి ముందట మంతనంబున నుండుఁ'డని మందలించి గోవలునిం దనవెంటం దోడ్కొనిచని యొకయింటం దడసి యుండఁజేసి, తానొక్కఁడ రాచనగరునకు వెడలెను.

కొన్నాళ్లక్రిందట నాకమసాలి దేవేరియొక్క పెండేరములలో నొక్కటిం జూటాడి, దాని నెవ్వఁడో దాఁపరించుకొని పోయినాఁడని రాజుప్రోల

తలారులు గోవలుని జక్కాడుట:—తోడన, పంటిపక్క, తలారు లా యగసాలె వెంబడి గోవలుఁడుండు చోటికి నేగి గోవలుని వాలారువాలుచేఁ బాలాడి యీ పాడగము గొని పోయిరి. ఇది యిటులుండ:—

కన్నకి విడిసియుండిన గొల్లపల్లెలోఁ బలువగల కొఱగామివలనులు వొడకట్టెను. మాతరియను వ్రేత తనకూఁతురింజేరి 'అయ్యో! ఇదియేమివెఱఁగు? మనము నేమిరిపెట్టిన బూవలోనిపాలు పేరలేదు! మన కోడెలకుడికన్నులనుండి కన్నీరు గాఱుచున్నది! నిన్న చిలికియెత్తిన వెన్నంగాంచినం గరఁగలేదు! మన మేఁకపిల్లలు ద్రుళ్ళియాడక వసివాడి యున్నవి! మనతోడుకులన్నియు వెఱచఱవి యఱచుచున్నవి! మొనవ్రుల యఱుకంగట్టియున్న గంటలన్నియుఁ దెగి పడుచున్నవి. కాఁబట్టి మనకెద్దియో కీడు మూఁడనున్నది. బుద్ధము! మునుపు వ్రేపల్లెవాడలో వెన్నుఁడు దనయన్నతో నాడిన పిల్లలాటలు కలుగలవు. వానిలో వాలువలె వాలారునిడుదకన్నులు గల వ్రేతలతో నాడిన గొండ్లి యాటలనాడి వెన్నునిం గొలిచితిమేని మనకుం బొడమనున్న కడగండ్లు గడివోవఁగలవు. కన్నకియు మనతోనుండి మనము పాతరలాడు గొండ్లిఁగని యలరొందుఁగాక' యని వాకొనెను.

ఈ నోడులం జెవిఁగొన్న ఐయి (ఆర్య) యనునది 'ఓ! నాను!! అట్ల సేయుదము. మన కడరంగల యెకరుల నా వెన్నుఁడ యడఁగించుఁగావుత' యని బదులుసెప్పెను. వెంటనె, మాతరి బయలువెడలి కొందఱుగొల్లపిల్లల మొల్లముగాఁ దెచ్చి నిలిపెను. కన్నకియు నాబజ్జళ్లపాతరలం జూచుటకై వచ్చి నిలిచెను. పెండియు నామాతరియుఁ దక్కినవ్రేలు నోండానలు సేతులు గ్రుచ్చుకొని వెన్నుని నగ్గించుచు బజ్జళ్లద్రొక్కి గొండ్లి యాడిరి. ఆయాటలం గని కన్నకి సాల యింపొందుచుండెను.

గొండ్లియాటలు గొనసాగినంతటఁ గతివేలుపుటజ్జటనల్పుట్టువలఁ బూజించుటకై మాతరి నీరాడుటకు వైగయేటి కేగెను. అప్పుడు గోవలుఁ డందియఁ గ్రుచ్చులించిన గ్రుచ్చుని పట్టుకొనిపోయి కడికండలో నర్చిన గోడవను మధురానగరిలోనుండి వచ్చినగొల్లత యొక్కతచే వినఁబడి కన్నకి పడటముచే నదిరిపడి బెగడుచే వడవడవడంకి నేలంబడి కో యని యార్చి యేడువదొరఁకొనెను. తనకనులు జేగుఱునట్లు మోమున నఱచేత మొత్తుకొనుచు నారటపడి పలవించెను. 'నేర మెంతేనియు లేని నా మగనిం దోఁపరి యని పాడిలేక పాలాడిరే! నాపెనిమిటి దునుముపడె నను నోడి వినియు నాగుండె పెటపెటం

చెల్లలేదే! నా మనసు తొడలువిడిచి యింకను వెడలలేదే! ఇంక మనుచున్నానే! నా యెడఁగ యేమి పనుకా? నా నడవను లేమి యంత దుడుకా? నా యత్తమామలిది విన్నంతనె కొడుకా! కొడుకా!! యని కడుకాఁకలంబడి మిడుకాడుదురే!' యని కడలేని గొడవ పాల్పడి గోడాడెను. కదంబడి తొగలమూటుం బోడఁగని చేతులల్లార్చి కోడించి 'నెరదుకరదము లడరిన కడలిచే నుడివడిన యీ పుడమింబొడమిన నడవకులలో నీ నెఱుఁగనిచేత యొక్కటియు నుండనేరదు. కాఁబట్టి కాయునట్టికేఁబురుఁగపురుఁగలిమీ! చెయువ్వలపాకిరియైన నీవెఱుంగునట్లు నా పెనిమిటి తెక్కలికాఁడా? ముచ్చునట నిక్కమేనా?' యనియడిగెను. అందుకు బ్రాఁబల్కులకోంకి 'యీలువున నిగరమైనమగువా! నీపెనిమిటి దొరవాటు కాఁడు. అతనిం దోఁపరి యనినయీ ప్రోలు నేచ్చెరఁ జిచ్చుపొద్చి క్రచ్చుకొనుటచేఁ గచ్చువిచ్చుగును' అని కంచుమించుగా నుండి వక్కాణించెను.

కలువదాయకట్టడల విన్నయంతనె కన్నకి దనయొద్దనుండిన మఱియొక పాదగముం జేతంబట్టుకొని ప్రేకల్లెనుండి వెడలి మధురలోనికిం బోయి యచ్చటనుండిన యిల్లాండ్రైన గరితలం గాంచి 'పాడి దప్పినమన్నీఁ డేలుచుండు నీపీటన్నెనుచుండు క్రొత్తమలారా! ఇదిగో నాచేతం బిసాళించు మఱియొంటుపెండేరముం జూడుఁడు. నామగఁడు దోఁపరి కాఁడు. నా కాలి యందియ యొక్కవిలువం గిలుబాడుటకై నా పెనిమిటినిం దోఁపుడుకాఁడని నొడివి పొడవడఁగించిరి. అక్కటా! నాకడచిన చేటలోకి వీఁకేలయుం దేకి దాపరించినది? నా పెనిమిటిని మునుపటినిలువునం గని మఱేఁడు నొదువునొదువులం జెవిఁగొనం జాలదు. అట్లు విన నలవడనియెడల నేను మిక్కిలి తక్కువయైన టక్కరి యని నొడివి గువ్వకరిగొని దినంతులాడుఁ' దని నొడివి గగ్గోలువడి పలవించెను.

ఈలాగునం గన్నకి పలవించుటం గని యాయూరివార 'లక్కటా! యీగరిత యొక్క పెనిమిటి దొంగ గాఁజాలఁ డని లోఁచెదిని; అతనిని మన మన్నీఁడు దునుమాడం గట్టడయిడినాఁడే! మొతకట్టిడీపని? ఇట్టి మంచి యీలువుగల యీవాలుగంటిచే మనకును మన్నీనికిని యెట్టెట్టి తెక్కలిపాటులు నెక్కొనమున్నవో? యని యొండొరు లాడుకొని వెగ్గలముగ బెగ్గడిల్లిరి.

ఆయూరివారలలోఁ గొంద ఱాకన్నకిం దోడ్కొని చని గోవలుఁడు చెగటార్పఁబడియుండు చోటుం జూపించిరి. కన్నకి దనయొడయని యొడలిం గన్న

యంతన యతనియమగుల వ్రాలి నేలం బొరలి యఱచేత నెత్తిలో మొత్తుకొని కన్నీరు మున్నీరుగాఁ గాఱం బోరున నెలుఁగెత్తి రోదనము, అయ్యో నా యనుఁగుసామీ! గందము మున్నగు దావికదంబముం బూసి కడానిడాల్గడలు మిటారంపుటొడలు దుమారమడరి బడలువడి పొడవడఁగున ట్లేలాగున నా కటికతలారులు గడికండ లొనర్చిరో? కటకటా! ఇది నేఁ దొలిబామునం జేసిన కలుషంబుగావలపుం బంటదో! నిన్నుఁ డబాసి మన్నున నింక మనియుండు టేమిటికో! పుడమిలోనుండువారలు నన్నాగడకత్తియ యని నువ్వాకఁగొని యాడిపోసికొనరో! న్నెరమొకింతయు లేని నారొమ్మయని వాలారువాలునం బాలాడిన తగవుమాలిన తలారి మన్నెకాఁడు నను చుంచు నీపట్ల మంచియాలుడి గలవాలుగంట్లు వాలాయముగా వఱలుటకు వాటపడుచున్నదా? దయ్యమం దైవాలు మన్నదా? వేలు పున్నయెడల నిట్టియాగడ మడరునా? పెద్దలెవ రైన నీసూర మనుచున్నారా?' యని వాచారుడు వాపోవుచుండెను. తన మగని యారజంపుఁబొమ్మునం దనబొమ్మం జేర్చి కౌఁగిలించుకొని గాసిల్లుచుండెను.

అట్టితఱి గోవలుఁ డనుఁడు వచ్చి లేచి నిలిచి తనయాలిం దిలకించి 'అక్కటా! నిండుజాబిలింబోని జగాజిగిం గొమువాఱుఁగల నీమోముటసల్లుట్టువు మంచుదోఁగిన సంచున వంచుగంది యున్నదే! నాయనుంగు టన్నుల మిన్నా! యేలొకో వన్నెసెడి విన్నఁబోయి యున్నా' వని బుజ్జగించుచు దానికన్నులనుండి కాటుకతోఁ గరఁగి కాలువవాఱ కాఱు కన్నీటిం దనచేతఁ దుడిచి దురపిల్లెను. కన్నకి వెక్కివెక్కి యేడ్చుచు నేలవ్రాలి, తనమగని బెడఁగుటడుగుల విరులంబోలె క్రాలు దనకేలం బుడుకుచు నడఁకువతోఁ డెంకణాలొనర్చి తలవాంచి నిలుచుండెను. గోవలుఁడు దనననుపుటాలిం గని 'నీవిందుండుపుగాక' యని మందలించి కల్ల యొడలి నెడలి విను ప్రోలికిం జనుటపొంటె బాసవాలతో వాసెమీఱుచు నోసరిల్లెను. ఇటీవలఁ గన్నకి దనపెనిమిటి యనుఁడు వచ్చి లేచి నిలిచి తనతోఁ బలికినది 'బూమెరో? లేక నేటో? ఏనొండెఱుంగ వలఁతిగాక యలమటతో సొలయుచున్నాను. ఇఁక నామగని నెందుఁ గని పొందఁగలదాన? నాపెనిమిటిం జెచ్చెరం గని యెనయం బొనరుపడినను నాయలుక దొలఁగుటకు మును పెనయంజాలను. నామగనిం దెగటార్చిన యగడుగల పుడమియొడయునిం దగ్గఱి 'నామగని నవగడముగాఁ దెగఁజూచి

నతఁగవేమి ?' యని యడుగుము" నని నొడివి యయ్యెడనుండి వెడలి పుడమి ఱేనికడకుఁ దడయక కడఁకమెయి నడచెను.

నగరులోఁ బలఁ బాండ్యునిదేవేరి కొలఁకలలు గొన్ని గని వానిం దన ఱేనితోఁ బలవించుచుండునదనుఁ గన్నకి బైడాలము బడాయింప నగరువాకిటికి నరిగి యచ్చుండు కావలివారలం గని "పాడిలేని ఱేనివాకిలిం గాచువాఁడ! 'పెనిమిటిం దునుమనిచ్చి ననరుచున్న ననఁబోఁడి యొక్కతె పాయనట్టె మొదుం గేలఁ బూని కలతెంచి యున్నది' యని నీయొడయనితో దడయక నొడువు" మనెను. కావలివాఁ డేవగింపక నగరులోనికిం బోయి ఱేం గని చెంగనాలొనర్చి నొసటను దోసిలిఁగని 'ఱేఁడే! ఱేరాజుం బోని రాజా! నగరువాకిట నెవ్వతయో జవ్వని యొక్కతె మిక్కిలి కాంతాళముతోఁ దోతెంచి యున్నది. ఆకె దుర్గియో? భద్రకాళియో? పోలేఱమ్మయో? యని చూచువారలు బూదిరె యని దిగులు వడువడువునం జిందులఁ రేఁగి పొద చూపుచున్నది. ఆయిల్లాలు దనమగనిం గోలుపోయినదఁట; చేతఁ బాడగ మొక్కటిం బట్టుకొని కీడుమూఁడఁబడినదానింబలెఁ దీండ్రించుచున్నది' యని యడఁకువతో నొడయనికి విన్నవించెను. ఆవిన్నపముల ఱేటితేఁడు విని నరగున నాగరిత నిటకుఁ బుత్తెంచు' మనెను. కావలివాఁడు నరచరం జని కన్నకిని ఱేనికడకుం బంపెను.

కన్నకి పాండ్యరాజప్రోలఁ దగవ్రలాడుట:—కన్నకి నగరులోనికిం జొచ్చి రాజప్రోలఁ బొడచూపి నిలిచెను. ఆమెం దిలకించిన పాండ్యరాజు 'గరిత! యీవెవ్వరవు? రోజుచు నాకొలువుకూటంబునకు వచ్చిన పోలుపాం దేమిటిది?' యని యడిగెను. అందుకుం గన్నకి చిరాకుచేఁ జిందులు రేఁగి 'పాడిదప్పినఱేఁడా! పాడి గలిగి వాసిమెఱయు చోళమన్నీలు నలువు రేలుచుండిన కావిరిపూంబట్టణములో మాతుశ్శ్రేష్ఠి మనుచుండిన గోవలుని యిల్లాలను నేను. నాపేరు కన్నకి యండ్రు. విధిముడిగడింపఁ గడఁగి యేను నాపెనిమిటియుఁ దొంటిచెయ్వులపంటచేఁ దగవుమాలిన యీనగరము నెన్నితిమి. నాకాలియందెలలో నొక్కటి నమ్ముటపొంటె యేతెంచిన నామగఁడు నవగడముగా నీచేఁ దెగటార్పఁబడెను. అల్లఅమలనేసిన యీవు నొకపాడిగల ఱేఁడవా?' యని అనలనలెనఁగ నలిచెను. ఈమాటల వినిన మన్నీఁడు 'మంచి మురిపెముచే వలుకు గరిత! తెరువాటుం దెగటార్చుట ఱేఁపురము గాఁజాలదు. ఆతఁగవు మగపాడియే యగును?' అని మందలించెను.

కన్నకి, వంటిపక పాండ్యరాజునిం గని 'వెంటలం బరికించి కాంచు కటుదలేని కట్టిడిరేఁడా! ఇదిగో నీకటుదయొక్క కలుముం జూపించెదఁ జూడుము. నీచేతికివచ్చిన నాపాదగము లోని పూసలు దమ్మికెంపు' లనెను. పాండ్యుఁడు సక్కఁగాఁ జెప్పితివి! ఆహా దేవేరి యందియలోని పూసలాణిముత్తెము' లని చెప్పి తనయాలి కాలియందియలలో నొక్కటినిం గోవలునొద్ద నవగడముగాఁ బుచ్చుకొన్న పాదగముం దెప్పించి కన్నకి మ్రోల నుంచెను. గోవలునియొద్ద నుండి రొకిమీఁదు పుచ్చుకొన్న తనయందియం గన్నకి దీసి పగిల్చెను. అందుండి మాణిక్యంపుంబూసలు జలజలరాలెను. 'చూచితివా? రేఁడా! ఈపూసలు దమ్మికెంపులా? ముత్తెములా? ఇక్కడైన నామగఁడు దొంగరిగాఁ దని నీకుఁ దోఁచుచున్నదా?' యని కన్నకి చిడిముడిపాటుతో నుడివెను.

మన్నీఁడు మడియుట:—వానిం దిలకించి పాండ్యుఁడు బెదరి 'కటకటా! మది మోసపోయితినే! అగడపుటగసాలితగ వాలించి పరికించి చూడని తగవుమాలిన లెఱుసలినైతినే! ఇట్లు పాడి దప్పిన యేనును మన్నీఁ డగుదునా? ఏన వెక్కలికాఁడను; మంతుకెక్కిన నిగరంపు పాండ్యవంగడములోఁ బొడచూపి మొనలేని మినుకుంబొగడిత లందిన పాండ్యరాజుల పెరిమెలెల్ల నానెపమున నేఁటితో మచ్చుమాసెనే! కొలముం జెఱుచుగొడవలికామనై పుట్టిన కొడిమెలాఁడైన యేను నేఁడ చావఁగల' నని వాచారపముతోఁ జాల నొచ్చికొని కనుకనిం బెనంగి తాఁగూర్చుండియుండిన బొబ్బమెకపుఁగడాని గద్దియమీఁదఁ దొప్పటిలి యుసులుం దొఱఁగెను. ఇది యెఱుఁగని రాజు దేవేరియైన కోప్పెరుందేవి యఱచి యేకృచు వచ్చి కన్నకి యడ్డిలం జాగిల్లెను.

కన్నకి కోప్పెరుందేవినిం దేఱి చూచి 'దేవీ నేనొంకుసెఱుఁగనిదానను; ఐవను మీరలు నన్నేపరించిన లేఁపురములవంట మిన్నుల న్వదలి తొలఁగం జాలనో? ఏను, యాలువున మేలిమిఁ బొందిన వాలుగంట్లు పొడచూపి పోణిమి మీటిన యాణియమందుఁ బుట్టినదానను. ఏ నీలువుటాలుడిం గోలుపోని క్రొత్తడిగా నుండితినేని యఱుగువడిన రేసితో దన యీమధురానగరమును గూడ నఱవఱసేయుదు' నని చెప్పి రాచనగరు విడిచి యగలెను. పదపడి కోప్పెరుందేవియుఁ దన మగనిం గౌఁగిలించికొని మచ్చుమాసెను.

కన్నకి మధురాపురిం గాల్చుట:—కన్నకి మచ్చరించి వీదికి నేతెంచి నిలుచుకొని 'పడఁతులారా! బుదులలారా! నిరాబారులారా! తెలుగఁటు

లారా! నామనవుల వినుఁడు. పరికింపక నామగనిం జెఱిచంపు టడిదముచేఁ గడికండలొనర్చిన యీమధురాపురిమీఁద నాకుఁ గనరుపొసరినది. కాఁబట్టి, యీమధురాపురి మంబరము సేయఁబడి పాడఁగల' దనిచెప్పి తనడాపలి చన్ను న్వలకేలం బెటికి తీసి యామధురానగరముమీఁద విసరివైచెను. తోడన, మంటింపక సతనాల్కలసామి పాఁబునివమువురం బఱతెంచి కన్నకిప్రాలం బొడకట్టి దానిం దిలకించి 'క్రొవ్విదములేని క్రొత్తడీ! నీకు డాఁగ రొనర్చినయప్పుడ యీనగరము న్మంబరముసేయునట్లు మునుపే నాకొక కట్టడ గలదు. ఇప్పు డేసీప్రోలం గలవారిలో నెవ్వరెవ్వరిం జుఱుప్రచ్చవలయు' నని యడిగెను. 'బాఁపనల్లు, గామినులు, నాలుడిగలచాగులు, యీాలుపుటొతులు, ముదుసలులు, బుడుతలు, మొదవులు మున్నగువారలం దొలఁగి, తలకొట్లమార్లపాలిటి కేఁడుమ్రుగాక' యని కన్నకి విన్నవించెను. తోడన, మధురా నగరము దంటటం జిచ్చుపొచ్చి మెఱమంట లెగయ దరికొనం దొరఁకొనెను. పొగయు మిగులఁ బొగరి మెగసెరు.

మధురలోని నెలవులంతయు బెగ్గడిలున ట్లగ్గలముగ డిగ్గి నిగ్గుకొనం దలపెట్టెను. అలప్రోలుం బ్రోచుచుండిన వరుణభూతములు నాలుగును వారి యునికి నలికి తలఁగిపోయెను. పురోహితులు, గణకులు, మంత్రులు మొదలగు వారలు వంచాడించి, కనుకనిం బెనసి మొకిమీాసిం దిలకించుచునే యుండిరి. నగరిమాకిటం జిచ్చు దట్టముగాఁ బట్టి రగులుటం జూచి యేనుఁగుమావుతులును గుఱ్ఱపురావుతులును, తేరుదోలువారలును, గాల్బంటు లైనమానటీలును దమమొకిమీాసి మోసికొని చనిరి. గారలందఱు నెలుఁ గెత్తి యఱచుచుం బరువిడిరి. పలుతెగల పీకులంగల మెల్లకొలమువారలును టలఁకి కలఁగిపాఱిరి. మొదవులును గదుపులును గొల్లపీకులకుం గ్రేళ్లుఁటకి పరువిడెను. మత్తగారులును, దత్తములు నాప్రోలికోట చెంగటికిం బాఱెరు. గుబ్బెతలు గొందఱు గూాల్కొనియుండుకూనలం దీసికొని వేళాకోళముగాఁ బరువిడిరి. ఏండ్లునిండిన ముదుకలు దడబడి తడబడినడచుచు నెఱరి నేలంబడుచు లేచుచు దడదడ నడచిరి. అప్పు డాపెద్దప్రోలిం బ్రోచుచుండు దయ్యమైన మధురాపతి యనునతి కన్నకియొద్ది కేగి పొడచూపెను.

మధురాపతి పొడకట్టి కన్నకి నూఱడించుట:—అట్లు పొడకట్టిన దయ్యము కన్నకిం జేరి, 'గరిత! ఏ నీప్రోలుంబ్రోదిసేయునట్టి మధురాపతి యనుబా

సవాలు. కొన్నిమంతనంబుల రంతుగొన నీచెంతకు నేతెంచితి. ఈవు నాపలు కుల మెలఁకువతోఁ జెవిఁగొనుచుండుగాక. ఈనగరిలో మునుపు మనుచుండిన పాండ్యరాజులలో నెక్కురువు రాచతగవుల పాడిదప్పినవారు గారు. ఇప్పుడు పొడవడంగిన నెసుంజెళియఁడను నీకుదపాండ్యుఁడు నయితము పాడిదప్పని మగ పాడిగల మన్నీఁడ. అట్లయ్యును వాఁడు నీమగనిం దెగటార్చిన కతముం జె ప్పెద వినుము. మునుపు కళింగదేశములోని సింగపురి యెకిమీఁడైన వసురా జును కపిలపురము నేలుచుండిన కుమారరాజును దాయలగుదురు. వార లొండొరులు పగగొని యొకరినొకరు గెలువఁగడంగి బవర మొనర్చుచుండిరి. అప్పుడు, జంగముఁడనుగార యొకఁడు దనపెండ్లముతో విడిముడిగడించుట పొంటె సింగపురమున కేతెంచెను. ఆబేరి యావీటి యంగడిలో సరకుల బం డములం జట్టియిచ్చుచుండు నపు డా బేరిపగతుఁడును నాయూరిరాజునకుం గొ లువుసేయువాఁడు నైన భరతుఁ డనువాఁ డాజంగమునిం బట్టుక పోయి రాజు నకుం జూపించి వీఁడు మనమార్తుఁడైన కపిలపురరాజునొద్దనుండి వచ్చిన వేఁ గువాఁ డని చెప్పి వానిం బొరిమాలించెను. జంగముని యాలియైన నీలి యను నది 'మాకిట్టి వల్లడి యొనర్చినది తగవగునా? ఇదియుఁ బాడినే?' యని వా చారివాపోవుచుఁ బదునాల్గునాళ్ళదనుక నానగరివీధులలోఁ దిరుగాడుచుండెను. పెండియు నామె దనమగని నెనయుటపొంటె తనయుసురుం దొఱఁగించు నను టకుఁ దలకొని యొకకొండకొనకెక్కి 'మాకిడుమ లొనర్చిన వారలు మఱుపు ట్టువున నిట్టిగొడవలం దగుల' రని నొడివి పొరిమాలెను.

ఆభరతుఁడే యిప్పు డీగోవలుఁడుగాఁ బుట్టెను, కాఁబట్టి, మీర లానీలి యిడిన తిట్టుమేర కిట్టియిడుమలం బడసితిరి. ఈవు నేటికిఁ బదునాలుగవనాఁటి మాపటివేళ నీమగనింగని చెరయఁజాలుదు' వని చెప్పి కన్నకి నూఱడించి యొలమాసగొనియెను.

కన్నకి తిరుచ్చెంగున్రుసేరుట: — వెండియుఁ గన్నకి 'యిఁక నాపెనిమిటిం బొడఁగనినపిదపఁ గాని యొక్కెడఁ దడవుండఁజాల' నని నుడివి, మధురానగ రముం దొఱఁగి వైగయేటి యొడ్డుదారిఁ బడమటికడకు నడచెను. పదునాలుగవ నాఁడు కొండవీటినుండు 'తిరుచ్చెంగున్రు' అను కొండమీఁదికి నెక్కి యందుం డిన వేఁగిచెట్టు నీడలో నిలిచెను.

శ్రీ

III వంజికాండము.

కొఱవతలు కన్నకిం గని మాటలాడుట:—తిరుచ్చెంగున్రులో మనుచుండు కొఱవతలు వేగిచెట్టునీడలో నిలుచుండిన కన్నకినిం బొడగాంచి 'జగము తల్లీ! మావల్లీదేవింబోలె వఱలునట్టి మీరెవ్వ' రని యడిగిరి. అందుకుం గన్నకి 'మగనిం గోలుపోయి పాండ్యమన్ననిని మధురానగరమును మచ్చమాయించిన మతకరిని నే' నని మందలించెను. ఈమందలింపు వినిన కొఱవతలు వంచాడించి, నెత్తిమీఁదఁ గేలు జోడించి జోడా లొనర్చి యోలగించుచుండిరి.

కన్నకి మగనింగని మగనితో వినుప్రోలి కేగుట:—పదునాలుగవనాఁడు ఎఱసంజ వెలయఁ దొరఁకొనెను. అప్పుడు కన్నకి 'నాయొడయనిం దడయకఁ బడయుట కెడ మడరిన' దని యెడఁద నలరుచుండెను. తోడన, గోవలుఁడు వేలుపుఁగొడలితో వేలుపుటరదమున నెక్కి యేగుదెంచి కన్నకిమ్రోలం బొడకట్టెను. కన్నకి పటింపక తనమగనిం దిలకించి యలవిలేని యెలరు పంది కొలిచి యతనితో వేలుపుటరదముపై వేడ్కమెయి నెక్కి కూరుచుండెను. వేలుపులు విరులజడిం గురిసి వారలం దోడ్కొని తరలి బానవాలప్రోలిం డాసిరి.

ఈచందంబున నందంబుగఁ దనపెనిమిటితో విన్ప్రోలికిం జనినదానిం దిలకించుచుండిన కొఱవతలు దమకొలమువారల నెలుఁగిచ్చి పిలిచి 'యీ కొండమీఁద వేగిచెట్టునీడలోఁ బఱతెంచి నిలిచిన యీలువువేలుపైన కన్నకి దేవిని మనయిలువేలుపుగాఁ గొని కొలుచుచుందము. మనకు దీనికంటె నిగరపుదయ్యము వేఱొండు దొరక' దని ముచ్చటించిరి. పిదప నెల్లకొఱవతలుం గుమిగూడి పలువగల వాయిదముల వాయించుచు నీలువువేలుపైన కన్నకిం గొనియాడి పాడి గొండ్లియాడి పొగడి జేజేలిడి యోలగించిరి.

చేరరాజు తిరుచ్చెంగున్రు జేరి కన్నకికర్ఘ్యముల నెఱుంగుట:—అట్టి యెడనునఁ, గొండకొమరుం జూచుటకై 'సెంగుట్టువన్' అనుపేరి చేరరాజు దన దేవేరియైన వేణ్మాదేవితోడను 'ఇళంగోవడిగళ్' అనుపేరి తమ్మునితోను, నాలుగువగల బలగములతోడను వంజినగరమునుండి బయలుదేఱి పోయి దొడ్డేటి

యొడ్డున నొక్కయినుముఁదిప్పలో విసిరెను. కొలువ లారాజు రాక నెఱిఁగి యేనుఁగుఁగోరలు, అగరుకట్టియలు మలాకాకట్టియలు, పులికడాసనములు, పులిగోళ్ళు, పందికొమ్ములు, వింజామరములు, తేనియకుండలు, మామిడిపండ్లు, నెమలితోఁకలు మొదలగుకానికలం గొంపోయి యారాజున కరివెట్టి చెంగనాలిడి, కేలుమోడ్చి సొలగించిరి. వెండియు వార లామన్నినిం దిలకించి 'జేజేరాజుం బోని తేజారు రారాజా! జేజే! రేరాజుం బోరయుఁ దేజారిన రాజా! జేజే! తొగసేజా రోజ మెఱయు బజూనైన మారాజా! జేజే. ఈ కొండలో జరగినక్రొత్త యొకటిగలదు. ఈకొండలో సీపెందలకడ వేగిచెట్టు నీడలో మిగుల వెతారముతో నొకగరిత వచ్చి నిలిచెను. ఆకె దోతెంచిన కొంతప్రొద్దునకుం దెలిగంట్లు గొందలు వేల్పుటరదములో నిటకు విచ్చేసిరి. ఆయరదములో నాక్రొత్తడి పెనిమిటియు నుండెను. పంటింపక నామెయు నా యరదముమీఁద నెక్కి నుగనిచెంగటం గూర్చుండెను. తోడన, బాసవాలాయరదముం దరలించుకొని మింటితెరువుదారి జేజేయిక్కం జేరిరి. పుత్తడిబొమ్మం బోనియాక్రొత్తడి యెవ్వరో? మీరెఱుఁగ' మని విన్నవించిరి.

గోవలునివడవడులం గూలవాణికసాత్తఁడు చేరరాజునకుం జెప్పుట:—

ఇట్టివిన్నపములం జెవిఁగొన్న మన్నఁడు, నాతనివెంబడి వచ్చిన బలగములును వెఱగందిరి. అప్పు డచ్చట కేతెంచియుండిన యఱవపలుకుటొజ్జ యైన 'మధుర కూలవాణికసాత్తనార్' అను విన్నాణి మధురలో గోవలుఁడు సక్కాడఁబడినదియు, నచటం గన్నకిచే జఱిగింపఁబడిన చెప్పరములను, మధురాపురి వేలుపైన మధురాపతి పొడచూపి కన్నకికిం జెప్పినయొడాటములను, చేరరాజునకును మఱియందఱికిని జెల్లాటకముగా వెల్లడించెను. సెంగుట్టువచేరరాజు నెనుం జెలియుఁ డనుపాండ్యతేని చావునకుం జాల జాలింగొని గోడాడెను. పిదప, చేరరాజు దనదేవేరి వేణ్మాదేవి వేఁడుకోలు నియ్యకొని కన్నకియైన యీలువువేలుపునిలుప నెలకొలిపి కొలుచుటకుం దలంచెను. కన్నకియొక్క నిలువుం జేయుటకు పలిమలనుండి ఱాయిఁ దేవలె ననితలపోసి యాఱేఁడు దనప్రెగ్గడలు మొదలగువారలతో మంతన మొనర్చి తీర్మానించి వంజినగరముం జేరెను.

వంజినగరముం జేరినయంత చేరరాజు దెఱవామెకపుగద్దియపై, కొలువమరెను. అప్పుడు ప్రెగ్గడలు పడవాలు మొదలగువార లోలగముం జేరి చెంగనా లొనర్చి జేజేలెట్టి సొలగించిరి. ఱేఁడు వారలంజేరి, "మునువు పలిమ

లనుండి వచ్చిన నిరాబారు 'లార్యరాజులరైన కనకవిజయులు దమిళనాటి మన్నీనుల నెకసక్కెములాడి' రని నుడివిరి. కాఁబట్టి యిప్పుడు మనము వలి కొండనుండి తేఁగల బండ నాయార్యరాజుల తలలపై నెక్కించి తేవలెను. అట్లుసేయనియెడల నేను రాజుఁ గాఁజాల" నని యొట్టువెట్టెను.

చేరరాజు, వంటింపక, తన బలగములతో దాడివెడలి మంచుఁగొండం గుఱించి యేగుచు దారిలో, నీలగిరిం జేరి విడిసెను. అప్పుడు వలిమలనుండి వచ్చిన నిరాబారులు మన్ననిం జేపట్టిరి. పిదప, సెంగుట్టువచేరఁడు కావిరి గట్టు వదలి యేగి మిన్నాకం జేరెను. అందతని నంటురాజులైన కన్నరను వారలు పడవలం దెచ్చి యుంచి యుండిరి. కన్నరులు దెచ్చిన యోడలవిూఁద నెక్కి తనదండుతో నవతలిగట్టుం జేరి వేలముల నేర్పఱుచుకొని విడిసియుండిరి.

చేరరాజు కనకవిజయుల గెలిచి కన్నకికిం బనుకుఁ గొనుట:—సెంగుట్టువరాజు విచ్చేసియుండుట నార్యరాజు లయిన కనకవిజయుల కెఱుకవడెను. తోడన వారలు దమబలగములతో నుత్తరుఁడు, చిత్రుఁడు, విచిత్రుఁడు, భైరవుఁడు, సింగఁడు, ధనుర్ధరుఁడు, శ్వేతుఁడు మొదలగు నాకడవిలాతిరాజులు పలువురం జేర్చుకొని సెంగుట్టువచేరరాజు నెదిరించి కడంకతోఁ గడిఁదికయ్య మొనర్చెను. అట్టియాలమున నార్యరాజులపౌఁజు లన్నియుఁ జాడెఱెను. కనకవిజయు లిర్వురును, నూఱుతేరువానవులును సెంగుట్టువరాజుచేతం జిక్కిరి. మఱిం బలువురు జోగులుగాను, గాణలుగాను, పాతరలాడువారలుగాను వేషములు దాల్చి పఱువిడి పలుతావులలో డాగికొనిరి. దురమున గెలుపొందినపిదప, క్రొత్తదివేలుపైన కన్నకికొఱకు వడఁకు గొండనుండి పనుకుం గొనెను.

అందఱు నగ్గించునట్లు పదునెనిమిదిగడియలలోఁ గయ్యముం గడ మట్టించి గెలుపుఁగొన్న సెంగుట్టువరాజు దాఁ గొండతేనినుండి పెకలించికొన్న రాతిం గనకవిజయులతలలో మోపెట్టుకొని జేజేజాలుఢావలిగట్టునకుం దెచ్చెను. ప్రాఁబలుకుపలుకుమేర కాలాకిన్ మిన్నాకసీటిలో నునిచిపెట్టెను. పదపడి యతఁడు తనదాడితో నావలయుం దెక్కి చదలేటివలగట్టుం జేరి, యచట నార్యరాజులచే సమర్పఁబడిన విడిదిలో విడిసి తన దండములోని దంటిమగలకుఁ బలువగలచాగముల నొసంగెను.

మాతలుఁడను పాఱుఁడు చేరరాజుం జేరవచ్చుట:—అట్టితఱి, మిన్నేటిలో నీరాడవచ్చిన మాతలుఁ డనుపాఱుఁడు, చేరరాజుం జేరి 'రాజా! నీయేలు

బడి మెల్లప్పూరు నెనక మెసఁగుఁగాక ! ఏను గంధపుఁగొండను వలగొనివచ్చి కన్యాకుమారీనీటిలోఁ గ్రుంకి, పాండ్యరాజ్యమున కేతెంచితిని. తోతెంచిన తోడన నచ్చటం గోవలుఁడు జావరముగాఁ జావఁబడినదియుఁ, బాండ్యుఁడు నతని దేవేరియుఁ బిలుకుమాలినదియు నాలకించి జాలితో వ్రేతలపల్లెకుం బోయితిని. అచ్చటఁ, 'గాంతియడియరి నాయం దిల్లడగా నునిచిన బిడ్డలం గోలుపోయితినే' యని వాచారి వందురి మాతరి యనుగొల్లత ల్రుంకినదియు, 'గోవలునికిం దొసఁగు వొసఁగించిన పాండ్యునిం దిట్టుటకుమున్న పిలుకుమాలినాఁడే' యని యేకరించి నిట్రుపాసముఁబూని కాంతియడియరి గడచనినదియు నెఱిఁగి యేను కావిరిపూంఁబట్టణము నెయ్దితిని. ఆపట్టణములోని కొందఱికీయొడాటములం జెప్పితిని. ఈయొడాటములం జెవిగొన్న కన్నకీగోవలుల తల్లిదండ్రులు గడలేని గొడవపాల్పడి సాద్ధసన్న్యాసులయిరి. తల్లులు వనటంబడి పొలివోయిరి. మాధవియుఁ దనవిరులు గుఱులగొఱిగి విసరివైచి బుద్ధమతజంగమురా లాయెను. వానోడులం జెవిగొన్న కొన్నిమానిసిలు వ్రందిరి, కాఁబట్టి యీకావలము నేవగించుకొనుట పొంటె నేను జదలేటికివచ్చి క్రుంకులిడి యేలికవారిమ్రోల నేతెంచితి" ననెను.

ఇట్టి కడిఁదినుడువుల నాలించి సెంగుట్టువరాజు 'నెడుంజెళియ పాండ్యుడీల్గినపిమ్మట నావిలాలినేలువా రెవ్వ'రని మాఠలుని నడిగినందు కాతఁడు 'మహారాజా ! కొర్కైకొట్టికలో నుండిన చుట్టురాకైన వెట్రివేల్పాండ్యుఁడు వేయిరుగసాలెముమకలఁ గన్నకికిం గావిచ్చి బొబ్బమెకపుగద్దియనెక్కి యేలుచున్నాఁ' డనెను.

మాఠలునికి, పైఁడిచాగమిచ్చి చేరరాజువంజినగరమునకు విచ్చేయుట:- పడమటికడపడఁలి దనకడకుం దమ్మిమగఁడు దడయక రాఁగలఁడు; వెడవిలుతుని చెయిదములం బడయఁగల మని చెంగావిచీరగట్టి, తమ్మికెంపుల తొడవులం దొడిగి, కెందమ్మివిరులదండ నఱుతం దాల్చి, వలపుగులుకుఁ దనమేనఁ గెంజాయగంద మలఁది సొబగుగాఁ గైసేసి కేఁగుఱుచందురజోతులంటించి యెదురువేచుచుండునట్లకా మునిమాపు పెనుపారుచుండెను. అప్పటికి రాజసోదెకాఁడొకఁ డేతెంచి ఱిక్కలియఱికువతో నెదురువేచి 'రాజా ! మనము వంజిమానగరముం దలఁగివచ్చి నేఁటికి ముప్పదిరెండునెలలు ముగియుచున్నవి. ఇఁక మనయూరియమునకు మరలి యేగుట మంచిది యని మన్నీనివారిమ్రోల వి

న్నరించుకొనియెద'నని మనవిసేసికొనియెను. పిదప సెంగుట్టువరాజు పోదె కాని పలుకుల నియ్యకొని మాతలునితో నొక్కింతప్రొద్దు ముచ్చటలాడుచుం డి యతనికిఁ దనయెత్తైన రెండుబారువులబసిఁడి సీవిగా నొసంగెను. పదపడి చేరరాజు దనసంటురాజులైన కన్నరులు నూఱుగురం దమతమనెలవులకుం దర లుఁడని సెలవిచ్చిపంచి, తనచే గెలువఁబడిన కనకవిజయులఁ జోళపాండ్యరాజు లకుఁ జూపి రమ్మని నీలుఁడు మున్నగు వేగులకుం గట్టడసేసి పుత్తెంచెను. పిద ప యోగిరము లారగించి పాన్పునం దెత్తుండెను. అరేయి గూర్కొనియుం డి వేకువలేచి రేపటిచెయ్వులం దీర్చుకొని యుచ్చోటువిడిచి బయలుదేఱి, తన దండుతో వెడలి పయనమయి వంజిమానగరముం జేరి, నగరుగోనికిం బోయి తనదేవేరిని మఱింగలవారలం బుజ్జగించి యెలరుపురణ వెలరారుచుండెను.

ఇటీవల సెంగుట్టువచేరమన్నీఁడు మన్నెతీకము సేయుచుండుతఱి నొక నాఁడు రాజు పేరోలగంబునం గొలువుదీఱియుండు నదనున నీలుఁడు మొదల గు వేగువారలు దోతెంచి చేరరాజునకుం జెంగనాలిడి, నొసటం జేదోయి మొగిచ్చి "రాజరాజ! దేవరవారికట్టడమేరకు మేము కనకవిజయులం దో డ్కొనిచని చోళపాండ్యమన్నీలకుం జూపించితిమి. వారలిరువురును 'ఓటువడి మారటనిలువ్రాని వెన్నిడిపాఱినవారల నీకరణిం బట్టితెచ్చుట రోతచెయ్వి లగు'నని నుడివిరి. మేము గనకవిజయులతో నిటకువచ్చితి"మని విన్నవించిరి. ఆపలుకుల నాలించినంతనె చేరరాజునకుఁ గనయు పొవరి చిందులఱేఁగెను. అప్పు డచ్చుండిన మాతలుఁడు లేచి 'మహారాజ! మీరందినకికుక నణపుడు. గోవ, ఒడలు, కలిమి మొదలగునవి నీటిమీఁది బుడగలవంటివి. అవి మించు బలె పొడచూపి పొడవడంగునట్టివి. పడయుట కరుదైన యీమానిసిపుట్టువుం బడసిన మనము మనమునికితములో గామిడికగ్గములం గావించి యిందు నందు ను వాసికెక్కి మంచియునికి నెనయవలయును. కాఁబట్టి మంచియునికి నిచ్చు నట్టి వేలిమి మొదలగు వెంటల వేళ్కమెయినొనర్చి పెంద్రోవకుం దెరువుఁ గడఁ కతో గడింపవలయు'నని మందలించెను. ఇట్టియుపుమాటల నాలించి చిరాకు డిందుపడి, మాతలుని మాటనీటున వేలిమి వేల్చుటకు నియ్యకొనెను. వేలి మికి వ్వలసిన బండముల నొడగూర్ప నేర్పరులు గొందఱ నేర్పఱిచి పుత్తెం చెను. ఆర్యరాజు మొదలగువారలం జెఱఁదొలఁగించి, తనవేలిమి గొనసాగు నంతకు వారలకు వలసినబండముల నవ్వారిగా నొసంగి తనిపించునట్లు దనప్రె గ్గడలలో నొకఁడైన విల్లవగోదునకుఁ గట్టడయిడెను.

శిలతోఁ జేసినకన్నకినిలువును గుడిలో నెలకొలుపుట:—ఇటీవల సెంగుట్టువరాజు దనప్రెగ్గడలను బెద్దలను, బాఁపవలను, సోదెకాండ్రను దనతో వెంబడించుకొని చని వాసికెక్కు కాసీలచే నీలువువేలుపైన కన్నకికొఱకుం గట్టంబడినగుడిలో, మంచుకొండనుండి తీసి పూసుగంమకుఁగులోఁ దడియఁ బెట్టి తెచ్చిన శిలచేఁ జేయఁబడిన నిలువునం గన్నకిని నెలకొలిపి (ప్రతిష్ఠించి) కొలిచెను. మఱియు నేమముగా దినచాగుబడికలును, పండుగలును, జక్కగా జరగునట్లు ప్రెగ్గడలు, బాపనులు, పూజారులు మొదలగువారలకుం గట్టడసేసి సెంగుట్టువరాజు దేవళపు దాపునసే యోలగించి మనుచుండువాఁడాయెను.

గోవలుఁడు దునుమాడఁబడినది మొదలగు కర్జము లన్నింటిని మాతలునిచే వినఁబడిన దేవంతియుఁ గన్నకియొక్క పెంపుడుతల్లియుఁ దానిచెలికత్తెయు నొండుగూడి మిగులవగచుచుఁ గన్నకిం జూచుటకై గోవలుని కావిరిపూంబట్టణమునుండి బయలుదేఱి మధురానగరముం జేరిరి. అటం గన్నకిం గావక గొల్లపల్లెలో నుండిన మాతరిటెంకి సేరిరి. అచ్చట మాతరి మచ్చమూసినది యెఱిఁగి వనటంబడి వందురి వాపోయిరి. పదపడి యా మువ్వురును మాతరికూఁతురైన ఐయతోఁ గూడి వెడలి వేగవతి యేటియొడ్డుగుండా పోయి తిరుచ్చెంగున్రు అనుకొండమీఁదికి నెక్కిపోయి కన్నకిగుడిం జేరిరి.

అప్పుడా కన్నకిం గొలిచి నిల్చుండిన సెంగుట్టువరాజు నానలువురు మెలఁతలుం గని రాజుం గొలిచి దీవించిరి. పిదపయు నావెలఁదులు దాము పలానివారల మని మన్ననికిం దెలిపి కన్నకియొక్క యెడఁబాటువంతల నోర్వలేక యలమటంబడి పలువరించిరి. అప్పుడు కన్నకి చిటిబిందులు, పసిఁడిపెండెరము, మగఱాలకమరు, ముంగామురువులు, సందిదండలు, బన్నసరులు, సరిపెనలు, పంజులకమ్మలు, రావిరేకలు, ముంగఱ, జిలిబిలిజల్లులు, ముద్దుటుంగరములు మొదలగు తొడవులును చెంగావిజరబాజువలిపముం దాల్చి క్రొక్కాఱు మెఱుంగుం బోనిమేని జగాజిగిమెఱయు నొకవేలుపుకొడలితోఁ దిన్నగ మింటం బొడకట్టెను. ఆమెం జూచి చేరరాజుమున్నగువార లక్కజముపాలయిరి. పదపడి కన్నకి 'పాండ్యరా జెంతేనియు నాకెగ్గొనర్చినవాఁడు గాఁడు. వాఁడు మొగిలఁ రాతుగీమున ముచ్చటగా నారజమొంది మెఱయుచున్నాఁడు. వసీపాటినిగరము నందినది యతనివలనంగదా ? కాఁబట్టి యే నతని కల్లారుముద్దుఁగూఁతు

రను. ఏ నీకొండ నెత్తమ్ముమీఁద నెల్లప్పుడు నాడుచుందును. చెలులారా! మీర లందఱును మునుపటివలె నాతో నాడుటకురం'డని ముచ్చటించెను. అట్టియలరుపలుకుల నాలకించి యచ్చటి కేతెంచియుండిన వంజినగరివెలఁదుకలు, ఈలువువేలుపైన కన్నకినిం బలువగల నగ్గించి కైవారమొనర్చిరి. తోడన చేరపాండ్యరాజులఁబొగడి జేజేవెట్టిరి.

ఈలాగున నీలువుదయ్యము సెంగుట్టువఁడు మొదలగువారలకు దరిసెనమిచ్చి యోలమాసగొనినపిదప దేవంతి, మణిమేఖల యిలుదొఱఁగిన వెంటన్వెల్లడించెను. పదపడి, యాదేవంతిమీఁద సుమాళము వచ్చి, దానినెఱులు విరిసివెన్నున వ్రేలాడఁ, గన్నులు కెఱుత్రింపఁ జేతుల మీఁదికెత్తుకొని గొండ్లియాడెను. అలసుమాళము మాఠలునిం దిలకించి 'ఏను పాషండశాత్తఁడు; ఈదేవంతిమీఁద సుమాళమై వచ్చియున్నాఁడ; గుడిలోనం గన్నకియొక్క నెలకొలుపుం జూచుటకొఱ కేగుదెంచిన యెలనాగలలో నిరువురును, అరట్టసెట్టియొక్క యమడలు; మఱియొకరిత తిరువనందపురములోనఁ బాఁపపాన్పునం బరుండియుండు పెరుమాళ్లకు వేల్పుడొనర్చు పాఱునికూఁతురు. ఈమువ్వురు ముగుదలమీఁదను మునుపు నీచేతం బెట్టిన నీటిం జల్లు మని నుడివెను.

చేరరాజు, వంటింపక, మాఠలునిం దిలకించెను. మాఠలుఁడు కావిరిప్పూంబట్టణములోని వల్లకాటియొద్దనుండు గుడిలో నెలకొనియుండు పాషండశాత్తఁడొకబాఁపత బొడిగయై యాపెదగ్గఱ నెదిగి, దేవంతినిం బెండ్లియాడి, దేవంతితోఁ గొంతదడవు మనియుండెను. వెండియు నోరులెఱుఁగని తెఱఁగునం దనగుడిసొచ్చి నెలకొనిన నడవడు లంతయు నూచముట్టిగా సెంగుట్టువనికిం జెప్పెను. వెండియు మాఠలుఁడు, దా నాపాషండశాత్తనియొద్దనుండి తీర్థముం జెందిన తెఱఁగుఁగూడ చేరరాజునకుం జెప్పి, తనచేతనుండిన గిండిలోని యానీటి నాసుమాళము నొడివిన వడువున నలమువ్వురు పూఁబోఁడులమీఁదం జల్లెను. తోడన, యామెలఁతుకలు కన్నకియొక్క తల్లి, గోవలునితల్లి, మాతరి యను ముగ్గురును మఱుపుట్టువులరుగాఁ బొడసూపిరి.

కన్నకీగోవలులతల్లులు, మాతరియనుముగ్గురు నక్కరణి పుట్టినందులకుం గతమును మాఠలునిచే సెంగుట్టువతెఁ డెఱిఁగెను. పిదప సెంగుట్టువఁడు కన్నకికిం దినచాలుబడిక యొనర్చునట్లు దేవంతికిం జెప్పి, తానాదేవతను ముమ్మాఱు వలగొని వచ్చి యోలగించి నిలుచుండెను. అప్పు డార్యరాజులును,

మాళవరాజును, లంకాపురిరాజైన గయవాహుఁడును నచ్చటికి విచ్చేసి కన్నకి దేవిం గొలిచి 'దేవీ! యీసెంగుట్టువనేని వలననే మేమును మానగరిలో నీకు గుడికట్టి నిత్యపూజ మొదలగువానినిం జేసెదము. ఈ వందులకు విచ్చేసి మే మొనర్చుచాలుబడికల నియ్యకొని మమ్ములం బ్రోవవలయు' నని వేఁడి కొలుచుచుండిరి. అప్పుడు 'మీరలు వలచినచోఁ బ్పున మెప్పు లొసంగితి' నని యొకపలుకు వినఁబడెను. ఆపలుకుల నాలకించి సెంగుట్టువమన్నీఁడును, పెఱ మన్నీలును నలవిలేని యెలరుపునం బొలుపారిరి. కదపడి సెంగుట్టువఁడు మాళ లునితో వేలిమిఁతాపునకు వేంచేసి, వేలిమి నేలిమిగా నొనర్చి నేమముతో నిగిరికల నాయూఁబానపాలులకు వాసిమీఱ నొసంగి, వారలిడిన మెప్పుల నంది తనిసి పాలులకుం బేదసాదలకు మదితృప్తిలం బంగారముల, రంగారుదీమం బుల, నెక్కిరింతలఁ, దొడవుల, మిన్నల, నన్నులమిన్నల, నేలల, పలిపంబుల, నొగిరంబులం జాలుఁజాలు నన్న ట్లవ్వారిగా నొసంగి యీనేల నేలిమిం జెందెను.

సెంగుట్టువనేని తమ్ముఁడైన 'ఇళంగోవడిగళ్' అనువిన్నాణి కన్నకిగుడికి విచ్చేసినప్పుడు కన్నకి దేవంతిమీఁద సుమాళముగా వచ్చి యతనిమ్రోల నిలి చి తననడవడు లంతయు నూచముట్టుగా నిట్టిట్టి వని చక్కగా వెల్లాటకముగా వక్కాణించెను. అట్టిజానుగుఁచవి యైనమందలింపుల నాలించి ఇళంగోవడిగళ్ ఇంపుసొంపారెను. క్రొత్తడివేలుపైన కన్నకిదేవియందుం గల కూరిమి పేరిమిఁ చే నామె కత లన్నిఁటిని నఱవపలుకులో దొడ్డనిగరంపుఁగబ్బముగా 'సిలప్పధి కారము' అనుపేరఁ గైతలల్లి పొగడిలం గనెను.

ఈసిలప్పధికారము * ద్రావిడపంచమహాకావ్యములలో మిన్నవలెఁ జెన్నుమీఱి, యీనేలం బెచ్చుపెరిఁగి పిచ్చలించుచున్నది.

---

* ద్రావిడపంచమహాకావ్యములు:—1. సిలప్పధికారము, 2. మణిమేఖల, 3. జీవక చింతామణి, 4. వలయాపతి, 5. కుండలకేశి.

వివిధవిషయములు.

భరతభాష్యము నాన్యదేవవిరచితము:—భరతముని ప్రణీత మగు నాట్యశాస్త్రమునకు అభినవగుప్తుఁడు వివృతి(వృత్తి)నొకదానిని వ్రాసియున్నాఁడు. నాన్యదేవవిరచిత మగుభరతభాష్య మనునొకగ్రంథము భండార్కరు గ్రంథాలయమునఁ గలదు. గ్రంథమువలన నతనికిఁ గర్ణాటకులభూషణ, రాజనారాయణ, నృపమల్లాది బిరుదములు గల వనియు, నతనియనుఁజుడు కీర్తిరాజ నృపతి యనియు సౌవీర, మాళవ, గౌడ, బంగాళనృపతుల నాతఁడు నిర్జించె ననియుఁ దెలియుచున్నది. గ్రంథమహార్ణవ మను గ్రంథమును గూడ నాతఁడు రచించెనఁట. అతఁడు క్రీ. శ. 1097-1133 వఱకు మిథిలానగరమున రాజ్యపాలన మొనరించె నని జయస్వాలుగారు వ్రాసియున్నారు. రాష్ట్రకూటరాజులు కర్ణాటులనియు దక్షిణహిందూస్థానమున వారిరాజ్య మంతరించినయనంతరము వా రుత్తరహిందూస్థానమునఁ జిన్నరాజ్యముల నేలుచుండి రనియు, నాన్యదేవుఁడును, కీర్తిరాజును రాష్ట్రకూటవంశజు లనియు శాసనాదికములవలనఁ దెలియుచున్నది. నాన్యదేవుఁడు తన గ్రంథమున మతంగ, యాష్టిక, నందీశ, నారదాదిగ్రంథకర్తలను జేర్కొనియున్నాఁడు. భరతుఁ డొనర్చిన నాట్యశాస్త్ర విభాగము లగువాచిక, ఆంగిక, సాత్త్వక, ఆహార్యముల యందు వాచికాంశనుమాత్రము నాన్యదేవుఁడు తనగ్రంథమున విశదీకరించినటులు గన్పడుచున్నది. మిగిలినభాగములపై నాతఁడు భాష్యమును రచించెనో లేదో తెలియరాకున్నది. గ్రంథమున జెప్పఁబడినవివిధవిషయములఁ దెలియుటకు నాంధ్రచారిత్రపరిశోధకమండలివారిచేఁ బ్రచురింపఁబడిన మానవల్లి రామకృష్ణ కవిగారివ్యాసమును Vcl. 1 Page 54-64) జూడనగును.

బౌద్ధయుగమున నాఫగనిస్థానము గాంధారదేశమున నొకభాగమై యుండెను. అందు బౌద్ధమతము విశేషముగఁ బ్రబలి యుండెను. ప్రస్తుతము బెగ్రాము, జెలాలాబాదు అను పట్టణములసమీపమునఁ గపిశానగరాహారము లనుగొప్పపట్టణము లుండెను. బౌద్ధమతావలంబి యగుకనిష్కుని కాలమునఁ గపిశానగరము గ్రీష్మర్తువున రాజధానియై యుండెను. నగరాహారమున దీపంకర బుద్ధుఁడు నివసించుచుండె నని బౌద్ధగ్రంథములవలనఁ దెలియుచున్నది.

హ్యూయనుసాంగు తనగ్రంథమున నీపట్టణముల వర్ణించి యున్నాఁడు. మహమ్మదీయమతము పెక్కుశతాబ్దము లాదేశమునఁ బ్రబలియున్నను, నాపట్టణప్రాంతముల బౌద్ధవిహారములును, స్తూపములును జాడఁ గలవని పరిశోధకులు వ్రాసియున్నారు. పెక్కుశిల్పములను గలిగి బౌద్ధమతమును స్మరింపఁజేయు జలాలాబాదునందలి ఖైస్తాతోఁపును, గాబూలునగరప్రాంతమున మినార్ చక్రియనఁబడు శిలాస్తంభమును బామియనుప్రాంతమునఁ గలబుద్ధవిగ్రహములు నందు ముఖ్యములు. బామియనుప్రాంతమున నూఱు నూటయేఁబదియడుగుల యెత్తుగల బుద్ధవిగ్రహములు గలవఁట.

నూతనముగ టైపుయంత్రసహాయముచేఁ జిత్తరువుల వ్రాయుట సాధ్యమగునని కనిపెట్టఁబడినది. ఆచిత్రములు చిత్రలేఖనస్వరూపముల కొంతమాత్రము దీసిపోవుటలేదు. మాడరనురివ్యూ ఫిబ్రవరిసంచికయందలి తిలకు, రవీంద్రనాథుల చిత్రములఁ గాంచిన నట్టిపద్ధతిచే రమ్యమగుపటముల వ్రాయవచ్చునని స్పష్టపడఁగలదు.

పాశ్చాత్యనాగరకత శాస్త్రపరిశోధనములచే నానాఁటికి వింతమార్పులఁ జెందుచున్నది. మణిబంధమున గడియారముల ధరించునాచారము పోవుచున్న దనియు షర్టుబొత్తములయందే (Cuff link watch) చిన్నగడియారము లమర్పఁబడుచున్న వనియు వినుచున్నాము. మఱియు దొంగిలింపకుండ సునాయాసముగఁ గాలమును దెల్పుటకునై యీపద్ధతి నవలంబించుచున్నారు.

వివాహవిషయములఁ బాశ్చాత్యవాతావరణ మల్లకల్లోలముగ నున్నది. నానాఁటికిని వివాహబంధచ్ఛేదనకు న్యాయస్థానము లెక్కువగుచున్నవి. దైవసన్నిధి నొనర్పఁబడుటచే వివాహములు పవిత్రము లనియు, నట్టివివాహబంధములను ద్రెంచుటకై మానవుఁ డొనర్చుప్రయత్నములు శోచనీయము లనియు జెరమీటెయిలరుగా రొనర్చిన యుపన్యాసములును నందలి యుదారభావములును బూర్తిగ నంతరించినవి. (Jeremy Taylor in his sermon on 'The Marriage Ring') ప్రస్తుతపరిస్థితులయందు వివాహముకూడ నొక "ఖరారునామా" వంటిదనియు, దానికి మతవిషయములతోఁ గాని యితరవిషయములతోఁ గాని యెట్టిసంబంధమును లేదనియు వాదము ప్రబలుచున్నది. అమెరికాసంయుక్తరాష్ట్రముల నొకవత్సరమునకు సుమారు లక్షయునేఁబదివేల

వివాహములు శిథిలీకృత మగుచున్న వనిన నచటి శోచనీయపరిస్థితులఁ జూచ కు లూహింతురుగాక. ఇంతటికిని సంతసింపక పాశ్చాత్యుల భావములు వేఱుమార్గముల ననుసరించుచున్నవి. నేఁటి న్యాయసభలయందుఁ దగుకారణములు లేక వివాహబంధమును రద్దుపఱుచుకొనుటకు వీలు లేకపోవుటచే, నట్టియభ్యంతరములు లేక స్వేచ్ఛగా నుండుటకై ప్రయత్నము లొనర్పఁబడుచున్నవి. రష్యాదేశమునందు స్వతంత్ర ప్రేమ యను నూతనవిధానము ననుసరించి (Doctrine of Free love) నేఁడు జరిగినవివాహము కొలఁదికాలములో నక్రమముగ రద్దుపఱుచుకొనవచ్చు ననియు, నందు కెట్టి కారణములు నవసరము లేదనియుఁ దెలియవచ్చుచున్నది. స్త్రీపురుషబాంధవ్యమునకు వివాహమునకు నిచ్ఛయే కారణము గనుక నట్టియిచ్ఛయే వివాహబంధమును రద్దుపఱుచుకొనుటకుఁ బ్రబలకారణ మనియు వేఱుకారణము లనవసరము లనియు వీరియాశయము. రష్యాదేశమున నిట్టియూహలవలన లక్షలకొలఁది స్త్రీలు వారిసంతానములఁ బోషించుకొనలేక పెక్కులిడుములం బొందుచున్నారు. ఇట్టివిరుద్ధలక్షణములఁ గనులారఁ గనియుఁ, బత్రికలయందుఁ జదివియుఁ బెక్కురుమహనీయులు పాశ్చాత్యజీవితానుకరణమే మనకు మోక్షసాధనమని తలంచుచు శాసనసభల నూతనశాసనములం బ్రవేశపెట్టఁజూచున్నారు. హిందూమతసాంప్రదాయములను, సనాతనధర్మములను మంటఁగలుపుటకు యత్నించుచున్నారు. పాశ్చాత్యవివాహవయోనిబంధనములను వివాహముల రద్దుపఱుచుకొనుసూత్రములను జనసామాన్యమున కిష్టములేకపోయినను శాసనమూలమునఁ బ్రాచుర్యమొనర్చి జనుల శాసనబద్ధులఁ జేయుచున్నారు. హిందూమతజీవితముల కెట్టిశాసనములు శ్రేయోదాయకములో యట్టిశాసనముల మాత్రము శాసనసభలఁ బ్రవేశపెట్టవలయు ననియు, సంఘసంస్కర్తలు ప్రాచ్యపాశ్చాత్యపరిస్థితులఁ జక్కఁగఁ బరిశీలింపవలయు ననియుఁ, గేవలపాశ్చాత్యనాగరకతావలంబనమువలనఁ గలిగిన వ్యామోహమును విడువవలయు ననియుఁ గోరుచున్నాము.

7. రాజపుత్రాభివర్ధని :—విశాఖపట్టణవాసు లగుభూపతిరాజ సీతారామరాజుగారిచే 'నాంధ్రక్షత్రియాభ్యుదయమునకును దేశాభ్యుదయమునకును' బ్రచురింపఁబడు సచిత్రమాసపత్రిక. కేవలము క్షత్రియులకే గాక తదితరులకుఁ గూడ రుచియించునట్లు లలితకళావిశేషములును, కావ్యనాటకాదిశాస్త్రచర్చలును, చారిత్రకాదివిషయములు నిందుఁ జర్చింపఁబడు నని స్వవిషయమునఁ దెల్పఁబడినది. ఇట్టియాశయమే సరియైన దనియుఁ, బ్రతి సంఘమువారును దమసంఘవిషయములకే పత్రికలఁ బ్రచురించుచు వచ్చిన హిందూసాంఘికాభివృద్ధికిఁ గాని దేశోద్ధరణమునకుఁగాని తోడ్పడ రనియుఁ దలంచుచున్నాము. ప్రథమసంచికయందు వేదసారము, విస్మృతకవులు మొదలగు వ్యాసములు గలవు. సంవత్సరమునకు చందా రు. 3-0-0.

గ్రంథస్వీకారము.

సుయోధనవిజయము :—ఇది కాకినాడపురవాస్తవ్యు లగు బ్ర॥ కోటమర్తి చినరఘుపతిరావుగారిచే రచియింపఁబడిన సీసపాదములతోఁ గూడిన యేకాంకనాటకము. ఇందు సుయోధనుఁడు ద్వైపాయనహ్రదసమీపమున దొడలు విఱిగి పడియున్నపుడు కృష్ణపాండవులును, బలరాముఁడును వచ్చిన వారివారితో సుయోధనునకు నడచిన సంభాషణముఖమున, కౌరవపాండవులలో నెవ్వరిది న్యాయ మెవ్వరి దన్యాయ మనుచర్చయును, వ్యాసునికిఁ గల పాండవపక్షపాతచర్చయు, నతనికామోద్రేకము వలనియవిమృశ్యకారిత్వమును ద్రౌపదీస్వయంవరము, పంచపతిత్వవిమర్శనము, ద్రౌపదిజన్మము, ఆమెపాతివ్రత్యవిచారము, కృష్ణుని యక్రమము మొదలగునవి తెల్పఁబడినవి. సాధారణముగా భారతముం జదివినవారు చిరకాలమునుండి గ్రంథమునం దెట్లున్నను పాండవపక్షమువారుగానే కనఁబడుచున్నారు. "యతో ధర్మ స్తతో జయ" మ్మని గాంధారిపలికిన దనియు, "యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః। తత్ర శ్రీర్విజయో భూతిః" ఇత్యాది పూర్వవాక్యములను బట్టియును, కాఁబోలును కౌరవులపక్షమునకు వ్రాలుట లేదు. భారతగ్రంథముమీఁదను, తత్కవులమీఁదను, కథాకల్పనము, ఇతివృత్తము మొదలగువానిపైని వివిధదేశస్థులు వివిధవిధములుగాఁ దమయభిప్రాయములను వెల్లడించుచున్న యీస

మయములో రఘుపతిరావుగారి యీవిమర్శనలోఁడి చిన్నినాటకము బైలువెడలుట సత్యనిర్ధారణమునకై యగుఁగాక. రఘుపతిరావుగారి కీనాటకమును వ్రాయుటకుఁ గలయభిప్రాయమును వారే యీక్రిందిరీతిని దెల్పియున్నారు.

“ మామామగారైన బ్రహ్మశ్రీ కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రిలుగారితో భారతవిషయికప్రశంస వచ్చినప్పుడెల్ల భారతమందలి ధర్మము కౌరవపక్షమున నున్న దని చెప్పుచు వచ్చిరి. అంతియె కాక కురుపాండవదాయభాగముఁ గూర్చి వారు విపులముగాఁ జర్చించి యందుఁ బాండవులకు వారసత్వమే లేనట్లు రచియించి యుండిరి. వారివాదములను వ్రాతలును తెలిసికొనిన పిదప భారతమును తిరిగి జాగ్రత్తగా చదువుటచే భారతయుద్ధమందలి నిజమైనధర్మము విజయము సుయోధనునకే వచ్చిన దని దృఢాభిప్రాయుఁడనై యీసుయోధనవిజయమును వ్రాయుటకుఁ బూనుకొంటిని. భారతమునందు మహాభక్తివిశ్వాసములు గలవారికి నాగ్రంథముపై కోపము రావచ్చును. వారికి భారతముపై నెట్టిభక్తివిశ్వాసములు గలవో నాకుఁ గూడ నట్టిభక్తివిశ్వాసములే సంపూర్ణముగ గల వని హృదయపూర్వకముగా విన్నవించుకొనుచున్నాను. కాని భారతమునందలి యితివృత్తములోని లోపములఁ గూర్చి ప్రజలకుఁ దెలుపునుద్దేశముతోఁడను.... నేనీగ్రంథమును రచించి ప్రకటించుటకు సాహసించితిని. ”

దీనింబట్టి వీరియభిప్రాయము బోధపడఁగలదు.

“ సత్యరతిని బాయుట వ్యాసుండు పాపశాంతికి దాను భాగవతంబును వ్రాయఁదొడఁగె ” నని సుయోధనవాక్యములో నున్నది. దీని నెట్లు సమర్థింపవలెనో !— దీని వెల రు. 1.

2. హిమ్మత్ సింగు :— ఈనవల భారతీగ్రంథమండలివారిచేఁ బ్రకటింపఁబడిన రెండవకుసుమము. వారణాసి లక్ష్మీనారాయణగారిచే రచియింపఁబడినది. రాజపుత్రుల యంతఃకలహములును మహమ్మదీయుల జయము నిందుఁ జక్కఁగఁ జిత్రింపఁబడినవి. కథానాయకుఁడగు హిమ్మత్ సింగుయొక్క పితృభక్తియు ధైర్యస్థైర్యములును, సత్యసింహునిరాజభక్తియుఁ బ్రశంసనీయముగ వర్ణింపఁబడినవి. వెల రు. 1-0-0.